ఈనాడు
హైదరాబాద్
HMDA
శుక్రవారం సెప్టెంబరు 27, 2024



వ్యాధుల దాడి.. బారులుతీరి
వ్యాధుల విజృంభణతో నగరవాసులు ఆసుపత్రుల బాటపడుతున్నారు. పేదల పెద్దాసుపత్రి ఉస్మానియాకు గురువారం రోగులు భారీగా వచ్చారు. వైద్యులు రాసిన మందుల కోసం ఆసుపత్రి ఆవరణలోని పంపిణీ కేంద్రం వద్ద ఇలా బారులుతీరి కనిపించారు.

ఐటీ శాఖ కమిషనర్ పేరుతో వాట్సాప్ సందేశాలు

నగర సైబర్ క్రైమ్ విభాగంలో కేసు

ఈనాడు, హైదరాబాద్: ఆదాయపు పన్ను శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత పేరుతో సైబర్ నేరగాళ్లు మరోసారి డబ్బు కొట్టేసేందుకు ప్రయత్నించారు. నకిలీ వాట్సాప్ ఖాతాతో.. కొందరు అధికారులకు డబ్బు అవసరముందంటూ మూడు రోజుల కిందట సందేశాలు పంపించారు. ఈ వ్యవహారంపై ఆదాయపు పన్ను అధికారి ముఖేశ్ కుమార్‌ఝా ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు ఈనెల 23వ తేదీన కేసు నమోదుచేశారు. మిథాలి మధుస్మిత పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా వెలుగులోకి రావడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఆగస్టులోనూ సైబర్ నేరగాళ్లు ఆమె నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో డబ్బు వసూలుచేసేందుకు ప్రయత్నించారు. అప్పట్లోనూ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఒక కేసు నమోదైంది.

ప్రేమించడం లేదని యువకుడి ఉన్మాదం

పెనుగులాటలో ఇంజినీరింగ్ విద్యార్థినికి గాయం



ఉప్పల్, న్యూస్‌టుడే: యువతి తనను ప్రేమించడం లేదంటూ ఓ యువకుడు తనకు తాను కత్తితో గాయపర్చుకోగా.. పెనుగులాటలో ఇంజినీరింగ్ విద్యార్థినికి గాయమైన ఘటన ఉప్పల్ ఠాణా పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనుమపురానికి చెందిన **రాగల సాయికుమార్** (24) ప్రైవేటు ఉద్యోగి. ఇదే గ్రామానికి చెందిన విద్యార్థిని నగరంలో ఇంజినీరింగ్ చదువుతోంది. ఇద్దరి మధ్య స్నేహం ఉంది. కొన్ని రోజులుగా ఆమె సాయికుమార్‌ను దూరం పెడుతూ వస్తోంది. ఎవరినైనా ప్రేమిస్తుందనే అనుమానం పెంచుకున్నాడు. గురువారం ఇద్దరూ కలిసి భువనగిరి వెళ్లేందుకు ఉప్పల్‌కు వచ్చారు. ఇక్కడి బస్టాండ్ ప్రాంతంలోనే ఓ షాపులో సాయికుమార్ కత్తిని కొని జేబులో పెట్టుకున్నాడు. ఆమె చేతిలో ఉన్న ఫోన్‌ను లాక్కుని ఎవరికి ఫోన్ చేస్తుందో చూసే ప్రయత్నం చేయగా ప్రతిఘటించింది. దీంతో కోపోద్రిక్తుడైన సాయికుమార్ కత్తితో చేతిపై గాయపర్చుకున్నాడు. ఫోన్‌ను లాక్కునే క్రమంలో ఆమె చేతి వేలికి గాయమైంది. అక్కడున్న వారు డయల్ 100కు ఫోన్ చేయడంతో ఉప్పల్ పోలీసులు వచ్చి యువకుడిని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. యువతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాశ మార్గం.. సుగమం

ఈనాడు-సిటీ బ్యూరో
ప్రధాన ప్రతినిధి

రాజధాని నుంచి రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు వెళ్లేందుకు కీలకమైన రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం విషయంలో రక్షణ శాఖతో ఏర్పడిన ప్రతిష్టంభనకు పరిష్కారం దొరికింది. వీటి నిర్మాణం కోసం తమ ఆధీనంలో ఉన్న 170 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు అంగీకరించారు. దీనికి బదులుగా మరోచోట రక్షణ శాఖకు 400 ఎకరాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.



- 170 ఎకరాలు ఇచ్చేందుకు రక్షణ శాఖ అంగీకారం
- బదులుగా మరోచోట 400 ఎకరాలు ఇవ్వనున్న సర్కారు
- కీలకమైన ఎలివేటెడ్ ప్రాజెక్టులపై తొలగిన ప్రతిష్టంభన

శామీర్‌పేట ఫైరింగ్ రేంజ్‌లో..

జేబీఎస్ నుంచి తూంకుంట వరకు దాదాపు 20 కిలోమీటర్ల మేర రాజీవ్ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది. నాగ్‌పూర్ జాతీయ రహదారిలో ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. రెండు వంతెనలను నిర్మించాలంటే రక్షణ శాఖ 170 ఎకరాలను ఇస్తేనేగానీ ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లని పరిస్థితి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్య గురించి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చించారు. వీటికి స్థలాలను ఇచ్చేందుకు కేంద్రమంత్రి అంగీకరించారు. బదులుగా మూడింతల స్థలం తమకు నగర పరిధిలోనే ఇవ్వాలని రక్షణ శాఖ కోరింది. ఈనేపథ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ రక్షణ శాఖ అధికారులతో చర్చించారు. శామీర్‌పేట ఫైరింగ్ రేంజ్‌లో 400 ఎకరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావడంతో రక్షణ శాఖ అధికారులు ఆమోదం తెలిపారు.



ఆరెకరాలకు.. పరిహారం..

లంగర్‌హౌస్‌లో రోడ్డు వెడల్పు ప్రక్రియ,మెహిదీపట్నంలో స్కైవాక్ పనులు ఆగిపోయాయి. దీనికి రక్షణ శాఖకు చెందిన ఆరెకరాల స్థలం అవసరం. అది ఇస్తే రూ. 400 కోట్లు ఇవ్వాలని రక్షణ శాఖ కోరింది. దీనికి సంబంధించి కూడా శామీర్‌పేటలో స్థలాన్ని తీసుకునేందుకు రక్షణ శాఖ అంగీకరించింది.

ఎలివేటెడ్ కారిడార్‌పై ఉన్నతాధికారుల సమావేశం

కంటోన్మెంట్: రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ మీదుగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల అంశంపై కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో గురువారం ఉన్నతాధికారులు సమావేశమైనట్లు తెలిసింది. రక్షణ శాఖ ఉన్నతాధికారులు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి దానకిశోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి హాజరైనట్లు సమాచారం. రక్షణశాఖకు సంబంధించిన భూములను కేటాయించేందుకు అంగీకరించినట్లు తెలిసింది. ఏవోసీ సెంటర్ చౌరస్తాకు అనుసంధానంగా ఉన్న వివిధ రహదారులకు ప్రత్యామ్నాయంగా నిర్మించాలనుకున్న రహదారి ప్రస్తావన వచ్చిందని తెలిసింది. సమావేశానికి ముందు స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మొక్కలు నాటారు.

ప్రధాని మోదీని ఆకర్షించిన బయోగ్యాస్ ప్లాంట్



బోయిన్‌పల్లి మార్కెట్‌లోని బయోగ్యాస్ ప్లాంటు

కంటోన్మెంట్: బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కూరగాయల వ్యర్థాలతో జీవ విద్యుత్తు, జీవ ఇంధనం, జీవ ఎరువును ఉత్పత్తి చేసే బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేయడం ప్రధాని మోదీని విశేషంగా ఆకట్టుకుందని కేంద్ర ప్రభుత్వం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. మన్ కీ బాత్‌లోనూ ప్రధాని ఈ విషయాన్ని ప్రస్తావించారని, దీన్ని స్వచ్ఛతా హీ సేవా విజయగాథగా కేంద్రం లేఖలో పేర్కొంది. వివిధ మార్కెట్ల నుంచి వచ్చే వ్యర్థాలతో ఏడాదికి 6,290 కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉత్పత్తి అవుతుందని, దీన్ని నివారించడానికి బయోగ్యాస్ ప్లాంటును ఏర్పాటు చేశారని, లేఖలో పేర్కొంది.

ముందుకొస్తున్న మూసీ నిర్వాసితులు

- పునరావాసం కల్పిస్తే.. ఖాళీ చేస్తామన్న 30 శాతం మంది



నిర్వాసితురాలికి రెండు పడక గదుల ఇంటి తాళం అందజేస్తున్న అధికారులు

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వం కల్పిస్తామంటున్న పునరావాసానికి మూసీ నది నిర్వాసితులు అంగీకరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆక్రమణల తొలగింపులో భాగంగా బాధితులను గుర్తించేందుకు గురువారం ఇంటింటి సర్వే ప్రారంభమైంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని నది పరివాహక ప్రాంతాల్లోని 1,200 నిర్మాణదారులకు నోటీసులివ్వగా, 30 శాతం మంది పునరావాసానికి అంగీకరించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలో 542 ఇళ్లకు మార్కింగ్ వేయగా, అందులో 406 కుటుంబాలు పునరావాసానికి అంగీకరించాయి. వీరిందరికీ శనివారం రెండు పడక గదుల ఇళ్లు కేటాయించి, అక్కడి నుంచి ఖాళీ చేయించనున్నారు. మొదటి రోజు చైతన్యపురిలో నిర్వాసితులు సర్వేను అడ్డుకున్నారు. ఉప్పల్ మండలం పరిధిలోని 15 మందికి వనస్థలిపురం జైభవానినగర్‌లోని రెండు పడక గదుల ఇళ్లను కేటాయించి, సంబంధిత పత్రాలను అప్పటికప్పుడు అందజేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ వాహనాల్లోనే ఇళ్లలోని సామాన్లను వనస్థలిపురం చేర్చినట్లు తెలిపారు. శుక్రవారం మరో 200 కుటుంబాలకు ఇళ్లు అందజేస్తామన్నారు.

దూసుకెళ్తున్న శంషాబాద్ విమానాశ్రయం

మెట్రో నగరాల్లో అత్యధిక వృద్ధిరేటు నమోదు

ఈనాడు, హైదరాబాద్, శంషాబాద్ న్యూస్‌టుడే: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం విమానయాన ప్రయాణికుల రాకపోకలతో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు దేశీయ ప్రయాణికుల రాకపోకల్లో అరుదైన ఘనతను దక్కించుంది. దేశంలో హైదరాబాద్ కంటే జనాభాలో ముందున్న మెట్రో నగరాలు చెన్నై, కోల్‌కతాలను దాటేసింది. ఆగస్టు నెలలో 18వ తేదీన అత్యధికంగా 79,855 మంది శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించారని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కొద్దిరోజుల క్రితం అధికారికంగా వెల్లడించింది. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకూ 1.29 కోట్ల మంది ప్రయాణించారు. ఈ ఏడాదిలోపు ఈ సంఖ్య రెండుకోట్లు దాటే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.

విమానాశ్రయాలు	దేశీయ ప్రయాణికులు (కోట్లలో)	పెరుగుదల శాతం
దిల్లీ	3.24	3.3
ముంబయి	2.26	4.1
బెంగుళూరు	1.99	4.0
హైదరాబాద్	1.29	11.2
కోల్‌కతా	1.05	8.1
చెన్నై	0.91	2.9





సుందరంగధాముడు
కూకట్‌పల్లి రంగధాముని చెరువులో ఇటీవలే సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. భారీ పూల డిజైన్లతో ఆకట్టుకునే నమూనాలు ఏర్పాటు చేయడంతో సందర్శకుల తాకిడి పెరిగింది.

డీజేలపై పోలీసుల నజర్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నగర కొత్వాల్ సీవీ ఆనంద్

ఈనాడు, హైదరాబాద్: ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారితీస్తున్న డీజేల నిషేధంపై నగర పోలీసులు దృష్టి సారించారు. తొలిదశలో భాగంగా వివిధ వర్గాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు సేకరించారు. వీటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపించనున్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం నగర కొత్వాల్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజాసింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్ బాబు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సీవీ ఆనంద్ డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్దయెత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని, ఈసారి శృతిమించి జరిగిందని, సీఎం రేవంత్‌రెడ్డి సైతం దీన్ని గమనించి ఆరా తీశారని సీవీ ఆనంద్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక నుంచి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పాషాఖాద్రీ.. డీజేల నిషేధానికి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. డీజేలు బ్యాన్ చేయాలని ముందే నిర్ణయం తీసుకున్నట్లు అనిపిస్తోందని, వేలాది మంది పేదలు డీజేలపై ఆధారపడ్డారని, వారు రోడ్డుపాలవుతారని అన్నారు. డీజేలకు ఒక విధానం తేవాలని, పండుగలు ఎలా జరగాలో ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. డీజేలపై నిషేధం విధిస్తే దీనిపై ఆధారపడ్డ వారు ఉపాధి కోల్పోతారని, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని సూచించారు.

28న నగరానికి రాష్ట్రపతి

నారాయణగూడ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న నగరానికి రానున్నారు. శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు బేగంపేట్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీఓ జంక్షన్, ప్లాజా, టివోలి, సికింద్రాబాద్ క్లబ్, కార్ఖానా, తిరుమలగిరి క్రాస్‌రోడ్స్, లోతుకుంట, బొల్లారం, రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లోని కూడళ్లు, జంక్షన్‌లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ పి. విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

గోవాలో నటుడు అభిషేక్ అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: డ్రగ్స్ కేసులో గతంలో అరెస్టయిన సినీ నటుడు అభిషేక్‌ను నగర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తనపై ఉన్న కేసుల్లో కోర్టు హాజరుకాకపోవడంతో ఇటీవల నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. అతడి ఆచూకీ గురించి ఆరా తీసిన పోలీసులు గురువారం గోవాలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అభిషేక్ గతంలో ఎస్‌ఆర్‌నగర్, జూబ్లీహిల్స్‌లో ఠాణాల్లో అభిషేక్‌పై డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి. కొన్నాళ్లుగా గోవాలో రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు.

డ్రైవర్ పథకం వేశాడు.. స్నేహితులు కొట్టేశారు



బాధితుడి ఇంట్లో పోలీసుల తనిఖీలు

- వీడిన రూ.2 కోట్ల చోరీ కేసు మిస్టరీ
- పోలీసుల అదుపులో ఏడుగురు నిందితులు

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: శివారులోని మక్త గ్రామంలో పాల వ్యాపారి ఇంట్లో రూ.2.02 కోట్ల చోరీ కేసులో మిస్టరీ వీడింది. పాల వ్యాపారి వద్ద డ్రైవరుగా పనిచేస్తున్న రవి దర్శకత్వంలో ఆరుగురు ఈ చోరీ చేసినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పాల వ్యాపారి తన ఇంట్లో రూ.15 లక్షలు చోరీ అయ్యాయని ఫిర్యాదు ఇవ్వగా.. చోరీ చేసిన వారు మాత్రం సంచిలో రూ.2.02 కోట్లు ఉన్నాయని పోలీసులకు చెప్పడం విడ్డూరం.

తెరవెనుక ఉంటూ మంత్రాంగం..

పోచారం ఠాణా పరిధి మక్త గ్రామానికి చెందిన పాలవ్యాపారి నాగభూషణం(70) ఈ నెల 22న ఉదయం తన ఇంట్లో భారీ చోరీ జరిగిందని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మొత్తం రూ.2.02 కోట్ల నగదు, 28 తులాల నగలు ఎత్తుకెళ్లినట్లు చెప్పాడు. అయినా తొలిరోజు ఫిర్యాదు ఇవ్వలేదు. అదుపులోకి తీసుకుని విచారించాక మరుసటి రోజు ఠాణాకు వెళ్లి రూ.15లక్షలు పోయినట్లు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అనుమానంతో దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యేక బృందాలతో సీసీ కెమెరాలను తనిఖీ చేయగా ఓ ఆటోలో ముగ్గురు రాకపోకలు సాగించినట్లు గుర్తించారు. దాని ఆధారంగా సుమారు 200పైగా సీసీ కెమెరాలను పరిశీలించి ఆటో నెంబరు ద్వారా పవన్, మహేశ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారిని నాగభూషణం డ్రైవర్ రవి స్నేహితులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. నాగభూషణం వద్ద భారీగా డబ్బు ఉన్నట్లు రవి చెప్పాడని, అతడి సూచన మేరకే చోరీ చేసినట్లు అంగీకరించినట్లు తెలిసింది. నాగభూషణం ఇంట్లో లేని సమయం గుర్తించి రవి సమాచారం ఇవ్వగా.. ఆటోడ్రైవర్ మహేశ్‌తో కలిసి చోరీ చేశామని చెప్పినట్లు సమాచారం. వీరికి మరో నలుగురు సహకరించినట్లు గుర్తించి అందర్నీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నాగభూషణం రూ.15 లక్షలు చోరీ అయినట్లు ఫిర్యాదు చేశారు. నిందితుల్లో ఒకరు చోరీ చేసిన సంచిలో దాదాపు రూ.2 కోట్లు ఉన్నాయని, మరో నిందితుడు రూ.1.7 కోట్లు ఉన్నాయని చెప్పినట్లు సమాచారం. నగదు ఎక్కడ ఉందనే విషయంపై ఆరా తీస్తున్నారు.

వివక్ష తొలగేలా.. ఉపాధి సాధించేలా



సమాజంలో వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తొలిసారిగా రంగారెడ్డి జిల్లా సంక్షేమ విభాగం, క్వీర్ బంధు పేరెంట్ అసోసియేషన్, ఎంఎస్‌ఐ సంయుక్తంగా ట్రాన్స్‌జెండర్లకు కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తున్నారు. సరూర్‌నగర్‌లోని ఓ భవనంలో ఇలా ఆసక్తిగా నేర్చుకుంటున్నారు.

మూసీ వరదలకు 116 ఏళ్లు

150 మందిని రక్షించిన చింతచెట్టు
పరిరక్షణకు చర్యలు శూన్యం



ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలోని చింత చెట్టు

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: నగరంలో 116 ఏళ్ల క్రితం సెప్టెంబరులో భయంకరమైన వరదల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అదే సమయంలోనే ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలోని చింతచెట్టు 150 మందిని అక్కున చేర్చుకుంది. 1908 సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు మూసీ ఉప్పొంగింది. వరద ప్రవాహం తగ్గేంత వరకు ఆ చెట్టును ఆసరాగా చేసుకుని బతికి బయటపడ్డారు. చారిత్రక ప్రాధాన్యం సంతరించుకున్న ఆ వృక్షానికి ప్రస్తుతం రక్షణ కరవైంది. దాని ప్రాధాన్యం భావితరాలకు చెప్పేందుకు సర్కారు చర్యలు తీసుకోకపోవడంపై చరిత్రకారులు పెదవి విరుస్తున్నారు.

నిధుల కొరత: గతంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పనిచేసిన సోమేశ్‌కుమార్ చెట్టు ఆవరణలోని ఉద్యానాన్ని ఆధునికీకరించేందుకు రూ.కోటి నిధుల్ని మంజూరు చేశారు. ఆగమేఘాల మీద పనులు ప్రారంభించారు. కొన్ని నెలల వ్యవధిలోనే ఆయన మరో శాఖకు బదిలీ కావడం, నిధుల గ్రహణం పట్టుకోవడంతో పనులు నిలిచిపోయాయి.

రాచకొండ.. వాహనం కదలకుండా

ఈనాడు, హైదరాబాద్

- ప్రధాన కూడళ్లలో బారులు తీరుతున్న వాహనాలు
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



ఎల్బీనగర్ మెట్రోస్టేషన్ దగ్గర రోడ్డుకు అడ్డంగా వాహనాలు

రోడ్లను సగం మేర ఆక్రమించి వ్యాపారాలు.. ప్రధాన కూడళ్ల దగ్గర అడ్డగోలుగా వాహనాలు.. వెరసి రాచకొండ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. దీనిని చక్కదిద్దాల్సిన ట్రాఫిక్ విభాగం ప్రేక్షక పాత్ర పోషిస్తుండడంతో సమస్య తీవ్రత పెరుగుతోంది. కొన్ని ప్రధాన కూడళ్లలో సమస్యను చక్కదిద్దకుండా కేవలం చలానాలకు పరిమితమవడం విమర్శలకు దారితీస్తోంది.

ప్రధాన ప్రాంతాల్లో పర్యవేక్షణలేమి..

- అండర్‌పాస్, పైవంతెనలతో ఎల్బీనగర్ చౌరస్తా సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌గా మారింది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ పరిస్థితి మెరుగ్గా ఉండాల్సి ఉండగా ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లేమితో ఇష్టారీతిన ఆటోలు, ఇతర వాహనాల పార్కింగ్, బస్సులు స్టాపుల వద్ద నిలపకపోవడంతో గందరగోళంగా మారుతోంది. ఎల్బీనగర్ మెట్రోస్టేషన్ వద్ద అడ్డగోలుగా వాహనాలు నిలుపుతున్నారు.
- ఉప్పల్ కూడలిలో వరంగల్ వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు అడ్డగోలుగా నిలపడంతో రద్దీ ఏర్పడుతోంది. వరంగల్ జాతీయ రహదారిలోకి ప్రవేశించగానే ఇరుకు రోడ్డు ట్రాఫిక్ స్తంభించిపోతుంది.
- హబ్సిగూడ చౌరస్తా నుంచి ఉప్పల్ వరకు సాయంత్రం వేళ ప్రయాణం వాహనదారులకు విసుగుపుట్టిస్తోంది.
- చైతన్యపురి- రంగారెడ్డి కోర్టు వరకు ప్రధాన రహదారిని పండ్ల వ్యాపారులు సగం మేర ఆక్రమిస్తున్నారు.
- నాగోల్, ఉప్పల్ మెట్రోస్టేషన్ల కంటే ముందు వచ్చే యూటర్న్‌ల వద్ద సమస్య అధికంగా ఉంటోంది.

అప్‌డేట్స్‌లో వెనకడుగు..

రాచకొండ కమిషనరేట్ పరిధిలో కీలకమైన విజయవాడ హైవే, ఎల్బీనగర్- హబ్సిగూడ వరకు ఇన్నర్ రింగురోడ్డు, సాగర్ రహదారి వంటి కీలక మార్గాలున్నాయి. రద్దీ సమయాలు, వర్షాలు ఇతర ప్రత్యేక సందర్భాల్లో హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తాజా సమాచారం ఇస్తున్నాయి. రాచకొండ పోలీసులు ఈ తాజా సమాచారం ఇవ్వడంలో వెనుకబడ్డారు.

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

కొనసాగుతున్న భాజపా సభ్యత్వ నమోదు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీలో చేరి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర కోరారు. డివిజన్‌లోని సికింద్రాబాద్ ప్రాంతంలో వ్యాపారస్తుల వద్దకు వెళ్లి సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ మోర్చా ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్, న్యూస్‌టుడే: భాజపా నేతలు గురువారం సనత్‌నగర్‌లో ఇంటింటికీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కన్నూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నేతలు ఎస్సార్టీ కాలనీ, సనత్‌నగర్, మార్కెట్ లేన్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. చిరువ్యాపారులు, దుకాణాలకు వెళ్లి సభ్యత్వం చేయించారు. కార్యక్రమంలో ఇ.దయానంద్, కన్నూరి చంద్రకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఎర్రగడ్డలోని మానసిక చికిత్సాలయంలో తొమ్మిదేళ్లుగా చికిత్స పొందుతూ కోలుకున్న బాధితురాలిని గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.అనిత తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన ఓ మహిళ(50) మానసిక వ్యాధితో 2017లో ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రి నిబంధనల ప్రకారం. రోగి ఆరోగ్యం కుదుటపడగానే ఒకటి, రెండేళ్లలోపు కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. కానీ ఈ మహిళ విషయంలో ఆసుపత్రి నుంచి తీసుకెళ్లడానికి సుముఖత చూపలేదు. ఆసుపత్రి అధికారులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. విషయాన్ని ఆసుపత్రి న్యాయ సలహాదారు సి.మంజుల గౌర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఈ కుటుంబ సభ్యులతో మాట్లాడి నచ్చజెప్పారు. దీంతో బాధితురాలి భర్త, తండ్రి గురువారం వచ్చి ఆమెను ఇంటికి తీసుకెళ్లారు.



ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు ఏర్పాటు చేస్తే ఎవరూ కాదనరు. కానీ నాలాలను ధ్వంసం చేసి పచ్చదనం పంచుతామంటేనే అభ్యంతరం. వరద నీటి నాలా మధ్యలో ప్రవహానికి అడ్డుగా మన అధికారులు ఏకంగా ఓ పార్కునే నిర్మించారంటే వారి చిత్తశుద్ధి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బేగంపేట నాలాలో అదే జరిగింది.
– న్యూస్‌టుడే, బేగంపేట

అడ్డంగా కట్టారు.. ..అడ్డదిడ్డంగా మార్చారు

బేగంపేట నాలా మధ్యలో ఉద్యానం

కూకట్‌పల్లి, అమీర్‌పేట వైపు నుంచి వచ్చే రెండు పెద్ద వరద నీటి నాలాలు కలిసే బేగంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నాలా సుమారు 200 అడుగుల వెడల్పు ఉంటుంది. నాలా మధ్యలో 2020లో హెచ్ఎండీఏ ఓ ఉద్యానాన్ని అభివృద్ధి చేసింది. రెండు వైపుల నుంచి మట్టితో కప్పి, ప్రవాహానికి అడ్డుగా పెద్దపెద్ద బండరాళ్లు వేసి ఉద్యానాన్ని నిర్మించడం గమనార్హం. అసలు నాలాలో ఉద్యానమేంటి అనే ప్రశ్న అప్పట్లో తలెత్తినా ఓ ఉన్నతాధికారి ఆలోచన కార్యరూపంలోకి రావడంతో ఎవరూ నోరు మెదపలేదు.

● అమీర్‌పేట, కూకట్‌పల్లి నుంచి వచ్చే నాలాలు కట్టమైసమ్మ ఆలయం సమీపంలోని బేగంపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద కలుస్తాయి. ఇక్కడ నాలా వెడల్పు 60 మీటర్లు (సుమారు 200 అడుగులు) ఉంటుంది. కూకట్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్, బోరబండ ప్రాంతాలతో పాటు అమీర్‌పేట, మధురానగర్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బేగంపేట బ్రిడ్జి కింద ఒకే నాలాలోకి చేరి ఉద్ధృతంగా ప్రవహిస్తూ హుస్సేన్‌సాగర్‌లో కలిసేది. సగానికి బ్రిడ్జి కింద వెడల్పయిన నాలా మధ్యలోనే ఉద్యానం పేరిట మట్టి, రాళ్లు వేసి కప్పేశారు. దీంతో సగానికి పైగా కుంచించుకుపోయింది.

ఆక్రమించి.. నిర్మించి..

బేగంపేట బ్రిడ్జి కింద నుంచి 60 మీటర్ల వెడల్పుతో ప్రవహించే నాలాలో పక్కనే ఆనుకుని ఉన్న ఓ పాఠశాల వైపు నుంచి సగం వరకు మట్టి, రాళ్లు, చెట్లు, మొక్కలతో ఉద్యానాన్ని ఏర్పాటు చేశారు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు నాలా వెంట ఆక్రమణలను గుర్తించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. వడ్డెరబస్తీలో నాలా 60 మీటర్ల కంటే తగ్గిపోయిందని భావించిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం బస్తీలోని ఇళ్లను కూడా కూల్చివేసింది. తరువాత నాలా మధ్యలోనే ఉద్యానం ఏర్పాటు చేయడం గమనార్హం.



పార్కు నిర్మాణానికి ముందు నాలా ఇలా..



సగానికి పైగా మూసి..

అమీర్‌పేట, కూకట్‌పల్లి నుంచి వచ్చే నాలాలు బేగంపేట బ్రిడ్జి కింద కలుస్తుంటాయి. వరద నీరు పిల్లర్ల మధ్య నుంచి ప్రవహిస్తుంది. దీన్ని అడ్డుకోవడం కోసం పిల్లర్ల మధ్య నుంచి నీరు వచ్చే ప్రాంతాన్ని, బేగంపేట లింకు రోడ్డు బ్రిడ్జి ఉన్న వైపు ప్రవాహ ప్రాంతాన్ని సగానికి పైగా మార్గాలను మూసేశారు. ఇప్పుడు కట్టమైసమ్మ ఆలయం వైపు ఉన్న పిల్లర్ల నుంచి మాత్రమే నీరు వచ్చే వీలుంది.

ఫిర్యాదులు చేసినా...: బేగంపేట నాలా ఆక్రమణలు, సుందరీకరణతో వెడల్పు తగ్గి వరద ముంపునకు కారణమవుతోందని గతంలో కొందరు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తరువాత నాలా ప్రక్షాళనలో భాగంగా రూ.45 కోట్లతో ఇరువైపులా ప్రహరీ నిర్మించి, బస్తీల్లో వరద నీటి, సీవరేజీ పైపులైన్లు ఏర్పాటు చేశారు. నాలాలో పూడిక తీయించారు. మధ్యలో కట్టిన ఉద్యానాన్ని మాత్రం వదిలేశారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా నాలా పొంగి బ్రాహ్మణవాడి, అల్లంతోటబావి, మయూరిమార్గ్ తదితర ప్రాంతాలను ముంచెత్తింది. సందర్శకులు ఈ ఉద్యానంలోకి ప్రవేశం కూడా లేకపోవడం కొసమెరుపు.

పాయలుగా విడగొట్టి..

వంతెన కింద 200 అడుగుల మేర వెడల్పయిన నాలాలో సగానికి పైగా మట్టి, రాళ్లు పోశారు. చదును చేసి మొక్కలు నాటి, గడ్డితో ఆహ్లాదకరంగా మార్చారు. వంతెన సైతం కట్టేశారు. దీంతో నాలాలో భారీ ప్రవాహానికి అడ్డంకిగా మారింది. చిన్నచిన్న పాయలుగా ప్రవహిస్తోంది. ఉద్యానం నిర్మిస్తున్న సమయంలోనే భారీ వరద రావడంతో పలుమార్లు అడ్డుగా వేసిన రాళ్లు, మట్టి కొట్టుకుపోయాయి. అయినా పనులు ఆపకుండా మళ్లీ ప్రవాహానికి అడ్డుగా పెద్దపెద్ద బండరాళ్లు, మట్టి వేసి ఉద్యానం అభివృద్ధి చేశారు.



స్పందనకు వందనం

చెత్త తరలించి.. అవస్థలు తీర్చి

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: అడ్డగుట్టలోని మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని చౌరస్తా రోడ్డులో కొద్దిరోజులుగా చెత్తకుప్పలు తరలించకపోవడంతో జనం అవస్థలుపడుతున్నారు. దీనిపై 'చెత్త కుప్పలు.. తప్పని తిప్పలు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పారిశుధ్య విభాగం అధికారులు స్పందించారు. గురువారం తెల్లవారుజామునే చెత్తను తరలించి పరిసరాలు శుభ్రం చేశారు.

ఓటమి నేర్పే పాఠాలే విజయానికి బాటలు



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్ నారాయణన్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఓటమి నేర్పే పాఠాలే విజయానికి బాటలు వేస్తాయని, లక్ష్యం చేరేవరకు ప్రయత్నం ఆపొద్దని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ నారాయణన్ తెలిపారు. హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో కబడ్డీ, ఖోఖో సికింద్రాబాద్ జోనల్ టోర్నమెంట్లను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం సమర్పించారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, బడ్జెట్‌లో క్రీడలకు రూ.361 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ముషీరాబాద్, సికింద్రాబాద్ డీఈవోలు చిరంజీవి, శ్రీధర్, రమేశ్‌గౌడ్, శ్రీదేవి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గతుకుల దారి.. బురదగా మారి

బీకేగూడ బల్కంపేట, ఎస్సార్‌నగర్ ప్రాంతంలో పలు రహదారులు అధ్వానంగా మారాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. గతుకులమయంగా ఉండటంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు బురదగా మారి కష్టాలు రెట్టింపయ్యాయి. – న్యూస్‌టుడే, సంజీవరెడ్డినగర్



బీకేగూడ-ఎస్సార్‌నగర్ ప్రధాన రహదారి ఇలా..

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

సికింద్రాబాద్:	8008573368
కంటోన్మెంట్:	8008573361
సనత్‌నగర్:	8008573356

రసూల్‌పురా, అమీర్‌పేట, కంటోన్మెంట్, రెజిమెంటల్‌బజార్, అడ్డగుట్ట, న్యూస్‌టుడే

? రహదారులపై పశువులను వదిలేస్తుండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్టేషన్‌రోడ్డులోని సప్తగిరి హోటల్ ప్రాంతంలో సమస్య ఎక్కువగా ఉంది. – సతీష్, రెజిమెంటల్‌బజార్

✓ వాటి యజమానులను గుర్తించి సీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం.– వెంకటరాములు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, గోపాలపురం

? అడ్డగుట్ట ఏబీసీడీ సెక్షన్‌లలో దోమల బెడద తీవ్రంగా ఉంది. – సతీష్, అడ్డగుట్ట

✓ ఫాగింగ్ చేసి దోమల నివారణకు చర్యలు చేపడతాం. – సత్యనారాయణ, సూపర్‌వైజర్

? రెండో వార్డు కృష్ణానగర్‌లో డ్రైనేజీలు తరచూ పొంగుతున్నాయి. దుర్వాసన వస్తోంది. – కిషన్, స్థానికులు

✓ మరమ్మతులు చేయించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. – జీవన్, శానిటరీ సూపర్‌వైజర్.

? ఎస్సార్‌నగర్, బీకే గూడ సమీపంలోని హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ముందున్న మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. – సాయిబాబు, బీకేగూడ

✓ మూతను సరిచేయిస్తాం. – వంశీకృష్ణ, డీజీఎం, జలమండలి

? న్యూబోయిన్‌పల్లిలోని పవన్ విహార్ కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – ప్రేమ్‌కుమార్‌సింగ్, పవన్ విహార్‌కాలనీ.

✓ కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం. –ఆకుల మహేందర్, బోర్డు పారిశుద్ధ్య విభాగాధిపతి.

94 శాతం ఎంబీబీఎస్ విద్యార్థుల ఉత్తీర్ణత

గాంధీ ఆసుపత్రి, న్యూస్‌టుడే: గాంధీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి ఏడాది పరీక్షా ఫలితాల్లో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఇందిర తెలిపారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా 235 మంది ఉత్తీర్ణులయ్యారని, అందులో 24 మంది డిస్టింక్షన్ సాధించారని తెలిపారు. 159 మంది ప్రథమ శ్రేణిలో, 52 మంది ద్వితీయ శ్రేణిలో పాసయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ముగిసిన ప్రవచనోత్సవం

సనత్‌నగర్: సనత్‌నగర్ మోడల్‌కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన శ్రీమద్భాగవత వైభవం ప్రవచనోత్సవం గురువారంతో ముసిగింది. కాలనీలోని సంస్కృతి కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శ్రీప్రణవ పీఠాధిపతి, సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ ప్రసంగించారు.

30 నుంచి స్వర్ణోత్సవ స్ఫూర్తి సభలు

లాలాపేట: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆవిర్భవించి 50 ఏళ్లవుతున్న నేపథ్యంలో ఈ నెల 30 నుంచి అక్టోబర్ 30 వరకు స్వర్ణోత్సవ స్ఫూర్తి సభలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. గురువారం ఓయూలో ఎస్.నాగేశ్వర్‌రావు, ఎన్.సుమంత్, కె.స్వాతి విలేకరులతో మాట్లాడారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని 9వ నంబరు ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని వృద్ధుడు(65) మృతిచెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి గుర్తింపు వివరాలు లభ్యం కాకపోవడంతో గాంధీమార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై నలుపు రంగు చొక్కా, లుంగీ ధరించి ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 87126 58581 నంబరు సంప్రదించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికే పాదయాత్ర



రమేష్‌ను సత్కరిస్తున్న బేగంపేట కాంగ్రెస్ నేతలు

బేగంపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బేగంపేట డివిజన్‌లో పాదయాత్ర చేపట్టినట్లు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి బస్తీల్లో పర్యటించారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యలున్నాయని స్థానికులు వివరించగా.. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. అనంతరం నాయకులు రమేష్‌ను సత్కరించారు.

నిర్మాణ ప్రాజెక్టులకు అనుమతులు తప్పనిసరి

సనత్‌నగర్, న్యూస్‌టుడే: నిర్మాణ ప్రాజెక్టులు ప్రారంభించే ముందు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సభ్య కార్యదర్శి రవి సూచించారు. క్రెడాయ్, నారెడ్కో వంటి స్టేక్ హోల్డర్స్‌తో పాటు ప్రభుత్వ విభాగాలైన జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ, రేరా, డీటీసీటీ ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశమై పీసీబీ నిబంధనలపై దిశా నిర్దేశం చేశారు. నిర్మాణ పనులతో తలెత్తుతున్న కాలుష్య సమస్యలను వారికి వివరించి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

శరన్నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేట హనుమాన్ దేవస్థానం ఆవరణలోని శ్రీ రాజరాజేశ్వరీ ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు చేశారు. వచ్చే నెల 3 నుంచి 12వ తేదీ వరకు విజయదశమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో కె.జయంతి, సూపరింటెండెంట్ లక్ష్మీమణి తెలిపారు.

హనుమాన్ దేవస్థానం ఈవోగా జయంతి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేట హనుమాన్ దేవస్థానం కార్యనిర్వహణాధికారిణిగా కె.జయంతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌ఛార్జి ఈవోగా పనిచేసిన విఠలయ్య స్థానంలో ఆమెను నియమించారు.

'గాంధీ'లో భద్రత డొల్ల..

గాంధీ ఆసుపత్రి, న్యూస్‌టుడే: గాంధీ ఆసుపత్రిలో భద్రత విషయంలో అధికారుల డొల్లతనం మరోసారి వెలుగుచూసింది. బుధవారం పసికందు అపహరణకు గురైన నేపథ్యంలో ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితురాలిని పట్టుకుని శిశువును తల్లికి అప్పగించడంతో కథ సుఖాంతమైనా లోపాలు బహిర్గతమయ్యాయి. గతంలోనూ ఓ మహిళను పసికందును అపహరించి రైల్లో తెనాలి వెళ్లినట్లు గుర్తించారు. బిడ్డను తీసుకొచ్చి తల్లికి అప్పగించారు. నకిలీ వైద్యురాలు రోగికి మత్తుమందిచ్చి విలువైన నగలను దోచుకెళ్లింది. మరో సందర్భంలో నకిలీ వైద్యుడు తిరుగుతుంటే పట్టుకున్న ఘటనలున్నాయి. నిత్యం వేలాది మంది ఇన్‌పేషెంట్లు, వైద్యులు, నర్సులు, రోగి సహాయకులు ఇలా ఎందరో ఉన్నా ఎక్కడేం జరుగుతుందో.. ఎవరేం చేస్తున్నారో.. ఎటు వెళ్తున్నారో తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. తరచూ చోరీలు జరుగుతూనే ఉన్నాయి. సెక్యూరిటీ గార్డులు, పోలీస్ ఔట్ పోస్టు, సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఏదో ఒక ఘటన జరుగుతుండటం ఆందోళనకరమే. సరిపడా సెక్యూరిటీ గార్డులు లేక ఉన్న వారితోనే మూడు షిఫ్టుల్లో పని చేయిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులను తనిఖీ చేసి పంపిస్తూ, ఏవైనా నిషేధిత వస్తువులుంటే వాటిని సేకరించే సిబ్బంది.. బయటకు వెళ్లేవారినీ ఓ కంట కనిపెట్టేలా చర్యలు తీసుకుంటే చోరీలు, అపహరణలు జరగకుండా ఉంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పరామర్శకు వచ్చి.. పసికందును అపహరించి



సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం

గాంధీ ఆసుపత్రి, న్యూస్‌టుడే: గాంధీ ఆసుపత్రిలో బుధవారం జరిగిన శిశువు కిడ్నాప్ వ్యవహారంలో నిందితురాలిని చిలకలగూడ పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. యదాద్రి జిల్లాకు చెందిన షహీన ఈ నెల 24న మగ శిశువుకు జన్మనిచ్చింది. బుధవారం బిడ్డను బెడ్‌పై పడుకోబెట్టి పరీక్షలకు మరో విభాగానికి వెళ్లి వచ్చేలోగా పసికందు కనిపించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు మాతాశిశు భవనంలోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. షహీన పక్కనే మరో మంచంపై ఉన్న నాచారానికి చెందిన బాలింతను పరామర్శించేందుకు వచ్చిన ఓ మహిళ శిశువును ఎత్తుకొని పరారైనట్లు గుర్తించారు. ఆసుపత్రిలోని బాలింతను ఆరా తీయగా.. బీహార్‌కు చెందిన పూజాదేవి నాచారంలో ఉంటుందని చెప్పి, ఫోన్ నంబరు ఇచ్చింది. ఆమెను విచారించగా నేరం ఒప్పుకుంది. పోలీసులు పసికందును తీసుకొచ్చి తల్లి ఒడికి చేర్చారు. పూజాదేవిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వీరవనిత ఐలమ్మ

సనత్‌నగర్: సనత్‌నగర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కేంద్ర కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, ఉద్యోగులు నివాళులర్పించారు.

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: సీతాఫల్‌మండిలోని శివాజీ విగ్రహం వద్ద భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఎ.రమేష్ ఆధ్వర్యంలో ఐలమ్మకు నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి హాజరయ్యారు.

కార్ఖానా: మూడోవార్డులోని మడ్‌ఫోర్డ్ దోబీఘాట్ ఫేస్ 2 ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఐలమ్మ విగ్రహానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బొల్లు కిషన్, జంపన ప్రతాప్, మహేశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు.

లాలాపేట: ఓయూలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఛైర్మన్ కె.బద్రి అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్లు కె.నాగేశ్వరరావు, వంశీధర్, డాక్టర్ కోటేష్ హాజరయ్యారు.

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్శిగుట్ట అశోక్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యఅతిథిగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్ హాజరై నివాళులర్పించారు.

ఆరోగ్యవంతమైన శిశువు జననమే లక్ష్యం



జ్యోతి వెలిగిస్తున్న వైద్యులు అమిత ఇందర్‌సేన్, మైత్రి శరణ్, డాక్టర్ గీతా కోలార్, డాక్టర్ సంధ్యారాణి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన శిశువు పుట్టుకే లక్ష్యమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఫీటల్ మెడిసిన్ హెడ్ డాక్టర్ అమిత ఇందర్‌సేన్ తెలిపారు. అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం మ్యారిగోల్డ్ హోటల్‌లో 'ఆప్టిమైజింగ్ ఫీటల్ అవుట్ కమ్స్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిండం చికిత్స ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవించడానికి సహాయపడుతుందని, గర్భధారణ సక్సెస్ రేటును పెంచుతుందన్నారు. నవజాత శిశువు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చే రోగుల సంఖ్య పెరుగుతుందని, ఇది రెండు, మూడు గర్భాల పెరుగుదలకు దారి తీస్తుందని తెలిపారు. ఈ అధిక గర్భాలు అనేక సమస్యలకు మూలమని పేర్కొన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫీటల్ థెరపీ ఎంపికలు ఆరోగ్యకరమైన పిండాలను రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా. విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆధునిక ప్రసూతి శాస్త్రంలో పిండం వైద్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CCCA.No. 149 of 2019
BETWEEN
1. K Srinivas and another ...Appellants
AND
1. T.Saraswathi, W/o T.Balraj, Occ. Housewife, R/o H.No. 1-3-176/ 13 Talla Basti. Roop Nilayam, Kavadiguda, Hyderabad.
2. T.Annapurna, W/o T.Ravinder, Occ. Housewife, R/o H.No. 18-7-466/2/B/48 Ambika Nagar, Uppuguda, Hyderabad.
3. Sunki Chandrasekhar Reddy, S/o Krishna Reddy, Occ. Employee, R/o.H.No. 2-54, Kondapur Village, Ghatkesar Mandal, R.R. District. ...Respondents

NOTICE

Please take Notice that the petitioner has filed above City Civil Court Appeal (CCCA) against you all, and case is posted on 15-10-2024 at 10.30 A.M for your appearance and hearing, hence all of you hereby directed to appear in person or through advocate before the above Hon'ble High Court Hyderabad, failing which matter will be decided as per law.
/// ORDER OF HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD ///.
MAK.MUKHEED, Advocate
Office: Flat No.201, Maa Gayatri Plaza, Barkathpura, Hyderabad - 27.
Ph.No. 9848933601.

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (గురువారం నాటివి..కిలో రూ.లో) టమాటా 43, వంగ 28, బెండ 35, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 20, క్యారెట్ 40, దొండ 33, ఆలు 38, ఉల్లి 54, సొర 15, పొట్ల 18, బీన్స్ 55, గోరు చిక్కుడు 28, చిక్కుడు 50, దోస 19, బీర 38, కాకర 38, చామగడ్డ 35, కీర 40, క్యాప్సికం 65, బీట్‌రూట్ 28, కందగడ్డ 45, మునగ 85, ముల్లంగి 7(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాటా రూ.43, వంగ 28, బెండ 35, పచ్చిమిర్చి 28, కాకర 35, బీర 40, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 40, దొండ 33, చిక్కుడు 50, క్యాప్సికం 68, ఆలు 38, కీర 20, దోస 19, చామగడ్డ 35, అరటి 10, బీట్‌రూట్ 28, సొర 15, గోకర 28.

‘లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగడం బాధాకరం’

మల్కాజిగిరి: వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగడం బాధాకరమని బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య ప్రతినిధులు పేర్కొన్నారు. మల్కాజిగిరి డివిజన్ శివపురిలో ప్రతినిధులు మాట్లాడుతూ.. లడ్డూలో ఉపయోగించే ఆవు నెయ్యిని కల్తీ చేసినవారిని గుర్తించి వారిపై కేసులను నమోదు చేయాలన్నారు. ప్రతి హిందువు తమ పూజా మందిరాన్ని శుద్ధి చేసుకుని సమీపంలోని దేవాలయంలో నిర్వహించే సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. జాతీయ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, రాంబాబు, శర్మ, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలోని హుండీని గురువారం లెక్కించారు. మొత్తం ఆదాయం రూ.2,87,386 వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ధర్మారెడ్డి తెలిపారు.

ఆకాశవాణి కార్యక్రమంలో విద్యార్థులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి డివిజన్ ఆర్కే నగర్‌లోని నేషనల్ హైస్కూలు విద్యార్థులకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నిర్వహించే పిల్లల కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కింది. 14 మంది విద్యార్థులతో పాటుగా టీచర్లు సీమా కులకర్ణి, సత్యవతి, భవానీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రసారమవుతుందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

గౌతంనగర్: లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాణీనగర్ విజయవినాయక ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వర్షం వచ్చే.. తుర్కపల్లి వణికే

ఇళ్లలోకి వరద చేరడంతో బిక్కుబిక్కుమంటున్న స్థానికులు

అల్వాల్, న్యూస్‌టుడే: వర్షం వస్తుందంటే చాలు మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని తుర్కపల్లి వాసుల కష్టాలు వర్ణనాతీతం. ఒకప్పుడు తుర్కపల్లితో పాటు బటన్‌గూడ వరకు వరద ముంపు ఉండేది. రెండేళ్ల క్రితం తుర్కపల్లి ముఖద్వారం నుంచి రైల్వేకాలనీ, మాసంతోషికాలనీ మీదుగా బటన్‌గూడ వరకు బాక్స్‌డ్రెయిన్‌ను నిర్మించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వరద సమస్య చాలా వరకు తొలగింది. కానీ తుర్కపల్లికి మరోవైపు డ్రెయిన్ నిర్మించకపోవడంతో అక్కడ సమస్య తీవ్రంగా ఉంది.



రక్షణ శాఖ స్థలాల నుంచి తుర్కపల్లి వైపు ప్రవాహం



ఓ ఇంట్లోకి చేరిన నీరు

బాక్స్ డ్రెయిన్‌ను విస్తరిస్తేనే..

వైమానిక శిక్షణా సంస్థను ఆనుకొని దిగువన తుర్కపల్లి విస్తరించి ఉండటంతో వర్షం వస్తే వరద పోటెత్తుతోంది. దీంతో వ్యూహాత్మక నాలా అభివృద్ధి ప్రణాళిక(ఎస్ఎన్‌డీపీ)లో భాగంగా బాక్స్ డ్రెయిన్‌ను తుర్కపల్లి ముఖద్వారం నుంచి నిర్మించారు. రక్షణ శాఖ స్థలాల నుంచి నిర్మిస్తే సమస్య పరిష్కారమయ్యేది. కానీ అందుకు ఆ శాఖ అప్పట్లో ఒప్పుకోలేదు. శ్రీధామ్‌కాలనీ, మరకట్లబస్తీ తదితర ప్రాంతాలు రక్షణ శాఖ స్థలాలను ఆనుకొని ఉన్నాయి. వర్షం కురిసిన సమయంలో ఆయా స్థలాల నుంచి వరద దిగువకు ప్రవహిస్తుండటంతో ముంపు సమస్య తలెత్తుతోంది. చిన్న వర్షం కురిసినా శ్రీధామ్‌కాలనీ, మరకట్ల, తుర్కపల్లి బస్తీపైకి వరద పోటెత్తుతోంది. బాక్స్ డ్రెయిన్‌ను విస్తరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోంది. అటు రక్షణ శాఖ అధికారులు దిగువకు వరద రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జాగారం చేయాల్సి వస్తోంది..

– శోభన్‌బాబు, తుర్కపల్లి

వర్ష సూచనలు వస్తే చాలు ఆందోళన చెందుతున్నాం. ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లలోకి మోకాలిలోతులో వరద చేరడంతో ఇంటి సామగ్రిని ఎత్తు ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నాం. రాత్రి సమయాల్లో ఇంట్లోకి నీరు చేరితే జాగారం చేయాల్సి వస్తోంది.

శాశ్వత పరిష్కారానికి కృషి..

–మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే

సాధ్యమైనంత వరకు వరద దిగువకు చేరకుండా ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని రక్షణ శాఖ అధికారులకు సూచించాం. జీహెచ్ఎంసీ, రక్షణ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

గౌతంనగర్, మల్కాజిగిరి, అల్వాల్, మౌలాలి, న్యూస్‌టుడే:

? గౌతంనగర్ డివిజన్ రాజాశ్రీనివాసనగర్‌లో వర్షం కారణంగా రోడ్లపై నిలిచిన వ్యర్థాలను తొలగించడం లేదు. –ప్రకాశరావు, కాలనీ సంఘం ప్రధాన కార్యదర్శి

✓ వ్యర్థాలను తక్షణమే తొలగిస్తాం. –సంజీవ, ఎస్ఎఫ్ఏ, జీహెచ్ఎంసీ

? తూర్పు ఆనంద్‌బాగ్ మసీదు వీధిలో కొద్ది రోజులుగా వీధిదీపం వెలగడం లేదు. –సత్యనారాయణ, కాలనీవాసి

✓ వీధిదీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్, పర్యవేక్షకుడు, సర్కిల్ వీధిదీపాల విభాగం

? మచ్చబొల్లారం మద్యం దుకాణం వద్ద వ్యర్థాలు పారబోస్తున్నారు. – శ్రీనివాస్, మచ్చబొల్లారం

✓ చర్యలు తీసుకుంటాం. –ప్రభాకర్, పారిశుద్ధ్య అధికారి

? ఆర్టీసీ కాలనీ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ప్రహరీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. – శోభన్, మౌలాలి

✓ వ్యర్థాలను వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటాం. –శ్రీనివాస్‌గౌడ్, పారిశుద్ధ్య విభాగం సూపర్‌వైజర్

అండగా నిలవాలని ఈటలకు వినతి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న జొన్నబండబస్తీ వాసులు

అల్వాల్, న్యూస్‌టుడే: కొన్నేళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లను మిగులు భూమిగా పేర్కొంటూ తాఖీదులు ఇస్తున్నారని ఓల్డ్ అల్వాల్‌లోని జొన్న బండ బస్తీ వాసులు వాపోయారు. ఈ మేరకు భాజపా నేత గోపి నాయకత్వంలో బస్తీ వాసులు గురువారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు దశాబ్దాల క్రితం ఇళ్లు నిర్మించుకున్నామని బస్తీవాసులు పేర్కొన్నారు. విద్యుత్తు కనెక్షన్లతో పాటు ఇంటి పన్నును చెల్లిస్తున్నామన్నారు. వారం రోజుల నుంచి ప్రభుత్వ మిగులు భూమిగా పేర్కొంటూ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తాఖీదులు ఇస్తున్నారని తమకు అండగా నిలవాలని ఎంపీని కోరారు.

భాజపా సభ్యత్వ నమోదు



సభ్యత్వ రశీదును అందజేస్తున్న రాంచందర్‌రావు

మల్కాజిగిరి: తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లో గురువారం భాజపా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. పార్టీని ప్రతి డివిజన్‌లో బలోపేతం చేయాలన్నారు. అందుకు కార్యకర్తలు ఇప్పుడు కృషి చేస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలచందర్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



జ్యోతినగర్‌లో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ హరితవనంలో చాకలి ఐలమ్మ జయంతిని మల్కాజిగిరి రజక సంఘం సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీ కులాల ఐక్య వేదిక సభ్యులతో కలిసి వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు హరితవనంలోని సుమారు 600 గజాల స్థలం గతంలో దోబీఘాట్‌కు వినియోగించేవారని, ఆ స్థలాన్ని రజక సంఘానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో కాలనీవాసులు అక్కడికి చేరుకుని స్థల వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున అక్కడ ఎటువంటి కార్యక్రమాలు చేపట్టవద్దని అడ్డుకున్నారు. దీంతో వారిరువురి మధ్య తోపులాట జరగడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ సత్యనారాయణ, సెక్టార్ ఎస్ఐ సునీల్‌లు ఇరు వర్గాలతో మాట్లాడడంతో వివాదం సద్దుమనిగింది. కార్యక్రమంలో ఐలన్న, కృష్ణమూర్తి, నాగరాజు, సతీష్, నర్సింహగౌడ్, శ్రీకాంత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం అందాలి: ఎమ్మెల్యే

గౌతంనగర్: అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిపై మల్కాజిగిరి ఆర్డీవో కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు నిష్పక్షపాత వైఖరితో వ్యవహరించాలన్నారు. ఎస్సీలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీలో తహసీల్దార్ కార్యాలయంలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్న అరవ మాలలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందేలా ఆర్డీవో చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్యాంప్రకాష్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధిపత్రం అందజేత



సహాయ నిధి మంజూరు పత్రాన్ని అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్, న్యూస్‌టుడే: నిరుపేదలు మెరుగైన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి ఓ సంజీవనిలా పని చేస్తుందని ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి అన్నారు. వెంకటాపురంలోని సుభాష్‌నగర్‌కు చెందిన హేమందర్ కుటుంబ సభ్యులకు సహాయ నిధి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హేమందర్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్నారని తెలవడంతో రూ.1.50లక్షలను మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్ ధ్వంసం



వెస్ట్‌వెంకటాపురం చివరి బస్టాప్ వీధి రోడ్డు మధ్యలో మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. పైకప్పు విరిగిపోయి ఉండటంతో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. స్థానికులు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసి వారం రోజులైనా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, అల్వాల్

ప్రమాదకరంగా మురుగు కాలువ



మౌలాలి కమాన్ నుంచి రాధిక చౌరస్తాకు వెళ్లే రహదారిలో చందాబాగ్ వద్ద మురుగు కాలువ కొంత మేర ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

–న్యూస్‌టుడే, మౌలాలి

ఆకర్షణీయంగా ఆర్యూబీ



గౌతంనగర్ డివిజన్ ఉత్తమ్‌నగర్‌లోని రైల్ అండర్ బ్రిడ్జ్(ఆర్యూబీ) గోడలను రైల్వే అధికారులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇరువైపులా అందమైన బొమ్మలతో ముస్తాబు చేస్తున్నారు. అటుగా రాకపోకలు సాగించే ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. –న్యూస్‌టుడే, గౌతంనగర్

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై నల్సార్‌లో భద్రతా సమీక్ష

మేడ్చల్ కలెక్టరేట్, కలెక్టరేట్: న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్‌లో ఈనెల 28న నిర్వహించే స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నందున భద్రత ఏర్పాట్లపై ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ రామకృష్ణ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించి అధికారులకు తగు సూచనలు చేశారు. కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, నల్సార్ ఉపకులపతి ఆచార్య శ్రీకృష్ణదేవరావు, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, తూంకుంట పురపాలిక సంఘం కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, రాములు, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అస్సాం మున్సిపల్ వ్యవస్థపై పరిశీలన: డిప్యూటీ మేయర్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్‌రెడ్డి కార్పొరేటర్లతో కలిసి అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిశారని గురువారం జీహెచ్ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది. మున్సిపల్ పరిపాలనలో సంస్కరణలు, నగరాభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చ జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ పరిణామాలు, పర్యావరణ అనుకూలతలు, నగర పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగం అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. నగరాల్లో సమగ్ర శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, నీటిపారుదలవంటి అంశాల్లో అస్సాం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించామని డిప్యూటీ మేయర్ శ్రీలత తెలిపారు.

అతి పెద్ద బయో-సీఎన్‌జీ కేంద్రం నిర్వహణ బాగు



ఇండోర్‌లోని ప్లాంటువద్ద మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల బృందం

ఈనాడు, హైదరాబాద్: విజ్ఞాన యాత్రలో భాగంగా ఇండోర్ నగరాన్ని సందర్శించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల బృందం గురువారం అక్కడి బయో-సీఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించింది. ఆసియాలోనే ఆ కేంద్రం అతిపెద్దదని, నిర్వహణ పక్కాగా జరుగుతోందని ప్రజాప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. “గతంలో అక్కడ 15 ఎకరాల విస్తీర్ణంలో చెత్త కుప్పలుండేవి. మున్సిపల్ అధికారులు ఆ భూమిని సీఎన్‌జీ ప్లాంటు ఏర్పాటుకు ఇవ్వడంతో రోడ్లు, ఇతర త్రా మౌలిక సౌకర్యాలను కల్పించారు. పీపీపీ పద్ధతిలో ప్రైవేటు సంస్థ రోజుకు 550టన్నుల తడి చెత్తను సీఎన్‌జీగా ఉత్పత్తి చేసే కేంద్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం రోజూ 17,500 కేజీల సీఎన్‌జీ ఉత్పత్తి అవుతోంది. 96శాతం స్వచ్ఛమైన మీథేన్ వాయువును కలిగిన సీఎన్‌జీలో.. సగభాగాన్ని ప్రజా రవాణాకు ఉపయోగిస్తున్నారు. దాంతో రోజూ 400బస్సులు నడుస్తున్నాయి. ప్లాంటు నుంచి నగరపాలక సంస్థకు ఏటా రూ.2.5కోట్ల ఆదాయం లభిస్తోంది, వ్యర్థాల నుంచి రోజూ 100 టన్నుల సేంద్రీయ ఎరువు కూడా ఉత్పత్తవుతోంది” అని మేయర్, కార్పొరేటర్ల బృందం వివరించింది.

గుండ్లపోచంపల్లి నారాయణ, సుమారు చెరువుల పరిశీలన

మేడ్చల్, న్యూస్‌టుడే: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో హైడ్రా అధికారులు గురువారం మధ్యాహ్నం పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో నారాయణ, సుమారు చెరువులను పరిశీలించారు. హైడ్రా అధికారులతో పాటు మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కబ్జాలు, అక్రమ కట్టడాల వివరాలను పంపించాలని సూచించారు.

‘వివాదాస్పద స్థలాలు ఎవరివో తేల్చండి’



రంగధామ నగర్ స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయశాంతి, తహసీల్దార్ రాములు

అల్వాల్, న్యూస్‌టుడే: ఓల్డ్ అల్వాల్‌లోని రంగధామ నగర్ కాలనీ సమీపంలోని వివాదాస్పద స్థలాన్ని కార్పొరేటర్ విజయశాంతి తహసీల్దార్ రాములతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థల వివాదం వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. గతంలో ప్రభుత్వ స్థలంగా బోర్డు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. స్థలం వివాదంలో ఉంటే సరైన ఆధారాలతో కోర్టు ద్వారానే స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండల పరిధిలోని మిగులు భూములు, ప్రభుత్వ స్థలాలను తప్పుడు పత్రాలతో కొందరు ఆక్రమిస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉన్న స్థలాలు ఎవరికి చెందే అవకాశం ఉందో ప్రజలకు తెలియాల్సిన అవసరముందని కార్పొరేటర్ అన్నారు. ఆర్ఐ రమ్య, గిరి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈఈతో భేటీ.. అల్వాల్ సర్కిల్ ఈఈ శ్రీకాంతితో కార్పొరేటర్ విజయశాంతి గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు. కొత్తగా ప్రతిపాదించిన పనులు, సామాజిక భవనాల నిర్మాణాల ఆవశ్యకతను అధికారులకు కార్పొరేటర్ వివరించారు. ఏఈ అభిషేక్, స్థానిక నేతలు ప్రేమ్‌కుమార్, గిరి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఛైర్మన్ దుర్భాషలాడారంటూ వీధిదీపాల ఆర్పివేత

మేడ్చల్, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ ఎలక్ట్రీషియన్‌పై మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దుర్భాషలాడారనే అక్కసుతో మేడ్చల్ పట్టణంలో రెండు గంటల పాటు వీధి దీపాలు ఆర్పివేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ పట్టణం సాయిబాబా గుడి వెనుక వీధి దీపాలు వెలగడం లేదని మంగళవారం రాత్రి వైస్‌ఛైర్మన్ రమేశ్ ఎలక్ట్రీషియన్ రషీద్‌కు ఫోన్ చేసి చెప్పాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రషీద్ వీధి దీపాలు అన్నీ వెలుగుతున్నాయి చూసుకోవాలని దురుసుగా జవాబివ్వటంతో.. అతడిని దుర్భాషలాడాడు. ఆ తర్వాత రమేశ్ కుమారుడు ఎలక్ట్రీషియన్ మళ్లీ ఫోన్ చేసి మా నాన్నకు క్షమాపణ చెప్పకపోతే బొక్కలు ఇరగ్గొడతానంటూ తిట్టాడు. దీంతో ఎలక్ట్రీషియన్ ఈ విషయం ఛైర్మన్‌కు చెప్పటమే కాకుండా.. పట్టణం మొత్తం రెండు గంటల పాటు వీధి దీపాలు నిలిపివేశాడు. ఛైర్మన్ దీపికారెడ్డి సముదాయించడంతో తిరిగి వెలిగించారు. ఈ విషయంపై రమేశ్‌ను వివరణ కోరగా తనపై రాజకీయంగా కక్షసాధింపు చేస్తున్నారనీ.. తన కుమారుడు మాట్లాడింది రికార్డు చేసి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గురువారం కమిషనర్ నాగిరెడ్డి ఇద్దరితో మాట్లాడారు.

వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తం

కాలనీల్లో చీకట్లు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు వీధుల్లో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రాత్రి అయితే చాలు చిమ్మచీకట్లు అలముకుంటున్నాయి. వర్షాల కారణంగా గుంతలు పడ్డ రోడ్లపై చీకట్లో ప్రయాణించడం ద్విచక్ర వాహనదారులకు కత్తిమీద సాములా తయారైంది. రోడ్ల ఆధునికీకరణ పనుల్లో భాగంగా రోడ్లన్నీ తవ్వి ఉండడంతో ఎక్కడ గుంతలున్నాయో, ఎక్కడ మ్యాన్‌హోల్ తెరిచి ఉందోనని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

- డివిజన్లు – 6
- వీధి దీపాలు – 18 వేలు
- ఏఈ –1
- సూపర్‌వైజర్లు –2
- సిబ్బంది – 40
- సరాసరి రోజుకు ఫిర్యాదులు – 30



మిర్జాలగూడ మార్గంలో రాత్రి వెలగకుండా..



లాల్వాణీనగర్‌లో పగలు వెలుగుతున్న దీపం

వెలగవు... వెలిగితే ఆగవు

నిత్యం సర్కిల్ పరిధిలో సాయంత్రం వీధిదీపాలు వెలిగించడం, మరునాడు ఉదయం వాటిని ఆఫ్ చేయడంతో పాటు వెలగని వాటికి మరమ్మతులు నిర్వహించడమనేది ఉన్నతాధికారి పర్యవేక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది చేయాలి. కాని పలు కాలనీల్లో మధ్యాహ్నం 2 గంటలకు కూడా వీధిదీపాలు ఆగిపోవడం లేదు. సర్కిల్ పరిధిలోని ఓల్డ్‌సఫిల్‌గూడ, లాల్వాణీనగర్, సంతోషిమానగర్, వాణీనగర్, మల్లికార్జుననగర్, జ్యోతీనగర్ తదితర కాలనీల్లోని పలు వీధిదీపాలు సక్రమంగా వెలగక పోవడంతో రాత్రి వేళల్లో విధులు ముగించుకుని ఇళ్లకు చేరుకునే మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. జేఎల్ఎన్ఎస్ నగర్, హిల్‌టాప్ కాలనీ, జ్యోతీనగర్, మల్లికార్జున్‌నగర్ తదితర కాలనీల్లో పగలు కూడా కొన్ని వెలుగుతున్నాయి. ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారుల నుంచి సరైన స్పందన రావడం లేదని, నెలకోసారైనా ఆయా కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో విద్యుత్తు అధికారులు సమావేశాలు ఏర్పాటు చేస్తే తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలుంటుందని కోరుతున్నారు.

మరమ్మతులు నిర్వహిస్తాం:

వీధిదీపాలకు టైమర్లు అమర్చడంతో కొన్ని ప్రాంతాల్లో అవి సక్రమంగా పనిచేయడం లేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు నిర్వహిస్తాం. ఆయా కాలనీల్లో నిర్వహణ సరిగా లేదని మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాం.

–వెంకటేశ్, ఏఈ, వీధిదీపాల నిర్వహణ

మెరుగైన ఆరోగ్య జీవన విధానానికి బాటలు వేయాలి

మేడ్చల్ రూరల్, న్యూస్‌టుడే: సంప్రదాయ పురాతన వైద్య పరిజ్ఞానాన్ని ఆధునిక వైద్యంతో జోడించి మెరుగైన ఆరోగ్య జీవన విధానానికి బాటలు వేయాలని ప్రముఖ వేద పండితులు ఏబీఎస్ శాస్త్రి సూచించారు. గురువారం ఘన్‌పూర్ మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో ఆయుర్వేదం, ఆధునిక వైద్యంపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏ వ్యాధినైనా తక్కువ వ్యయంతో నయం చేసుకోగలిగేలా వైద్య విధానాలు ఉండాలనీ.. నేటి యువ వైద్యులు దీనిపై దృష్టి సారించాలని కోరారు.

దారి పక్కనే భారీ గుంత.. వాహనదారులకు చింత



అంబర్‌పేట ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ముందుగా మురుగునీటి లైన్ల ఏర్పాటుకు ఇలా తవ్వేశారు. పనుల్లో జాప్యంతో రాత్రివేళ ప్రమాదాలకు ఆస్కారముందని రాకపోకలు సాగించే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

ముషీరాబాద్

•ముషీరాబాద్ • అంబర్‌పేట

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



మాట్లాడుతున్న రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్

రాంనగర్: పాడిరైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం, టీజీ విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, 15 రోజులకోసారి బిల్లులు రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో లీటరుకు రూ.5 ప్రోత్సాహకం ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సబ్సిడీపై పశువుల దాణా, మందులు, గడ్డి, విత్తనాలు సరఫరా చేయాలని సూచించారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ నర్సింహ, టీజీ విజయ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ రమేశ్, కో-కన్వీనర్ రాజయ్య పాల్గొన్నారు.

వచ్చే నెల 3 నుంచి దేవీ శరన్నవరాత్రులు

విద్యానగర్: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలోని అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో దేవీ శరన్నరాత్రి ఉత్సవాలు వచ్చే నెల 3 నుంచి ప్రారంభమవుతాయని సమితి కోశాధికారి శ్రీధర్‌గౌడ్ తెలిపారు. తొలిరోజు బాలాత్రిపురసుందరి అలంకరణతో అమ్మవారు దర్శనమిస్తారన్నారు. 12న శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణతో నవరాత్రులను ముగించనున్నట్టు వివరించారు. ప్రతీరోజు హోమాలు, సామూహిక కుంకుమార్చన, అన్నదానం ఉంటాయని చెప్పారు.

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (గురువారం నాటివి... కిలోకు రూపాయల్లో).. టమాట 50, ఆలుగడ్డ 50, వంకాయ 45, బెండ 50, దొండ 45, దోసకాయ 40, కాకర 60, బీర 60, సొర 40, క్యాబేజి 40, క్యాప్సికం 50, చిక్కుడు 60, బీన్స్ 80, క్యారెట్ 50, బీట్‌రూట్ 40, ఉల్లిగడ్డ 50, పచ్చిమిర్చి 45, వెల్లుల్లి 320, అల్లం 80.

మూసీ ఆక్రమణలపై.. రెవెన్యూ సర్వే

అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలో ప్రారంభం

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మూసీలో ఆక్రమణలపై అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గురువారం రెవెన్యూ యంత్రాంగం సర్వే ప్రారంభించింది. నది పరీవాహక ప్రాంత అభివృద్ధికి గత భారాస ప్రభుత్వం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని సబర్మతి ఫ్రంట్ తరహాలో ఇక్కడా అభివృద్ధి చేయాలని అప్పట్లో భావించారు. తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. లండన్‌లోని థేమ్స్ నది తరహాలో తీర్చిదిద్దాలని సంకల్పించారు. ప్రస్తుతం మూసీ నది, పరివాహక ప్రాంతం ఆక్రమణలతో కుచించుకుపోయి అభివృద్ధికి ఆటంకంగా మారింది.

మూసీ పరివాహక ప్రాంతం: 3 కి.మీ.		
ప్రభావిత డివిజన్లు	:	2
బస్తీలు	:	12
నివాసితులు	:	20 వేలు



నది గట్టున నిర్మాణాలు

రెండు డివిజన్ల మీదుగా.. మూసీ గోల్నాక డివిజన్‌లోని చాదర్‌ఘాట్ కామ్‌గార్‌నగర్ ఎంసీహెచ్ క్వార్టర్స్ వద్ద నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. తక్కీజైల్, సంజయ్‌గాంధీనగర్, ఖాజాగరీబ్‌నగర్, కృష్ణానగర్, శాంతినగర్, లక్ష్మీనగర్, తులసీనగర్ లంక, గంగానగర్, అన్నపూర్ణనగర్, అంబేడ్కర్‌నగర్, అంబర్‌పేట డివిజన్‌లోని దుర్గానగర్ మీదుగా రామంతాపూర్, ఉప్పల్ వైపు వెళుతుంది. నదీ గర్భంలో.. పరివాహక ప్రాంతంలో పెద్దసంఖ్యలో ఆక్రమణలున్నాయి.

ఆర్డీవోకు చేరిన నివేదిక

నది (రివర్‌బెడ్)లో ఆక్రమణలపై రెవెన్యూ విభాగం సర్వే చేపట్టింది. అంబర్‌పేట మండలం పరిధిలో ఈ బాధ్యతను సైదాబాద్ మండల తహసీల్దార్ జయశ్రీకి అప్పగించారు. ఆక్రమణలను గుర్తించి సంబంధిత నివేదికను ఆమె ఆర్డీవోకు పంపించారు. ఈ విషయంలో వ్యక్తమయ్యే అభ్యంతరాలు, రికార్డులు, డాక్యుమెంట్లను శుక్రవారం పరిశీలించనున్నారు. రెవెన్యూ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, నల్లకుంట, న్యూస్‌టుడే

? రాంనగర్ యూపీఎఫ్ చర్చి వీధిలో (వీధి నంబరు 18) కుక్కల సంచారం విపరీతంగా ఉంది. చుట్టుపక్కల రెండు పాఠశాలలు ఉన్నాయి. పిల్లలు ఒంటరిగా వెళుతుంటారు. –శైలజారమణ

✓ డాగ్ స్క్వాడ్‌ను పంపించి తగిన చర్యలు తీసుకుంటా. –డాక్టర్ వనజ, వెటర్నరీ అధికారిణి

? న్యూనల్లకుంట మదర్ డెయిరీ పార్కు సమీపంలో చెట్ల కొమ్మలు పెరిగి ఇళ్లల్లోకి వచ్చాయి. ఇటీవల కొన్నింటిని కొట్టేశారు. మిగిలిన వాటినీ కొట్టేయాలని కోరుతున్నాం. – లక్ష్మి, న్యూనల్లకుంట

✓ స్థానికులకు ఇబ్బంది లేకుండా పెరిగిన కొమ్మలన్నీ తొలగించే ఏర్పాటు చేస్తాను. –ఫయాజ్, ఉద్యానశాఖ పర్యవేక్షకుడు

బహుజనులకు రాజ్యాధికారమే ఐలమ్మకు నివాళి: బీఎల్ఎఫ్



మాట్లాడుతున్న నల్లా సూర్యప్రకాష్

నల్లకుంట, న్యూస్‌టుడే: గత భారాస పాలనకు ఇప్పటి కాంగ్రెస్ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) రాష్ట్ర ఛైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ అన్నారు. ఆధిపత్య రాజకీయ, సామాజిక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వం ప్రజా సమస్యలపై ఆలోచించడం లేదని ఆరోపించారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం నల్లకుంటలోని బీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నాయకులతో కలిసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం సాధనే ఐలమ్మకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు పాల్గొన్నారు.

తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నేతలు



నినదిస్తున్న చెరుపల్లి సీతారాములు, బాలకృష్ణ, నర్సింహ తదితరులు

బాగ్‌లింగంపల్లి: భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేశ్, పైళ్ల ఆశయ్య అన్నారు. గురువారం సుందరయ్య కళానిలయంలో రజక సంఘం, కల్లుగీత కార్మిక సంఘం, మత్స్య కార్మికులు, ఇతర కార్మిక సంఘాలు వేర్వేరుగా ఐలమ్మ జయంతి సభలను నిర్వహించారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ చరిత్రాత్మకమన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, కల్లుగీత కార్మి సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటరమణ, మత్స్య కార్మిక సంఘంఅధ్యక్షుడు జి.నర్సింహా, ప్రధాన కార్యదర్శి ఎల్.బాలకృష్ణ పాల్గొన్నారు.

రాంనగర్: నిజాంకు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించిన చాకలి ఐలమ్మ అసాధారణ పోరాట యోధురాలని రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం ఆమె జయంతిని పురస్కరించుకొని దోమలగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజేశ్వర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్: చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారన్నారు. గ్రంథ పాలకులు చంద్రకళ, జి.మదన్‌మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

★ తెజస డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు జి.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్‌యాదవ్ ఐలమ్మ చిత్రపటానికి అంజలి ఘటించారు.

గోల్నాక: గంగానగర్‌లో భాజపా ఓబీసీ మోర్చా గోల్నాక అధ్యక్షుడు బొమ్మరాజు ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు పాల్గొని నివాళులర్పించారు. నేతలు రవీందర్‌గౌడ్, కేసరి నర్సింగ్‌యాదవ్, రమేష్, వెంకటస్వామిగౌడ్, రమేష్ పాల్గొన్నారు.



దోమలగూడలో ఎంపీ లక్ష్మణ్, భాజపా శ్రేణులు

గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు



ప్రసంగిస్తున్న జిల్లా అదనపు వైద్యాధికారిణి డా.జయమాలిని

ముషీరాబాద్, న్యూస్‌టుడే: గర్భిణులకు మెరుగైన సేవలు అందించేలా వైద్య సిబ్బంది మరింత కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు వైద్యాధికారిణి, ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ డా.పి.జయమాలిని సూచించారు. గురువారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో అంబర్‌పేట క్లస్టర్ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి డా. జయమాలిని మాట్లాడుతూ... గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేపట్టాలని, ప్రసూతి అనంతరం 42రోజుల పాటు వైద్యపరంగా పరిశీలించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి సేవలందించాలని సూచించారు. రక్తహీనత, హైరిస్క్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా.ఎం.మనోజ్‌రెడ్డి, ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డా.దీప్తి పటేల్, డా.మౌనిక, డా.హరిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యామండల స్థాయి క్రీడల పోటీలు ప్రారంభం



ప్రారంభ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ విద్యా మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. 68వ హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ బి.సునీల్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోనూ రాణించేలా కృషి చేయాలని సూచించారు. శనివారం ఖో ఖో, కబడ్డీ పోటీల ఫైనల్స్ జరుగుతాయని ఎస్‌జీఎఫ్ ముషీరాబాద్ విద్యామండలం కార్యదర్శి శ్రీలత తెలిపారు. డిప్యూటీ ఈవో చిరంజీవి, డిప్యూటీ ఐఓఎస్ జయలక్ష్మి భారతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీదేవి, మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి బాల్‌రాజ్, మోడల్ హైస్కూల్ హెచ్ఎం జ్యోతిశ్రీ పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్లు పెంచాలని వినతి



ఐక్యతను ప్రదర్శిస్తున్న డీఎస్‌డీ నేతలు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు దివ్యాంగుల పింఛన్లను వెంటనే పెంచాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ (డీఎస్‌డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నల్లకుంట రోడ్డులోని డీఎస్‌డీ కార్యాలయంలో బధిరుల అంతర్జాతీయ దినోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. బధిరులకు ఉపాధి, ఉద్యోగ, విద్య, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. డీఎస్‌డీ జాతీయ కో కన్వీనర్ కె.వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డా.కృష్ణ మాలకొండారెడ్డికి పురస్కారం



కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, ఉస్మానియా కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్య నిపుణుడు డా.కృష్ణ మాలకొండారెడ్డిని 'బెస్ట్ కార్డియాలజిస్ట్-2024' అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. గురువారం కుత్బిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 28న సైఫాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆయన రాసిన 50 కి పైగా పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయన్నారు.

చిలకమర్తి లక్ష్మీనరసింహం గొప్ప సంఘ సంస్కర్త



సాహితీవేత్త నరసింహాశర్మకు పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పార్వతీశం, రమణాచారి

గాంధీనగర్: చిలకమర్తి లక్ష్మీనరసింహం గొప్ప రచయిత, సంఘ సంస్కర్త అని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి అన్నారు. గురువారం కిన్నెర ఆర్ట్ థియేటర్స్, త్యాగరాయ గానసభ సంయుక్తాధ్వర్యంలో కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించిన చిలకమర్తి జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త సన్నిధానం నరసింహశర్మకు కిన్నెర-చిలకమర్తి స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. భరతఖండంబు చక్కని పాడియావు హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ పద్యాన్ని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా రాసి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన వెలువరించిన సాహిత్యం నాటి సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసిందన్నారు. వివిధ రంగాల ప్రముఖులు ఓలేటి పార్వతీశం, కిన్నెర రఘురాం, డా.భారతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి: భాజపా



యువకుడికి సభ్యత్వాన్ని అందిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశం కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్నారని భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతం రావు అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి మోదీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. గురువారం బర్కత్‌పురలోని సత్యానగర్ బస్తీలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భాజపా అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్యామ్‌రాజ్, నాయకులు బుచ్చిరెడ్డి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తాం: టీజేఎంయూ



మాట్లాడుతున్న హనుమంతు ముదిరాజ్

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: టీజీఎస్‌ఆర్టీసీ కార్మికుల సమస్యల సాధనకు త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందించి చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర కమిటీ పేర్కొంది. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ), ఐఎన్‌టీయూసీ, ఆర్టీసీ కార్మిక సంఘాల నుంచి టీజేఎంయూ వైదొలిగినట్లు ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు స్పష్టమైన తేదీని వెల్లడించాలని కోరుతూ, గురువారం సుందరయ్య కళానిలయంలో యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గుర్తింపు కార్మిక సంఘాలను అనుమతిస్తామని ప్రకటించినా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. వేతన సవరణ చేపట్టాలని, డీఏలు, ఇతర బకాయిలను సత్వరమే విడుదల చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కన్వీనర్లు డీవీకే రావు, ప్రేమ్‌రాజ్, గోలిరవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైలులో నగలు, నగదు కొట్టేసిన నలుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎస్.ఎం.జావెద్

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడ-మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికుడికి మత్తు మందు కలిపిన బిస్కెట్లను ఇచ్చి నగలు, నగదు కాజేసిన ఘటనలో నలుగురిని కాచిగూడ రైల్వే పోలీసులు, రైల్వే పరిరక్షక దళం సహాయంతో అరెస్టు చేశారు. ఈ నెల 23న కాచిగూడ నుంచి బెంగళూర్‌కు వెళుతున్న కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లా, సురపురకు చెందిన రైతు సిద్దయ్య (49) కు మత్తు బిస్కెట్లను ఇచ్చి 5 తులాల రెండు బంగారు గొలుసులు, 2 తులాల మూడు ఉంగరాలను కాజేసిన విషయం విదితమే. కాచిగూడ స్టేషన్‌లోని నిఘా కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. నాగోల్ జైపురి కాలనీకి చెందిన సురేంద్ర అలియాస్ సోను (38), క్రిష్‌కుమార్ (22), దిలీప్‌వర్మ (19), అంబర్‌పేట రాహత్‌నగర్‌కు చెందిన జాన్ మహమ్మద్ చౌదరి (37)ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 6 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

కచ్చా మోరీ పనులు.. నేటి నుంచి ట్రాఫిక్ మళ్లింపు

రాంనగర్, న్యూస్‌టుడే: ఆజామాబాద్ చౌరస్తా వద్ద కచ్చామోరీ పైప్‌లైన్ పనుల కారణంగా శుక్రవారం నుంచి 15 రోజుల పాటు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం తెలిపారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు వీఎస్టీ చౌరస్తా వద్ద ఎడమ వైపు పంపుతామన్నారు. విద్యానగర్ నుంచి వచ్చే ట్రాఫిక్ స్టీల్ బ్రిడ్జి మీద నుంచి యథావిధిగా వెళ్లవచ్చన్నారు.

మరమ్మతుల్లో జాప్యం.. రాకపోకలకు అవస్థలు



అంబర్‌పేట బతుకమ్మకుంట దారిలో మ్యాన్‌హోల్ పరిస్థితి ఇది. బారికేడ్ ఏర్పాటు చేసి, మరమ్మతులు చేయడంలో జాప్యం చేస్తున్నారు. రద్దీ దారిలో రాకపోకలకు ఇబ్బందితోపాటుగా, రాత్రివేళ ప్రమాదాల ముప్పు పొంచి ఉందని వాహనదారులు వాపోతున్నారు.

మురుగు సమస్యల పరిష్కారానికి కృషి

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్‌లో డ్రైనేజీ లీకేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ గౌసుద్దీన్ తెలిపారు. గురువారం ముషీరాబాద్ ప్రధాన రహదారి రాజాడీలక్స్ చౌరస్తా సమీపంలో లీకేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న నూతన పైప్‌లైన్ల నిర్మాణాన్ని జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. జలమండలి ముషీరాబాద్ సెక్షన్ మేనేజర్ సురేష్, డివిజన్ ఎంఐఎం నేత షరీఫ్‌హేస్సేన్ పాల్గొన్నారు.

రైలుకింద పడి కూలీ ఆత్మహత్య

కాచిగూడ: అప్పుల బాధను భరించలేక కూలీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ చిన్నానాయక్ కథనం ప్రకారం... ముషీరాబాద్‌కు చెందిన ఆర్.రాజ్‌కుమార్ (30)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యం వ్యసనానికి బానిసై రూ. 90 వేల అప్పు చేశాడు. తీసుకున్న డబ్బు చెల్లించాలని అప్పు ఇచ్చిన వాళ్లు గట్టిగా అడుగుతుండటంతో గురువారం విద్యానగర్-జామై ఉస్మానియా స్టేషన్ల మధ్యన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

పేదలకు సేవా సంస్థ వితరణ

ముషీరాబాద్: నర్సమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ముషీరాబాద్ చౌరస్తాలో పేద విద్యార్థులకు రాత పుస్తకాలు, నిరాశ్రయులకు నిత్యావసరాల పంపిణీ, గాంధీ ఆస్పత్రి సమీపంలో అన్నదానం నిర్వహించినట్లు ఛైర్మన్ త్రినాథరావు శర్మ తెలిపారు.

మహంకాళి అమ్మవారి ఆభరణాల పరిశీలన

ముషీరాబాద్: ముషీరాబాద్ మహంకాళి ఆలయంలోని అమ్మవారి ఆభరణాలు, కానుకలు భద్రపరిచిన అల్మరాను గురువారం దేవాదాయ శాఖ అధికారులు తెరిచారు. ఈవోలు జ్యోతి, మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో వాటిని పరిశీలించి.. లెక్కించారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

ముషీరాబాద్: జాంబవినగర్, మోహన్‌నగర్‌లో రూ.4.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్ని కార్పొరేటర్ సుప్రియగౌడ్ గురువారం ప్రారంభించారు. నేతలు నవీన్‌గౌడ్, అనిల్‌కుమార్, వెంకటేష్, చారి, రవీందర్ పాల్గొన్నారు.

ఏళ్లుగా ఎదురుచూపులు.. ఫలించేనా!

కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వ ప్రకటనతో పేదల్లో చిగురిస్తున్న ఆశలు

న్యూస్‌టుడే, బాగ్‌లింగంపల్లి: కొత్త రేషన్ కార్డుల మంజూరుకు అక్టోబరు 2 నుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడం.. విధివిధానాల ఖరారు, డిజిటల్ కార్డుల జారీపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుతో పేదల్లో ఆశలు చిగురించాయి. ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న తమ కల నెరవేరే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు.

సర్కిల్-6 పరిధిలో..

పౌరసరఫరాల శాఖ ఆరో సర్కిల్ సహాయ కార్యాలయ పరిధిలో చిక్కడపల్లి, రాంనగర్, గాంధీనగర్, దోమలగూడ, బర్కత్‌పుర, నారాయణగూడ, హిమాయత్‌నగర్, అడిక్‌మెట్, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట తదితర ప్రాంతాలున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డులు 56,979, అంత్యోదయ అన్నయోజన (35 కిలోల బియ్యం) కార్డులు 1,780, అన్నపూర్ణ 10 కార్డులు (ఒక్కో కార్డుకు ఉచితంగా 10కిలోల బియ్యం) ఉన్నాయి. ★ 2016 నుంచి పిల్లలు, కొత్తగా వివాహం చేసుకున్న మహిళలు 7,191 మంది పాత రేషన్‌కార్డులో పేరు నమోదుకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు ఆ ప్రక్రియలో పురోగతి లేక వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ★ 2021 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వ వెబ్‌సైట్ అందుబాటులో లేదు.



ఆ దరఖాస్తుల సంగతేంటి?

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ప్రజాపాలనలో అర్జీలు స్వీకరించిన సమయంలో రేషన్‌కార్డు కోసం కూడా వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ బల్దియా అధికారులు అర్జీదారుల సమాచారాన్ని తమ కార్యాలయానికి ఇప్పటికీ పంపలేదని ఏఎస్‌ఓ దీప్తి తెలిపారు. చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ (సీఆర్వో) నుంచి 20 దరఖాస్తులు వచ్చాయని, వాటిపై విచారణ చేసి వివరాలు నివేదించినట్లు వివరించారు. ప్రజాపాలనలో అర్జీలు ఇచ్చిన వారు మళ్లీ దరఖాస్తు చేయాలా?... జీహెచ్ఎంసీ వద్ద ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటారా అనే విషయమై స్పష్టత లేదు. కొత్త కార్డుల జారీకి విధివిధానాలపై తమకు ఇప్పటి వరకు ఆదేశాలు అందలేదని ఏఎస్‌ఓ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

అసోం మున్సిపల్ వ్యవస్థపై పరిశీలన

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి కార్పొరేటర్లతో కలిసి అసోం సీఎం హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిశారని గురువారం జీహెచ్ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది. మున్సిపల్ పరిపాలనలో సంస్కరణలు, నగరాభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చ జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ పరిణామాలు, పర్యావరణ అనుకూలతలు, నగర పాలనలో సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగం అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. నగరాల్లో సమగ్ర శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, నీటిపారుదల వంటి అంశాల్లో అసోం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై కార్పొరేటర్లు దృష్టి సారించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్

ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకు చేయూత


విద్యార్థినికి చెక్కును అందిస్తున్న కలెక్టర్ గౌతమ్, ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, న్యూస్‌టుడే: ఎంబీబీఎస్ చదివే నిరుపేద విద్యార్థినికి బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆసరాగా నిలిచింది. చిలుకానగర్ డివిజన్‌కు చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ల కీర్తన కామినేని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతోంది. కళాశాల ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతుండటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన బీవీఆర్ ట్రస్టు తరఫున ఫీజు చెల్లించేందుకు ముందుకొచ్చారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కీర్తనకు రూ.60 వేల చెక్కును అందజేశారు.

వైస్ ఛైర్మన్ దుర్భాషలాడారంటూ వీధి దీపాలు ఆర్పివేత

మేడ్చల్, న్యూస్‌టుడే: మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దుర్భాషలాడారనే ఆక్రోశంతో ఎలక్ట్రీషియన్ మేడ్చల్ పట్టణంలో రెండు గంటల పాటు వీధి దీపాలు ఆర్పివేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక సాయిబాబా గుడి వెనుక వీధి దీపాలు వెలగడం లేదని మంగళవారం రాత్రి వైస్‌ఛైర్మన్ రమేశ్ ఎలక్ట్రీషియన్ రషీద్‌కు ఫోన్ చేసి చెప్పాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రషీద్ వీధి దీపాలు అన్నీ వెలుగుతున్నాయి చూసుకోవాలని దురుసుగా జవాబివ్వటంతో.. అతడిని దుర్భాషలాడాడు. ఆ తర్వాత రమేశ్ కుమారుడు ఎలక్ట్రీషియన్‌కు ఫోన్ చేసి మా నాన్నకు క్షమాపణ చెప్పకపోతే బొక్కలు ఇరగ్గొడతానంటూ తిట్టాడు. దీంతో ఎలక్ట్రీషియన్ ఈ విషయం ఛైర్మన్‌కు చెప్పటమే కాకుండా.. పట్టణం మొత్తం వీధి దీపాలు నిలిపివేశాడు. ఛైర్మన్ దీపికారెడ్డి సముదాయించడంతో తిరిగి వెలిగించారు. దీనిపై రమేశ్‌ను వివరణ కోరగా రాజకీయంగా కక్షసాధింపు చేస్తున్నారనీ.. తన కుమారుడి మాటలు రికార్డు చేసి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గురువారం కమిషనర్ నాగిరెడ్డి ఇద్దరితో మాట్లాడారు.

వైద్యానికి సంప్రదాయ పరిజ్ఞానాన్ని జోడిస్తే సత్ఫలితాలు

మేడ్చల్ రూరల్, న్యూస్‌టుడే: సంప్రదాయ పురాతన వైద్య పరిజ్ఞానాన్ని ఆధునిక వైద్యంతో జోడించి మెరుగైన ఆరోగ్య జీవన విధానానికి బాటలు వేయాలని ప్రముఖ వేద పండితులు ఏబీఎస్ శర్మ సూచించారు. గురువారం ఘన్‌పూర్ మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో ఆయుర్వేదం, ఆధునిక వైద్యంపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలో సంప్రదాయ వైద్య విధాన పరిజ్ఞానంతో పూర్వం ఎన్నో రుగ్మతలను అరికట్టగలిగారని.. ఆ విధానాన్ని అనుసరించి ఆధునిక వైద్యంలో పరిశోధనలు చేసి ఆయా వ్యాధులకు మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. ఏ వ్యాధినైనా తక్కువ వ్యయంతో నయం చేసుకోగలిగేలా వైద్య విధానాలు ఉండాలని.. నేటి యువ వైద్యులు దీనిపై దృష్టి సారించి ముందుకు సాగాలని కోరారు.

ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఎన్నికలు అక్టోబరు 27న


డా. విజయరావు నుంచి ఐఎంఏ ఎన్నికల కమిషన్ ఛైర్మన్‌గా నియామక పత్రం అందుకుంటున్న డా.విజయ్‌చందర్‌రెడ్డి

సుల్తాన్‌బజార్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర కమిటీ ఎన్నికలు అక్టోబరు 27న నిర్వహించనున్నట్లు ఐఎంఏ ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసింది. గురువారం కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల కమిషన్ ఛైర్మన్ గా డా.వి.విజయ్‌చందర్‌రెడ్డి, కన్వీనర్ గా డా. విజయేంద్ర రెడ్డి, సభ్యులుగా డా.ఆర్.సాయికుమార్‌లను నియమించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.విజయ్‌చందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి అక్టోబర్ 10 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 11న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15 వరకు ఉపసంహరణ, 16న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడిస్తామన్నారు. 27న రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అనంతరం అదే రోజు రాత్రి ఫలితాలు వెల్లడిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 76 శాఖలకు సంబంధించి సుమారు 20,000 మంది సభ్యులు పోలింగ్‌లో పాల్గొంటారన్నారు. ఐఎంఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఎంబీలో ఓపెన్‌డే సందడి


పరిశోధనల గురించి ఆసక్తిగా వింటున్న విద్యార్థులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: విద్యార్థుల్లో పరిశోధనల మీద ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో సీఎస్ఐఆర్, సీసీఎంబీ ఆధ్వర్యంలో ఓపెన్‌డేను నిర్వహించారు. గురువారం హబ్సిగూడలోని సీసీఎంబీలో నిర్వహించిన ఓపెన్‌డే సందర్భంగా శాస్త్రవేత్తలు చేసే పరిశోధనల గురించి తెలుసుకోవటానికి విద్యార్థులు ఆసక్తి చూపారు. సాధారణంగా విద్యార్థులు తరగతి గదుల్లోనే పాఠాలు వింటారు. పలు పరిశోధనల గురించి పుస్తకాల్లో తెలుసుకుంటారు. జీవ పరిణామ క్రమం ఎలా జరుగుతుందనే విషయాన్ని విద్యార్థులకు చార్ట్ రూపంలో విద్యార్థులకు వివరించారు. మనుషుల్లో వచ్చే వ్యాధులకు ఎలుకలపై ఎలా ప్రయోగాలు చేస్తారో తెలిపారు. బ్యాక్టీరియా, వైరస్‌లు గుర్తించి వాటి వల్ల వచ్చే వ్యాధుల నివారణకు ఏం చేయాలో ప్రయోగపూర్వకంగా వివరించటంతో విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. 36కు పైగా ల్యాబ్‌ల్లో చేపట్టే సూక్ష్మపరిశోధనల గురించి చెప్పారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రాల పరిశోధనల గురించి పిల్లలకు వివరించారు.

పరిశోధన తీరుపై విద్యార్థుల ఆసక్తి



ఓపెన్‌డేకు ఏడు వేలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. సైంటిఫిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు ఎలా జరుగుతాయో ప్రత్యేకంగా వివరించారు. ఏటా సెప్టెంబరు 26న ఓపెన్‌డే నిర్వహిస్తున్నాం. ఏయే రంగాల్లో ఎలాంటి పరిశోధనలు చేస్తామనేది పిల్లలకు పరిశోధకులు చెప్పారు. అరుదుగా వచ్చే వ్యాధులను ఎలా ఎదుర్కోవాలో ప్రయోగపూర్వకంగా చూపారు.

– విష్ణుప్రియ, చీఫ్‌సైంటిస్ట్, సీసీఎంబీ

రాష్ట్రపతి పర్యటనలో భద్రతపై సమీక్ష


పోలీసులకు సూచనలిస్తున్న ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ రామకృష్ణ

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్‌లో ఈనెల 28న నిర్వహించే స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నందున భద్రత ఏర్పాట్లపై ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ రామకృష్ణ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించి తగు సూచనలు, సలహాలను అందించారు. నల్సార్‌లో రాష్ట్రపతి సభాప్రాంగణం, రహదారులు, నిరంతర విద్యుత్తు సరఫరా, రెడ్‌కార్పెట్లు, ఆరోగ్య సేవలు, అంబులెన్స్ సౌకర్యం, తాత్కాలిక శౌచాలయాల ఏర్పాట్లు, ఆహ్వానితులకు ప్రవేశ పాసులపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, నల్సార్ ఉపకులపతి ఆచార్య శ్రీకృష్ణదేవరావు, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, తూంకుంట పురపాలిక సంఘం కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, రాములు, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌జీఆర్ఐ వ్యవస్థాపక దినోత్సవం


నమూనాలను వీక్షిస్తున్న విద్యార్థులు

హబ్సిగూడ, న్యూస్‌టుడే: హబ్సిగూడలోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్‌జీఆర్ఐ)లో 83వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జీఆర్ఐ చేసిన ప్రయోగాల నమూనాలను విద్యార్థులు వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. వీటిలో భూ అంతర్భాగం, నీరు, ఖనిజాలు, హైడ్రోకార్బన్‌ల వంటి సహజ వనరుల అన్వేషణ, రాక్ మ్యూజియం, భూకంప ప్రమాదాల వంటి నమూనాలను ఏర్పాటుచేసి యువ శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. ఆసక్తిగా వీక్షించిన విద్యార్థులు సందేహాలను నివృతి చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి సుమారు 12 వేల మంది విద్యార్థులు వీటిని వీక్షించారు.

ప్రయాణికుల నెత్తిన ప్రమాదం



కీసర ప్రధాన చౌరస్తాలోని బస్టాపు పైన విద్యుత్తు తీగలు చెట్టు కొమ్మలను తాకుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. గతంలో ఈదురు గాలికి చెట్టు కొమ్మల వల్ల విద్యుత్తు తీగలు పైనున్న షెల్టరుకు తగిలాయి. దీంతో బస్టాపులో కూర్చున్న ప్రయాణికుడు విద్యుతాఘాతానికి గురై కాస్తలో ప్రాణాలతో బయటపడ్డాడు. మళ్లీ ప్రమాదం చోటుచేసుకోక ముందే షెడ్డును తాకేలా ఉన్న విద్యుత్తు తీగలు, చెట్టు కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కీసర

ఫార్మసిస్టుల పాత్ర కీలకం

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి ఫార్మసి కళాశాలలో గురువారం ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.రమాకాంత్‌రెడ్డి ఫార్మసీ విద్య గురించి, సమాజంలో ఫార్మసిస్టు పాత్రపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.శ్రావణ్‌కుమార్, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ జానకిరాములు, కె.శివకేశవరెడ్డి, హెడ్‌వోడీలు పాల్గొన్నారు.

● ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఫార్మసీ డీన్ డా.వసుధబక్షి, డా.కిరణ్, డా.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ పాఠశాలలో వసతుల పరిశీలన


కొలతలు తీసుకుంటున్న అధికారులు

ఉప్పల్, న్యూస్‌టుడే: చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించేందుకు రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ అధికారులు గురువారం పాఠశాలకు వచ్చారు. 'సార్లు లేరు.. చదువులు సాగేదెలా?' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించిన విషయం తెలిసిందే. బుధవారం ఎమ్మెల్యే పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డిని కలిశారు. చిలుకానగర్ పాఠశాలలో ఉపాధ్యాయుల, తరగతి గదుల కొరత, తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం తరగతి గదులు నిర్మాణానికి, ఇతర వసతులను కల్పించేందుకు డీఈ బుగ్గయ్య పాఠశాలకు వచ్చారు. పలు కొలతలు తీసుకున్నారు. అక్కడి సమస్యలను స్థానిక నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, కొండల్‌రెడ్డి, అంజిరెడ్డి అధికారులకు వివరించారు.

వైద్య వ్యర్థాల నిర్మూలనపై అవగాహన


జడ్పీ పాఠశాల విద్యార్థులకు వివరిస్తున్న ఫార్మసీ అధ్యాపకులు, విద్యార్థులు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించేలా ట్రాన్స్‌లేషనల్ ఫార్మాస్యూటిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ (టీపీఆర్ఎల్)- బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఫార్మసీ విభాగానికి చెందిన పనేనియా బృందం సంయుక్త ఆధ్వర్యంలో రెస్పాన్సిబుల్ మెడిసిన్ డిస్పోజల్ ప్రోగ్రామ్ (ఆర్ఎండీపీ)కు శ్రీకారం చుట్టింది. గడువు ముగిసిన మందుల వైద్య రంగంలో వ్యర్థాలను సరైన పద్ధతిలో పారవేయటం.. ప్రజారోగ్యం, పర్యావరణంపై వాటి తీవ్ర ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రపంచ ఔషధ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని సీఆర్‌పీఎఫ్ రంగారెడ్డి గ్రూప్ సెంటర్‌లోని పబ్లిక్ స్కూల్, తూంకుంట జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులు-విద్యార్థులతో ఆర్ఎండీపీ బృందం సభ్యులు గడువు తీరిన మందులు, వాటిని బాధ్యతాయుతంగా డిస్పోజ్ చేయటంపై అవగాహన కల్పించారు. బిట్స్ ఫార్మసీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ నిర్మల్, ఇతర ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాచారం, హబ్సిగూడ, మేడ్చల్, న్యూస్‌టుడే:

? హబ్సిగూడ నాగేంద్రనగర్ కాలనీ నుంచి భారత్ పెట్రోల్ బంకుకు వెళ్లే ప్రధాన రహదారిపై చెత్త, వ్యర్థాలు పారబోయడంతో గుట్టలుగా పేరుకుపోయాయి. వారం రోజులుగా తొలగించక దుర్గంధం వెదజల్లుతోంది. – శివశంకర్, హబ్సిగూడ

✓ సిబ్బందిని పంపించి పరిసరాలను శుభ్రం చేయిస్తాం. – సుదర్శన్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు, కాప్రా

? హబ్సిగూడలోని జెన్‌ప్యాక్ ఎదురుగా తాగునీరు రెండు నెలల నుంచి వృథాగా పోతోంది. – వీరభద్రరావు, హబ్సిగూడ

✓ 600 ఎంఎం డయా పైపు ఏర్పాటుకు ప్రతిపాదనను పంపించాం. ఉన్నతాధికారుల అనుమతి రాగానే పనులను ప్రారంభిస్తాం. – రజనీకాంత్‌రెడ్డి, జలమండలి అధికారి, హబ్సిగూడ

? మైసమ్మగూడ శ్మశానవాటికలో చెత్తను పారబోస్తున్నారు. డంపింగ్‌యార్డులా మారుతోంది. – రమేశ్, మైసమ్మగూడ

✓ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – స్వామినాయక్, కమిషనర్, గుండ్లపోచంపల్లి

ప్రైవేటు సంస్థల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

ఏఎస్ రావునగర్: ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఈసీఐఎల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి వారికి చేయూత అందించాలని కోరారు. మేడ్చల్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, సహదేవ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యదర్శిగా ఊర్మిళ



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్-బీ శాఖ సీపీఎం కార్యదర్శిగా కె.ఊర్మిళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఉప్పల్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి జె.వెంకన్న అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఊర్మిళ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శాఖ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్టు చెప్పారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి


సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులను చేస్తూ.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీలో కార్పొరేటర్ రజితారెడ్డి విస్తృతంగా పర్యటించారు. కాలనీవాసులను అడిగి పలు సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు పరమేశ్వర్‌రెడ్డి, జలమండలి మేనేజర్ రవీందర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులను నియంత్రిద్దాం

మేడ్చల్, న్యూస్‌టుడే: వాతావరణంలో జరుగుతున్న మార్పులను నియంత్రించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని సీఎమ్మార్ కళాశాల డైరెక్టర్ జంగారెడ్డి సూచించారు. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కండ్లకోయ సీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాల హిందూస్థాన్ స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు కండ్లకోయ మండల పరిషత్ పాఠశాల, మేడ్చల్ సదాశివ పాఠశాలలో మానవ తప్పిదాలతో జరుగుతున్న వాతావరణ మార్పులపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మధుసూదన్‌రావు, కోఆర్డినేటర్ ప్రవీణ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు సేవలు మనందరి బాధ్యత

నాచారం, న్యూస్‌టుడే: వయోవృద్ధులకు కంటిరెప్పలా సేవ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మేడ్చల్ జిల్లా సంక్షేమశాఖ అధికారి ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం నాచారం పారిశ్రామికవాడలోని సాధన దివ్యాంగులు, వృద్ధాశ్రమంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో కృష్ణారెడ్డి పాల్గొని పెద్దలను సత్కరించారు. దాండియా, చెస్, క్యారమ్స్ పోటీల్లో వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. సీడీపీవో స్వాతి, ఆశ్రమం డైరెక్టర్ సురేఖారెడ్డి, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ చాటే వైజ్ఞానిక ప్రదర్శనలు

మేడ్చల్ రూరల్: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రతిభను మెరుగుపరుస్తాయని అత్వెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్యాలరావు అన్నారు. గురువారం పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక మార్చాలని వినతి

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటకు మార్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతలయాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం విద్యుత్తు ఏడీఈ స్వప్నను కలిసి వినతి పత్రం అందజేశారు.

దసరా శరన్నవరాత్రి మండపానికి కర్రపూజ

కీసర, న్యూస్‌టుడే: వచ్చే నెల 3 నుంచి ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం కీసరలో అమ్మవారి మండపం ఏర్పాటుకు కర్రపూజ చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు బి.రమేష్‌గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనుమతి లేని మెడికల్ దుకాణం సీజ్

జవహర్ నగర్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించిన మందుల దుకాణాన్ని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సీజ్ చేశారు. జవహర్‌నగర్ మల్కారంలో శ్రీ విఘ్నేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించారు. గురువారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శివ తేజ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి దుకాణాన్ని సీజ్ చేశారు.

ఐఎఫ్‌టీయూ నాయకుడికి నివాళి

కీసర, న్యూస్‌టుడే: ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తర్‌పాష వర్ధంతి సందర్భంగా గురువారం కీసరలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. పలువురు నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొని ఒకరి దుర్మరణం

కీసర, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం చీర్యాల చౌరస్తాలో జరిగిందని కీసర సీఐ వెంకటయ్య చెప్పారు. నాగారానికి చెందిన ముగ్గురు స్నేహితులు రామాయన్ దాస్(31), రామ్‌కుమార్, రూపేష్ చీర్యాలలోని చెరువులో చేపలు పట్టేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. చీర్యాల చౌరస్తాలోని జగన్మోహన్‌రెడ్డి గార్డెన్ మూల మలుపు వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు మధ్యలోని డివైడర్‌ను ఢీకొట్టారు. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న రామాయన్ దాస్ ఎగిరి డివైడర్ అవతల పడ్డాడు. అప్పుడే కీసర నుంచి ఈసీఐఎల్‌కు వెళుతున్న లారీ వెనకాల చక్రాలు అతడి పైనుంచి వెళ్లాయి. తీవ్రంగా గాయపడిన దాస్‌ను 108 వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న ఇద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కీసర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పగిలిన గుడ్డుపై పోస్టు వైరల్

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జవహర్‌నగర్‌లోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో ఓ కోడిగుడ్డు పగిలిపోయిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. గురువారం ఓ చిన్నారి తల్లి ఎనిమిది గుడ్లను అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇంటికి తీసుకెళ్లారు. వాటిలో ఓ గుడ్డు కొద్దిమేర పగిలిపోయి ఉండటంతో అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చి మరో గుడ్డును తీసుకెళ్లారు. అప్పటికే కుటుంబ సభ్యుల్లో ఒకరు పాడైన గుడ్లను పంపిణీ చేశారంటూ తెలిసినవారికి పంపడంతో దాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. అంగన్‌వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు పాడైన గుడ్డు పక్కన పెట్టేసినా.. అనుకోకుండా బాధితులకు ఇచ్చిన వాటిలో వెళ్లిందని గుర్తించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సీడీపీఓ స్వాతి చెప్పారు. కొద్దిసేపటికే అసంపూర్తి సమాచారం అంటూ ఆ పోస్టును తొలగించారు.

గుండ్లపోచంపల్లి నారాయణ, సుమారు చెరువుల పరిశీలన

మేడ్చల్, న్యూస్‌టుడే: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో హైడ్రా అధికారులు గురువారం మధ్యాహ్నం పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో నారాయణ, సుమారు చెరువులను పరిశీలించారు. హైడ్రా అధికారులతో పాటు మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కబ్జాలు, అక్రమ కట్టడాల వివరాలను పంపించాలని సూచించారు.

చినుకు పడితే యాతనే



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ బైపాస్ రోడ్డు నుంచి నారాయణ గార్డెన్‌కు వెళ్లే ప్రధాన రహదారి అది. చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్డంతా బురదమయం అవుతోంది. ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు చేరి గుంత ఏదో, రోడ్డు ఏదో తెలియని దుస్థితి నెలకొంది. వర్షాకాలం కావడంతో రాత్రివేళ రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారు. – న్యూస్‌టుడే, ఘట్‌కేసర్

30 ఏళ్లయినా.. మట్టి రోడ్డే గతి



పీఎంసీ పర్వతాపూర్‌లోని సత్యనారాయణపురం కాలనీ ఏర్పడి 30 ఏళ్లయింది. దశాబ్దాలు గడుస్తున్నా.. కనీసం బీటీ, సీసీ రోడ్లు నిర్మించలేదు. మట్టి రోడ్లపైనే రాకపోకలు సాగిస్తూ నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు దృష్టి సారించి కాలనీలోని రోడ్లను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పీర్జాదిగూడ (బోడుప్పల్)

తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ


రామంతాపూర్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్, ఏఎస్ రావునగర్, జవహర్‌నగర్, బోడుప్పల్, హబ్సిగూడ, కీసర, న్యూస్‌టుడే: భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డిలు కొనియాడారు. గురువారం తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలునిర్వహించారు. జవహర్‌నగర్‌లోని శ్రీలక్ష్మీనరసింహకాలనీ, అంబేడ్కర్‌నగర్, బీజేఆర్‌నగర్ కాలనీల్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామంతాపూర్‌లోని దోబిఘాట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ బాధ్యుడు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని నివాళి అర్పించారు.


ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి


మేడ్చల్‌లో..

కూ.. చుక్‌చుక్.. పనులు చకచక

మల్టీలెవెల్ పార్కింగ్ నిర్మాణం



ఎన్ఎస్‌జీ -1 గ్రేడ్‌లో స్టేషన్..

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు 2025 నవంబర్ మొదటివారానికి కల్లా పూర్తికానున్నాయి. రూ.700కోట్లతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టగా రెండు దశల్లో పనులను విభజించి ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. మూడు షిఫ్టుల్లో పనులు చేయిస్తున్నారు. పూర్తిస్థాయిలో స్టేషన్ అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు తరహా సేవలు అందనున్నాయి.



ఎస్కలేటర్లు ఇలా..

సంవత్సరానికి రూ.2 కోట్ల ప్రయాణికులతో, రూ.500 కోట్ల ఆదాయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎన్ఎస్‌జీ గ్రేడ్ - 1 (నాన్ సబర్బన్ గ్రేడ్ - 1) స్టేషన్ జాబితాలో ఉంది. రోజూ 180 రైళ్ల రాకపోకలు, సగటున 1.5లక్షల మంది ప్రయాణిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో స్టేషన్‌ను ఆధునికీకరించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది.

ప్రణాళిక ఇదీ..

- ఆధునాతన హంగులతో ఉత్తరం, దక్షిణం వైపు జీ+3 భవనాల నిర్మాణం. 7.5 మీటర్ల వెడల్పుతో రెండు వాక్‌వేలు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా రెండు ట్రావెలేటర్ల ఏర్పాటు.
- రెండో అంతస్తులో ప్రయాణికులకు వసతులు, రిటైల్ వ్యాపారాలు, కెఫెటేరియాలు, వినోద సదుపాయాలు.
- ఉత్తరం వైపు బహుళ అంతస్తుల పార్కింగ్, దక్షిణం వైపు అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం
- 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్ల నిర్మాణం
- ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ట్రావెలేటర్లు, స్కైవాక్.
- ఉత్తరం, దక్షిణం వైపున మెట్రోస్టేషన్లకు కలుపుతూ వాక్‌వే, స్కైవే.
- ప్రయాణికులకు ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పికప్, డ్రాప్ పాయింట్ల ఏర్పాట్లు.
- 5000 కిలోవాట్ల సోలార్ పవర్ ప్లాంట్.

పనుల పురోగతి ఇలా..

- దక్షిణంవైపు బేస్‌మెంట్ పనులు 80శాతం జరిగాయి. గ్రౌండ్‌ఫ్లోర్ లెవెల్ రోడ్డు, డ్రైన్లు, విద్యుత్, సివిల్‌పైప్‌లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయి.
- పీఆర్ఎస్ కార్యాలయం వద్ద 1.5 లక్షల లీటర్ల అండర్‌గ్రౌండ్ ట్యాంక్, ట్రైన్ లైటింగ్ ఏరియా వద్ద 2లక్షల లీటర్ల, డగ్ స్యాండ్ కెస్సెల్ వద్ద 6లక్షల లీటర్ల అండర్ గ్రౌండ్‌ట్యాంక్ పనులు చివరి దశలో ఉన్నాయి.
- పదో ప్లాట్‌ఫామ్ పనులు తుది మెరుగులు దిద్దుతున్నారు.
- ఎయిర్‌కాన్‌కోర్స్, ట్రావెలేటర్, సీవోపీ ఫౌండేషన్ పనులు పురోగతిలో ఉన్నాయి.
- బేస్‌మెంట్-2లో 200 కార్లు నిలిపేలా పార్కింగ్ పనులు పునాదిదశలో ఉండగా, గ్రౌండ్‌ఫ్లోర్ పనులు 15శాతం పూర్తయ్యాయి.
- ఆరంతస్తుల మల్టీలెవల్ కార్ పార్కింగ్, ఎఫ్‌వోబీల పనులు పురోగతిలో ఉన్నాయి.

ఆ బెదిరింపు కాల్స్ నమ్మొద్దు

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఫెడెక్స్‌లో మీ పేరిట ఉన్న పార్శిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయని, మీపై కఠినచర్యలు తీసుకుంటామంటూ కొందరికి మాదకద్రవ్యాలతో కూడిన మీ పార్శిల్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులకు చిక్కిందని అరెస్టు తప్పదని, బయటపడాలంటే మేం అడిగినంత డబ్బులు పంపించాలని సైబర్ మోసగాళ్లు భయాందోళనకు గురిచేసి డబ్బులు కాజేస్తున్న ఘటనలు జరుగుతున్నాయి. అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ పోలీసు అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఉన్నప్పుడే.. ఫెడెక్స్ సిబ్బంది, కస్టమ్స్, పోలీసు అధికారుల పేరిట నకిలీ సందేశాలు పంపిస్తారు. మీకు వచ్చిన పార్శిల్‌లో మాదక ద్రవ్యాలు, నకిలీ పాస్‌పోర్టులు వంటివి ఉన్నాయంటూ.. తమ డిమాండ్లను ఒప్పుకోకపోతే అరెస్టు చేస్తామంటారు. ఆ విషయం తెలియనివారు భయభ్రాంతులకు గురవుతారు. ఈ క్రమంలో వంచకులు బాధితులను మరింత భయపెట్టి.. విషయాన్ని సన్నిహితులు, బంధువులకు చెప్పకూడదని, ఇదంతా దర్యాప్తులో భాగమని లొంగదీసుకుంటారు. ఇలాంటి వాటిపై cybercrime.gov.inలో, భారత సైబర్ క్రైమ్ సహాయ కేంద్రం చరవాణి నం. 1930లో ఫిర్యాదు చేయవచ్చు.

బాలికను తల్లిని చేసిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు

రాజేంద్రనగర్: బాలికను తల్లిని చేసిన ఓ వ్యక్తికి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ రాజేంద్రనగర్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ఆంజనేయులు గురువారం తీర్పు వెల్లడించారు. ప్రత్యేక ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం. . నేపాల్‌కు చెందిన కుటుంబం 20ఏళ్ల క్రితం భారత్‌కు వచ్చింది. ఆ కుటుంబంలో వినోద్‌కుమార్(28) దిల్లీలో ఉంటూ చెఫ్‌గా పనిచేసేవాడు. 2018లో హైదరాబాద్‌కు వచ్చి లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్పలో భార్యతో కలిసి ఉంటున్నాడు. పక్కనే ఉండే కుటుంబానికి చెందిన బాలిక(15)తో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఇది భార్యకు తెలియడంతో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. 2021 ఆగస్టు 9న ఆమెను నల్గొండ జిల్లా ఆలియాకు తీసుకెళ్లి గదిలో బంధించి పలుమార్లు అత్యాచారం చేశాడు. బాలిక కనిపించక పోవడంతో ఆమె తల్లిదండ్రులు అదేరోజు రాత్రి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రెండురోజుల్లో వారిని గుర్తించి తీసుకొచ్చారు. బాలికకు వైద్య పరీక్షలు చేయగా 5నెలల గర్భిణిగా తేలింది. పోలీసులు వినోద్ కుమార్‌పై అత్యాచారం, కిడ్నాప్ కేసు పెట్టి రిమాండ్‌కు తరలించారు. బాలిక ఓ బాలుడికి జన్మనిచ్చింది. ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి ఆంజనేయులు నిందితుడికి 20ఏళ్ల జైలు, రూ.80 వేల జరిమానా విధించారు. బాలికకు రూ. 7లక్షల నష్టపరిహారాన్ని కోర్టు ప్రకటించింది.

తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై స్పందించిన ఒవైసీ

అబిడ్స్: తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వు కలిసి ఉంటే నిజంగా అది తప్పేనని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. హిందూ దేవాలయాలకు హిందువులనే ఛైర్మన్లుగా నియమిస్తున్న ప్రభుత్వాలు వక్ఫ్ ఆస్తుల విషయంలో ఎందుకు కలుగజేసుకుంటున్నాయని ప్రశ్నించారు. వక్ఫ్ ఆస్తులపై కన్నేసిన కేంద్రంలోని భాజపా సర్కారు ముస్లిం ధర్మంలో భాగమైన వక్ఫ్ ఆస్తులను లాక్కునేందుకు కుట్ర పన్నుతోందన్నారు.

'ప్రపంచ టెలికాం' సదస్సుకు భారత్ ఆతిథ్యం



అతుల్ సిన్హా

ఈనాడు, హైదరాబాద్, గచ్చిబౌలి, న్యూస్‌టుడే: ప్రపంచ టెలికాం రంగం సుస్థిరాభివృద్ధి సదస్సుకు తొలిసారిగా భారత్ ఆతిథ్యమివ్వనుంది. అక్టోబరు 14 నుంచి 24వరకూ దిల్లీలో జరుగనుంది. సన్నాహక వివరాలను టెలికాం శాఖ అధికారులు దిల్లీ, బెంగళూరు, హైదరాబాద్‌ల నుంచి గురువారం ఏకకాలంలో వెల్లడించారు. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌లో టెలికాంశాఖ ప్రత్యేక సంచాలకులు ప్రశాంత్ పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్(ఐటీ) అతుల్ సిన్హా, సాంకేతిక విభాగం డైరెక్టర్ జనరల్ ఆనంద్ కుమార్‌లు సదస్సు ప్రత్యేకతలను మీడియాకు తెలిపారు. సదస్సులో 193 దేశాల ప్రతినిధులతో పాటు 50 టెలికాం సంస్థల ప్రతినిధులు, 3వేల మంది పాల్గొంటున్నారని అతుల్ సిన్హా పేర్కొన్నారు. అక్టోబర్ 15న ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారత్ మండపంలో సదస్సును ప్రారంభించనున్నారని తెలిపారు. అందుబాటులోకి వచ్చిన 5జీ సేవలు, భవిష్యత్తులో రానున్న 6జీ సేవలపై కీలక చర్చలుంటాయని వివరించారు.

స్పెక్ట్రమ్ వినియోగం.. ఒక సాంకేతికత.. ఇంటర్నెట్ ప్రాచుర్యం పెరుగుతున్న కొద్దీ టెలికాం ఆపరేటర్లపై ఒత్తిడి పెరుగుతోందని, దీన్ని అధిగమించేందుకు స్పెక్ట్రమ్ వినియోగాన్ని పెంచేందుకు ఎలాంటి పరిశోధనలు చేయాలన్న అంశాలపై సదస్సులో చర్చించనున్నారని అతుల్ సిన్హా తెలిపారు. ఈ సన్నాహక సమావేశాలను '5జీ-6జీ హాకథాన్-2024'గా వ్యవహరిస్తున్నామని వివరించారు.

ఆత్మహత్య చేసుకుంటున్నా..

భార్యకు వీడియో పంపి వ్యక్తి అదృశ్యం



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: స్నేహితులు మోసం చేశారని, ఆత్మహత్య చేసుకుంటున్నానని భార్యకు వీడియోపంపి ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గోకుల్‌ప్లాట్స్ వెంకటరమణకాలనీకి చెందిన డి.రాజేష్(32) ఈనెల 25న ఉదయం స్థలం విషయంలో స్నేహితులను కలవాలని వెళ్లాడు. రాత్రయినా రాకపోవడంతో భార్య ఫోన్ చేయగా మద్యం మత్తులో మాట్లాడాడు. మరోసారి ఫోన్ చేస్తే వీడియో పంపానని చెప్పి కట్‌చేశాడు. ఇద్దరు స్నేహితులు మోసంచేశారని, ఆత్మహత్య చేసుకుంటున్నానని అందులో ఉంది. మరోసారి ఫోన్ చేయగా గుర్తు తెలియని వ్యక్తి లిఫ్ట్ చేసి ప్రగతినగర్ చెరువువద్ద రోడ్డుపై పడి ఉందన్నాడు. ఆమె అక్కడికి చేరుకొని ఫోన్ స్వాధీనం చేసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గురువారం చెరువు సహా పలుచోట్ల గాలించినా ఆచూకీ దొరకలేదు. రాజేష్‌కు అప్పులుండటం.. తన ప్లాటును స్నేహితుడు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటివి జరిగినట్లు విచారణలో తేలింది. కేసు నమోదుచేశారు.

ఏడాదిలోగా స్పాంజ్ ఐరన్ యూనిట్లు తరలించాలి

● ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కోడిచర్ల, తీగాపూర్, గుండ్లపట్లపల్లి, రంగారెడ్డిగూడ అప్పాజీపల్లి తాండా గ్రామాల పరిసరాల్లో మానవ నివాసాలకు కిలోమీటరు పరిధి లోపల ఉన్న స్పాంజ్ ఐరన్ యూనిట్‌లను ఏడాదిలోగా తరలించాలంటూ ప్రభుత్వానికి ఇటీవల హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యూనిట్లను తరలించిన తరువాత నివేదికను హైకోర్టు జ్యుడిషియల్ రిజిస్ట్రార్‌కు సమర్పించాలని ఆదేశించింది. అక్కడ నడుస్తున్న మిగిలిన యూనిట్‌లు పర్యావరణ చట్టాలకనుగుణంగా నడుస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి రెండు నెలల్లో హైకోర్టు జ్యుడిషియల్ రిజిస్ట్రార్‌కు నివేదిక అందజేయాలని ఆదేశించింది. పంట నష్టాలకు పరిహారంగా పరిశ్రమలు డిపాజిట్ చేసిన సొమ్మును రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా స్పాంజ్ ఐరన్ పరిశ్రమలతో పంట నష్టపోయిన రైతులున్నట్లయితే చట్టప్రకారం వారిని గుర్తించి పరిహారం అందజేయాలని ఆదేశిస్తూ 19 ఏళ్ల పిటిషన్‌పై విచారణను ముగించింది. ఆయా గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో స్పాంజ్ ఐరన్ పారిశ్రామిక యూనిట్లు నిర్వహిస్తుండటాన్ని సవాలు చేస్తూ 2005లో షాద్‌నగర్‌కు చెందిన టి.వీరేందర్‌రెడ్డి మరో 8 మంది ప్రజాప్రయోజన పిటిషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ పరిశ్రమల కాలుష్యం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కాలుష్య నివారణకు పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిపై హైకోర్టు ఆదేశాల మేరకు.. పరిశీలన జరిపి పీసీబీ నివేదికను సమర్పించింది. పరిశీలించిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.

వైద్యుడి నిర్లక్ష్యం వైద్య విద్యార్థి ప్రాణం తీసింది



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం. . వైద్య విద్యార్థి ప్రాణాన్ని బలితీసుకుంది. కడుపునొప్పితో ఆసుపత్రిలో చేర్పించిన కొడుకు శవంగా తిరిగిరావడం ఆ కుటుంబాన్ని కడుపు కోతకు గురిచేసింది. మృతుడి తల్లి రోదన అక్కడున్నవారిని కంటతడి పెట్టించింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఏరూరుకుచెందిన రవి, ప్రశాంతి దంపతులు 25ఏళ్ల క్రితం నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు **పి.వరుణ్‌తేజ్**(23), కూతురు. వరుణ్‌తేజ్ కామినేని వైద్య కళాశాలలో మెడిసిన్ మూడో ఏడాది చదువుతున్నాడు. ఈ నెల 24న కడుపునొప్పి రావడంతో కేపీహెచ్‌బీ రోడ్డు నం-1లోని హోలిస్టిక్ ఆసుపత్రిలో చేర్పించారు. అపెండిక్స్ కావడంతో శస్త్రచికిత్స చేయాలని వైద్యులుచెప్పగా తల్లిదండ్రులు అంగీకరించారు. 25న శస్త్ర చికిత్స జరిగిందని వైద్యులు చెప్పగా కొడుకును చూసేందుకు వెళ్లిన తల్లిదండ్రులకు ఆసుపత్రి వర్గాలు అంగీకారం ఇవ్వలేదు. గురువారం ఉదయం నుంచి అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తుండడంతో తల్లిదండ్రులు అనుమానంతో వైద్యులను నిలదీయగా వరుణ్‌తేజ్ ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పడంతో కన్నీరుమున్నీరయ్యారు. బంధువులు, తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులువచ్చి పరిస్థితిని సమీక్షించారు. వరుణ్‌తేజ్‌కు శస్త్రచికిత్స చేస్తుండగా రక్త ప్రసారం జరిగే నరం తెగింది, తర్వాత పలురకాల వైద్యసంబంధ ఇబ్బందులు తలెత్తడంతో చనిపోయాడని హోలిస్టిక్ ఆసుపత్రి సీఈవో సుబ్బారావు చెప్పాడు.

వంతెనపై బాంబు పెట్టానని బెదిరింపు.. యువకుడి అరెస్ట్

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఫ్లైఓవర్ పై బాంబు పెట్టాం.. కొద్దిసేపట్లో పేలిపోతుందంటూ ఫోన్‌చేసి బెదిరించిన యువకుడిని లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టుచేశారు. లంగర్‌హౌస్‌లోని బాగ్దాద్‌కాలనీకి చెందిన అబ్దుల్ ఇమ్రాన్(30) భార్యతో గొడవపడ్డాడు. ఇంట్లోంచి బయటికివచ్చి మద్యం తాగాడు. మత్తులో లంగర్‌హౌస్ పోలీసులకు ఫోన్‌చేసి ఇక్కడి వంతెనపై బాంబు పెట్టినట్టు బెదిరించాడు. వెంటనే వారు ఫ్లైఓవర్‌కు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అక్కడేమీ లభించలేదు. ఇమ్రాన్‌ను అరెస్టు చేశారు.

బైక్‌పై రొమాన్స్ చేసిన ప్రేమజంట.. కేరాఫ్ కోల్‌కతా

పహాడీషరీఫ్: శ్రీశైలం రహదారిలో బైకుపై రెచ్చిపోతూ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసిన జంటను బాలాపూర్ పోలీసులు గుర్తించి గురువారం ఠాణాకు రప్పించారు. కోల్‌కతాకు చెందిన వాసిఫ్‌అర్షిద్, అన్నపూర్ణ శర్మలు.. నగరంలోని గచ్చిబౌలిలో నివాసముంటూ ఐటీ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. ఇబ్రహీంపట్నంలో తోటి ఉద్యోగి విందుకు వెళుతూ ఈ జంట ఇలా పహాడీషరీఫ్ మార్గంలో బైక్‌పై రొమాన్స్ చేశారని పోలీసుల విచారణలో తేలింది. వీరిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

అర్ధరాత్రి పోటెత్తిన వరద





మంత్రాలచెరువు నుంచి కిలోమీటరున్నర దూరంలోని చందనచెరువు వరకు ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైను బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పొంగింది. ఉవ్వెత్తున వరద.. తెల్లవారేసరికి మీర్‌పేట కార్పొరేషన్‌లోని మిథిలానగర్, సత్యసాయినగర్ కాలనీలను ముంచేసింది. 150 ఇళ్లలో సామాన్లు నీట మునిగాయని స్థానికులు వాపోయారు. ఈ కాలనీలను గురువారం సాయంత్రం హైడ్రా అధికారులు సందర్శించారు. ఆక్రమణల వివరాలు కోరినట్లు డీఈఈ వెంకన్న తెలిపారు. -న్యూస్‌టుడే, మీర్‌పేట

గోల్డ్‌ఫిష్ అబోడ్ సంస్థ ఎండీ అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: గోల్డ్‌ఫిష్ అబోడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ వేగె చంద్రశేఖర్‌ను సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జెస్టా విల్లా సొసైటీ జీపీఏగా వ్యవహరిస్తూ విల్లాలను ఒకరి కంటే ఎక్కువ మందికి రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు రూ.6.81 కోట్ల నిధులు పక్కదారి పట్టించిన కేసులో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై గతంలో 11 కేసులున్నాయి. నార్సింగి పోలీసులు గతంలో చంద్రశేఖర్‌పై పీడీ యాక్టు ప్రయోగించారు. ఈవోడబ్ల్యూ డీసీపీ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌కు చెందిన వేగె చంద్రశేఖర్ గోల్డ్‌ఫిష్ అబోడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీగా వ్యవహరిస్తున్నాడు. కోకోపేటలోని సర్వే నంబరు 84లోని 6.14 ఎకరాల భూమిలో జెస్టా విల్లా ప్రాజెక్టు చేపట్టారు. స్థల అభివృద్ధి ఒప్పందంలో భాగంగా చంద్రశేఖర్ వేగె జీపీఏ(జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ)గా ఉండే భూ యజమానులు ఒప్పందం చేసుకున్నారు. ఈ ప్రాజెక్టులో 42 విల్లాలకు అనుమతులు పొందారు. జీపీఏగా వ్యవహరించిన చంద్రశేఖర్ కొన్ని విల్లాలను ఒకరి కంటే ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేయించాడు. తన సంస్థలో అదనపు డైరెక్టర్లుగా పనిచేస్తున్న వాసంశెట్టి సునీత, నాగేశ్వరరావు, కంభంపాటి గోకుల్ తదితరుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించాడు. 27 మంది విల్లాల యజమానుల పేరిట రూ.6.81 కోట్లు వసూలు చేశాడు. ఆ డబ్బును జెస్టా సొసైటీ ఖాతాకు బదిలీ చేయకుండా దారి మళ్లించాడు. ఈవోడబ్ల్యూ పోలీసులు చంద్రశేఖర్, వాసంశెట్టి సునీత, నాగేశ్వరరావు, కంభంపాటి గోకుల్‌పై కేసు నమోదు చేశారు. గురువారం చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధాకిషన్‌రావుతో కలిసి క్రియా హెల్త్‌కేర్ సంస్థ సీఈవో కిడ్నాప్, రూ.40కోట్ల షేర్లను బదిలీ చేయించుకున్న కేసులో గోల్డ్‌ఫిష్ అబోడ్ ప్రై.లిమిటెడ్ సంస్థ ఎండీ వేగె చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 125-00	డ్రెస్డ్ 213-00
రిటైల్ 147-00	స్కిన్‌లెస్ 243-00

అప్పులపాలై యువకుడి ఆత్మహత్య

తట్టుకోలేక ప్రియురాలి ఆత్మహత్యాయత్నం



రెజిమెంటల్‌బజార్: సికింద్రాబాద్‌లోని లాడ్జిలో బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న జయశంకర్ భూపాలపల్లికి చెందిన **అక్షయ్‌కుమార్** (24) వద్ద పోలీసులు సూసైడ్ నోట్‌గుర్తించారు. తాను ప్రేమికుడిని కాదని, జీవితంలో ఓడిపోయానని, అమ్మకి కొడుకుగా పనికిరానని పేర్కొన్నాడు. అప్పులు చేశానని, మోసం చేయాలనుకోవడం లేదని నోట్‌లో రాశాడు. పోలీసుల సమాచారంతో కుమారుడి మరణవార్తను తెలుసుకుని గురువారం కుటుంబసభ్యులు మార్కెట్ ఠాణాకు చేరుకున్నారు.

అప్పులపాలై.. ఉద్యోగంపోయి.. అప్పులపాలు కావడం, ఉద్యోగం పోవడంతోనే అక్షయ్‌కుమార్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్నారు. ఏడాదిగా నగరంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల బైక్ కొనుగోలు చేసినపుడు రెండ్రోజులు సెలవు పెట్టాడు. దీంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ నెల 22న ఇంటికి వెళ్లి నగరానికి వెళ్లనని, ఇక్కడే ఉంటానని తండ్రికి చెప్పాడు. అదే రోజు నగరానికి వచ్చి సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడు. 24న రాత్రి సెల్‌ఫోన్ ఆన్‌చేసి స్టేటస్‌లో స్నేహితుల, బంధువుల ఫొటోలతో పాటు ఇదే చివరి రోజని మెసేజ్ పెట్టాడు. లొకేషన్ ఆధారంగా స్నేహితుడు గుర్తించాడు. లాడ్జికి వెళ్లి చూసేసరికే ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆసుపత్రిలో ప్రియురాలు: నగరానికి చెందిన ఓ యువతి (23) అక్షయ్‌కుమార్ ప్రేమించుకున్నారు. కుటుంబ సభ్యులకు చెప్పడంతో పెళ్లికి అంగీకరించారు. బుధవారం రాత్రి స్నేహితులతో కలిసి లాడ్జికి వచ్చింది. ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్నేహితులు ఆమెను గాంధీ ఆసుపత్రికి తరలించారు.



నినాదాలు చేస్తున్న పరిశ్రమల నిర్వాహకులు, మద్దతిస్తున్న నాయకులు



ఫణిగిరి ఆలయం వద్ద ధర్నా చేస్తున్న మూసీ పరివాహక నిర్వాసితులు

చిన్నతరహా పరిశ్రమల నిర్వాహకుల ఆందోళన

అంబర్‌పేట: పట్టా భూములు కొనుక్కుని నిర్మించుకున్న తమ షెడ్లను తొలగించవద్దని చిన్నతరహా పరిశ్రమల నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. ప్రత్యామ్నాయ స్థలాలు లేదా నష్టపరిహారం ఇస్తేనే ఖాళీ చేస్తామన్నారు. గురువారం అలీకేఫ్ చౌరస్తా.. న్యూదుర్గానగర్‌లో చిన్నతరహా పరిశ్రమల షెడ్లకు అధికారులు గుర్తులు వేయడంతో వారు ఆందోళనకు దిగారు. భారాస గ్రేటర్ ప్రచార కార్యదర్శి కె.లింగారావు, సీపీఎం నగరకార్యదర్శివర్గ సభ్యుడు ఎం.మహేందర్ సంఘీభావం ప్రకటించారు.

ప్రాణాలొదిలేందుకు సిద్ధం

నాగోలు: చైతన్యపురి, కొత్తపేట డివిజన్ల పరిధిలో మూసీ పరివాహక ప్రాంత నిర్వాసితులు గురువారం ధర్నాకు దిగారు. అనుమతులన్నీ తీసుకుని.. ఏళ్ల తరబడి నివాసముంటున్న ఇళ్లను కూల్చేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలొదిలేందుకు సిద్ధమన్నారు. ఫణిగిరి కాలనీ సమీప సాయిబాబా ఆలయం ముందు ఆందోళన చేపట్టారు. చైతన్యపురి పోలీసుల సాయంతో తహసీల్దార్లు మతిన్, శ్రీవిద్య, ఉప కమిషనర్ సుజాత వారితో మాట్లాడారు. నదీ పరివాహకంలోని ఇళ్లను మాత్రమే తొలగిస్తామని, నిర్వాసితులకు ప్రభుత్వం రెండు పడకగదుల ఇళ్లు కేటాయిస్తుందన్నారు. రూ.లక్షలు పోసి కట్టుకున్న ఇళ్లను కూల్చి.. మీరిచ్చే డబుల్ బెడ్‌రూం ఇళ్లు అక్కర లేదన్నారు. న్యూమారుతీ నగర్, సత్యానగర్ సమీపంలో మార్కింగ్ చేసిన ఇళ్ల యజమానులు సిబ్బంది చేతుల్లోని కాగితాలు చించేశారు.

ఆక్రమణల గుర్తింపు:

చంచల్‌గూడ, అక్బర్‌బాగ్: మూసానగర్‌లో బందోబస్తు నడుమ అక్రమనిర్మాణాలకు మార్కింగ్ చేశారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, 25 అక్రమ నిర్మాణాలను గుర్తించారు. ఓల్డ్ మలక్‌పేట పరిధి శంకర్‌నగర్ మూసీ ప్రాంతాల్లోనూ సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్, షేక్‌పేట్, మారేడ్‌పల్లి తహసీల్దార్ల ఆధ్వర్యంలో 3 బృందాలు సుమారు 120 అక్రమ నిర్మాణాలను గుర్తించి, మార్కింగ్ చేశారు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR, TELANGANA STATE

I.A.No. 671 OF 2024

IN

O.S. No. 797 OF 2019

Between:

Smt. Marathati Sakunthala, reptd by her Spl. P.A. Holder Sri Kolaparthi Polisetty @ Ravi Bhanu ...**Petitioner/ Plaintiff**

And

Sri Byra Dileep Chakravarthy & others ... **Respondents/ Defendants**

To

1). **Sri Doddi Srinivas**, S/o. Sri Doddi Kanna Babu, aged 46 years, Occ: Business, R/o.H.No.54-17-85, Bhanu Nagar, Visakhapatnam -530 022.
Respondent No.5/ Proposed Defendant No.5

2). **Sri Gouribhatla Pradeep Kumar**, S/o.Sri Gouribhatla Srinivasa Sharma, aged about 32 years, Occ: Pvt. Employee, R/o.H.No.5-6-588, Plot No.947, B.N.Reddy Nagar, Hayathnagar, Vanasthalipuram, Ranga Reddy District-500 070.
Respondent No.7/ Proposed Defendant No.7

3). **Smt. Doody Sandhya Rani**, W/o. Sri Doddy Nagu, aged about 40 years, Occ: Housewife, R/o. H.No.8-3-231/62/A/2, Srikrishna Nagar, Yousufguda, Hyderabad-500 045.
Respondent No.18/ Proposed Defendant No.18

4). **Sri Lalit Devraj**, S/o.Sri Narender Devraj, aged about 27 years, Occ: Business, R/o.Flat No.301, Behind ShivaTemple, Vidyanagar, Musheerabad, Hyderabad-500 044
Respondent No.20/ Proposed Defendant No.20

5). **Sri Kappala Narayana**, S/o.Sri K. Pullayya, aged about 46 years, Occ: Business, R/o.H.No.4-31, Sanjeevayya Colony, Lakshmipolavaram, Ravulapalem, East Godavari District-533 236.
Respondent No.21/ Proposed Defendant No.21

6). **Sri Potturi Srinivas Kalyan**, S/o. Sri Potturi Satyanarayana, aged about 45 years, Occ: Pvt. Employee, R/o.H.No.8-18/F, Villa No.9, Sayam Villas, Umdanagar Railway Station Road, Shamshabad, Ranga Reddy District-501 208.
Respondent No.22/ Proposed Defendant No.22

7). **Sri Chettupalli Sanjeeva**, S/o. Sri Chettupalli Saidulu, aged about 32 years, Occ: Pvt. Employee, R/o. H.No.3-43, Gorenkapalli, Nalgonda District-508 211.
Respondent No.24/ Proposed Defendant No.24

The petitioner/plaintiff has filed the above numbered I.A to permit the petitioner to implead all the seven of you viz., Respondents 5, 7, 18, 20, 21, 22 and 24 as Defendants 5, 7, 18, 20, 21, 22 and 24 respectively in the suit O.S.No.797/2019 and to permit consequential amendments in the plaint. The I.A stands posted to 14-10-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30 A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- **S. MUJIB KUMAR** Advocate,
High court for the state of Telangana
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036. Ph: 8686778669

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India | भारत सरकार का उपक्रम | A Government of India Undertaking

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచి,
హైదరాబాద్: 3వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్ - 500095, ఇమెయిల్: ubin0812048@unionbankofindia.bank, ఫోన్ నెం.7032920743/8885187008

ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది మరియు సమయం: 29-10-2024 మ. 12.00 గం.నుండి సా. 5.00 గం.వరకు. (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

టు, మెసర్స్ నోవస్ గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ డైరెక్టర్: **శ్రీ అన్షుమన్ ఎనిగళ్ళ తండ్రి శ్రీ శరత్ ఎనిగళ్ళ,** ప్లాట్ నెం.100, 1వ మరియు 2వ అంతస్తు, పి అండ్ టి కాలని, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, తెలంగాణ **(రుణగ్రహీత), 2(ఎ) మెసర్స్ నోవస్ గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ డైరెక్టర్: **శ్రీ అన్షుమన్ ఎనిగళ్ళ తండ్రి శ్రీ శరత్ ఎనిగళ్ళ,** ప్లాట్ నెం.100, 1వ మరియు 2వ అంతస్తు, పి అండ్ టి కాలని, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, తెలంగాణ -500015, తెలంగాణ **(గ్యారంటర్), 2 (బి) శ్రీ అన్షుమన్ ఎనిగళ్ళ తండ్రి శ్రీ శరత్ ఎనిగళ్ళ,** ప్లాట్ నెం.100, 1వ మరియు 2వ అంతస్తు, పి అండ్ టి కాలని, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, తెలంగాణ -500015, తెలంగాణ **(గ్యారంటర్), 2(సి) శ్రీ ఎనిగళ్ళ వెంకట రవీంద్ర తండ్రి శ్రీ పూర్ణచంద్రరావు ఎనిగళ్ళ,** ఇంటి నెం.5-9-48/94, రాఘవ కళ్యాణ్ ఎస్టేట్స్, జె.జె.నగర్, సికింద్రాబాద్- 500087, తెలంగాణ **(గ్యారంటర్), 2(డి) శ్రీమతి ఎనిగళ్ళ పల్లవి భర్త శ్రీ శరత్ ఎనిగళ్ళ,** ప్లాట్ నెం.100, 1వ మరియు 2వ అంతస్తు, పి అండ్ టి కాలని, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, తెలంగాణ -500015, తెలంగాణ **(గ్యారంటర్), 2(ఇ) శ్రీ వర్ధమాన్ ఎనిగళ్ళ తండ్రి శ్రీ శరత్ ఎనిగళ్ళ,** ప్లాట్ నెం.100, 1వ మరియు 2వ అంతస్తు, పి అండ్ టి కాలని, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, తెలంగాణ -500015, తెలంగాణ **(గ్యారంటర్), 2(ఎఫ్) ఎంఎస్. ఎనిగళ్ళ పల్లవి తండ్రి శ్రీ ఎనిగళ్ళ వెంకట రవీంద్ర,** ఇంటి నెం.5-9-48/94, రాఘవ కళ్యాణ్ ఎస్టేట్స్, జె.జె.నగర్, యాప్రాల్, అల్వాల్, సికింద్రాబాద్- 500087, తెలంగాణ, **2(జి) శ్రీ ఎం. ప్రమోద్ కుమార్ తండ్రి శ్రీ మీర్జుమ్ల సత్యనారాయణ,** ఇంటి నెం.1-2-56/84, అడ్వొకేట్ కాలని, దోమల్‌గూడ, హిమాయత్‌నగర్, హైదరాబాద్- 500029, తెలంగాణ, **2(హెచ్) శ్రీ కలకోట శ్రీనివాసచారి తండ్రి కలకోట రంగాచారి,** ఇంటి నెం.1-2-365/9, దోమల్‌గూడ, హిమాయత్‌నగర్, హైదరాబాద్- 500029.

ఆర్యా/ అమ్మా,

విషయం: **దిగువతెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణంయొక్క రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) క్రింద 30 రోజుల నోటీసు.**

ఇందులో తెల్పిన సమయంలోగా బకాయిలను చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్13(2) క్రింద 22-3-2024 తేదీనాటి డిమాండ్ నోటీసును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 3వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్, సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేయించారు. నిర్దిష్ట వ్యవధిలోగా మీరు సదరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద హామీగల స్థిరాస్తులను స్వాధీనపర్చుకున్నారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క అనుబంధం - IV ప్రకారం అధీకృత అధికారిచే జారీచేయబడిన 9-7-2024, 10-7-2024, 11-7-2024 మరియు 8-8-2024 తేదీలనాటి స్వాధీనత ప్రకటన మీకు అందజేయబడినది మరియు అది వార్తాపత్రికల్లో ఈ ప్రమరణలో భాగంగా సెక్యూర్డు క్రెడిటార్‌తో తనఖాపెట్టబడిన ఆస్తులవద్ద కూడా అతికించబడినవి. మీకు తెల్పిన సదరు డిమాండ్ నోటీసు ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద లభించే ఆస్తిని విడిపించుకునే హక్కు మీకుందని గమనించగలరు.

హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీగల రుణం: రూ.82,37,43,147.07 (ఎనభైరెండు కోట్ల ముప్పైఏడు లక్షల నలభైమూడు వేల ఒకవంద నలభై ఏడు రూపాయల ఏడు పైసలు మాత్రమే) **తోపాటు 1-3-2024 నుండి కాంట్రాక్టు రేటున వడ్డీ. మెసర్స్ నోవస్ గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ సదరు రుణాన్ని వినియోగించుకున్నది.**

హామీగల స్థిరాస్తుల వివరం: ఆస్తి 1: కంపెనీ పేరిట, హైదరాబాద్, సోమాజిగూడవద్ద 71.55 చ.గ. యుడిఎస్ (అవిభాజ్య వాటా) మరియు 1410 చ.అ. సూపర్ నిర్మిత విస్తీర్ణంగల, ఇంటి నెం.6-3-680/8/2/203 కలిగిన సిరి రెసిడెన్సీ, 2వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం.3.

రిజర్వు ధర: రూ. 1,05,00,000/- | ఇఎండి: రూ. 10,50,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 2: శ్రీ వై.అన్షుమన్ (మేనేజింగ్ డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, కొంపల్లి గ్రామం వద్ద గల 75 చ.గజాల యుడిఎస్ మరియు 1932 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియాతో సర్వే నెం.లు 123, 124, 125 మరియు 142, స్థపతి కాంప్లెక్స్, 2వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం.204.

రిజర్వు ధర: రూ. 91,77,000/- | ఇఎండి: రూ. 9,17,700/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 3: శ్రీ వై.అన్షుమన్ (మేనేజింగ్ డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, బుద్వేల్ గ్రామం, రాజేంద్రనగర్ సర్కిల్, మానస హిల్స్ వద్ద గల సర్వే నెం.304 భాగంలో 600.5 చ.గజాల విస్తీర్ణంతో నివాస ఖాళీ ప్లాట్ నెం.63/పి (దక్షిణ భాగం).

రిజర్వు ధర: రూ. 5,25,50,000/- | ఇఎండి: రూ. 52,55,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 4: శ్రీ వై.వెంకట రవీంద్ర (డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, యాప్రాల్ గ్రామం, రాఘవ కళ్యాణ్ ఎస్టేట్స్ వద్ద గల సర్వే నెం.157 మరియు 158లో 268.88 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.94, నివాస ఇంటి నెం.5-9-48/94.

రిజర్వు ధర: రూ. 2,22,00,000/- | ఇఎండి: రూ. 22,20,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 5: శ్రీ వై.వర్ధమాన్ (అన్షుమన్ యొక్క సోదరుడు - మేనేజింగ్ డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, కొంపల్లి గ్రామం వద్ద గల 75 చ.గజాల యుడిఎస్ మరియు 1932 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియాతో సర్వే నెం.లు 123, 124, 125 మరియు 142, స్థపతి కాంప్లెక్స్, 3వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం.304.

రిజర్వు ధర: రూ. 91,77,000/- | ఇఎండి: రూ. 9,17,700/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 6: శ్రీ వై.వర్ధమాన్ (అన్షుమన్ యొక్క సోదరుడు - మేనేజింగ్ డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, బుద్వేల్ గ్రామం, రాజేంద్రనగర్ సర్కిల్, మానస హిల్స్ వద్ద గల సర్వే నెం.304 భాగంలో 600.5 చ.గజాల విస్తీర్ణంతో నివాస ఖాళీ ప్లాట్ నెం.63/పి (ఉత్తర భాగం).

రిజర్వు ధర: రూ. 5,26,00,000/- | ఇఎండి: రూ. 52,60,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 7: శ్రీమతి వై.పల్లవి (డైరెక్టర్) & శ్రీ వై.అన్షుమన్ (మేనేజింగ్ డైరెక్టర్) పేరున సికింద్రాబాద్, తిరుమలగిరి వద్ద గల సర్వే నెం.30, జీఎల్ఆర్ నెం.371లో 480 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.100లో నివాస భవన ఆస్తి.

రిజర్వు ధర: రూ. 4,44,00,000/- | ఇఎండి: రూ. 44,40,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 8: Ms వై.పల్లవి (రవీంద్ర యొక్క కుమార్తె - డైరెక్టర్) పేరున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, బుద్వేల్ గ్రామం, రాజేంద్రనగర్ సర్కిల్, మానస హిల్స్ వద్ద గల సర్వే నెం.304 భాగంలో 400 చ.గజాల విస్తీర్ణంతో నివాస ఖాళీ ప్లాట్ నెం.64/పి (దక్షిణ భాగం).

రిజర్వు ధర: రూ. 3,50,00,000/- | ఇఎండి: రూ. 35,00,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

ఆస్తి 9: శ్రీ వై.వెంకట రవీంద్ర (డైరెక్టర్) పేరున రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పర్వతాపూర్ గ్రామ పంచాయతీ, సలార్ జంగ్ కంచ గ్రామంలో సర్వే నెం.12, 13, 19 నుండి 21లో 360 చ.గజాల విస్తీర్ణపు నివాస ఖాళీ ప్లాట్ నెం.E/S-8.

రిజర్వు ధర: రూ. 1,50,00,000/- | ఇఎండి: రూ. 15,00,000/- | బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన (ఏవేని) ఎన్కంబ్రెన్సుల వివరాలు: లేవు

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనందున, అధీకృత అధికారిచే సంబావిత స్వాధీనత చేపట్టబడిన హామీగల స్థిరాస్తులు **https://ebkray.in** పై ఆన్‌లైన్ విధానంలో ప్రజల నుండి బిడ్లు కోరడం ద్వారా **29.10.2024 మ.12.00 గం. నుండి సా.5.00 గం.వరకు ఇ-వేలం** నిర్వహించడం ద్వారా విక్రయించబడును.

ఇఎండి దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ప్రారంభాన లేదా ఆలోగా

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు దిగువ తెలిపిన సైట్స్‌ను చూడవచ్చును: ఆన్‌లైన్ ఇ-వేలం 10 నిమిషాల అపరిమిత ఎక్స్‌టెన్షన్స్‌తో పైన తెలిపిన తేది మరియు సమయాన వెబ్ పోర్టల్/ వెబ్‌సైట్ https://ebkray.in ద్వారా నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు వారి మొబైల్ నెంబరు మరియు చెల్లుబాటగు ఇమెయిల్-ఐడి ఉపయోగించడం ద్వారా https://ebkray.inలో (వెబ్‌సైట్ హోమ్‌పేజ్‌లో ఇచ్చిన బయ్యర్ రిజిస్ట్రేషన్-లింక్) రిజిస్టర్ చేసుకోవల్సిందిగా విజ్ఞప్తి. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు తదుపరి కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవల్సిందిగా విజ్ఞప్తి. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు వెబ్‌సైట్ హోమ్‌పేజ్‌లో ఇచ్చిన బయ్యర్ మాన్యువల్‌ను అనుసరించవలెను.

- మొబైల్ నెంబరు మరియు ఇమెయిల్-ఐడి ఉపయోగిస్తూ **https://ebkray.in** లో రిజిస్టర్ చేసుకొనవలెను.
- రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in** యొక్క హోమ్‌పేజ్‌లో ఇచ్చిన బయ్యర్ మాన్యువల్ లింక్‌ను చూడవలెను.
- సందేహ నివృత్తికి కాంటాక్ట్ నెంబరు: 8291220220 మరియు ఇమెయిల్ ఐడి: **support.ebkray@psballiance.com**
- బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్స్ దాఖలు చేయుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్: **https://www.unionbankofindia.co.in/ auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను గమనించవలెను. కృతార్థుడైన బిడ్డరుకు ఇ-వేలం బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఇ-మెయిల్ ద్వారా సమాచార మివ్వబడుతుంది.

తేది: 25.09.2024 | **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ | **SAM బ్రాంచ్ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

'రాజకీయ లబ్ధికే కేటీఆర్ వ్యాఖ్యలు'



ప్లాంటు పరిశీలిస్తున్న దాసం నాగేందర్, దిడ్డి రాంబాబు, రోహిన్‌రెడ్డి తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మూసీ పరీవాహక ప్రాంతానికి హైడ్రా వస్తుందని కేటీఆర్ ప్రజలను భయభ్రాంతులను చేయడం మానుకోవాలని ఎమ్మెల్సీ దాసం నాగేందర్ హితవు పలికారు. రాజకీయ లబ్ధి కోసమే ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. గురువారం అంబర్‌పేట సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను (ఎస్టీపీని) కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్‌రెడ్డితో కలిసి సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. మూసీ ప్రక్షాళన కోసం రూ. 10 వేల కోట్లతో మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది గత ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతతో వీటిని పూర్తి చేస్తోందని, నదిలో అన్యాక్రాంతమైన భూమిలో 12 వేల ఇళ్లను గుర్తించిందని వివరించారు. వాటిలో ఉండే వారికి రెండు పడక గదుల ఇళ్లను ఇచ్చిన తర్వాతే ఖాళీ చేయిస్తామన్నారు. పార్టీ నాయకులు దిడ్డి రాంబాబు, రమేష్, జగన్, శ్రీకాంత్‌గౌడ్, రోహిత్, శ్రీధర్‌గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుడికి ఉస్మానియాలో కాలేయ మార్పిడి



డా.రవి సుందర్‌ను సన్మానిస్తున్న వైద్యులు

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: అవయవదానంతో ఇతరులకు పునర్జన్మ ప్రసాదించే అవకాశం ఉంటుందని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. నరేందర్‌కుమార్ అన్నారు. గురువారం ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. రాకేశ్ సహాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్‌తో పాటు సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హెచ్‌ఓడీ డా. సీహెచ్. మధుసూదన్, డా. మనీషా సహాయ్(నెఫ్రాలజీ), డా. ఎన్. నాగప్రసాద్ (ప్లాస్టిక్‌సర్జరీ), డా. మల్లికార్జున్ (యూరాలజీ), డా. చంద్రశేఖర్(అనస్థీషియా) తదితరులు మాట్లాడారు. ● నల్గొండ జిల్లాకు చెందిన డా. రవి సుందర్(46) సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో జనరల్ సర్జరీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్. కాలేయం పూర్తిగా దెబ్బతినడంతో బ్రెయిన్ డెడ్ అయిన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన గుంత చెన్నయ్య(25) కాలేయాన్ని సేకరించి డా. రవి సుందర్‌కు అమర్చారు. ● సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వల్లంపట్లకు చెందిన నరేందర్(46)కు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేశారు.

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



జీహెచ్ఎంసీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్ ఆమ్రపాలి



నాంపల్లి భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్, నేతలు చంద్రశేఖర్ తివారీ, జి.ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా నేత ఆనంద్‌గౌడ్



నాగోలు చౌరస్తాలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ శ్రీనివాస్‌గుప్తా, రజక వృత్తిదారుల సంఘం కన్వీనర్ బొద్దుపల్లి కృష్ణ తదితరులు



సఫిల్‌గూడ చౌరస్తాలో మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, కిరణ్, ఉదుత నవీన్ తదితరులు

సీఎం సహాయనిధికి విరాళం



రేవంత్‌రెడ్డికి చెక్కు అందిస్తున్న రాధాకృష్ణ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: వరద బాధితుల సహాయార్థం హయత్‌నగర్ పరిధిలోని శాంతినికేతన్ విద్యాసంస్థ సీఎం సహాయనిధికి రూ. 9 లక్షల విరాళంగా ప్రకటించింది. విద్యా సంస్థల ఛైర్మన్ జి.రాధాకృష్ణ గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కు అందజేశారు.

వారంతా సార్ అని పిలుస్తున్నారు: మంత్రి వెంకట్‌రెడ్డి

మాదాపూర్, న్యూస్‌టుడే: 'నేను సివిల్ ఇంజినీరింగ్ చేశా. సీబీఐటీ కళాశాల విద్యార్థి అధ్యక్షుడిగా పనిచేశాను. ఆ సమయంలో విద్యార్థుల వీధిపోరు కార్యక్రమానికి అప్పటి స్థానిక ఎమ్మెల్యే హోంమంత్రి ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆ సమావేశంలో విద్యార్థులందరినీ భవిష్యత్తులో ఏం చేస్తారని ప్రశ్నిస్తే నేను మాత్రం ఎమ్మెల్యే, మంత్రినై ప్రజలకు సేవ చేస్తానని చెప్పాను. ఇప్పుడు ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా ఉన్నాను. 35 ఏళ్ల క్రితం నాతో చదివిన ఆ కళాశాల స్నేహితులు పది మంది ఇప్పుడు ఇదే శాఖలో ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. వారంతా ఇప్పుడు నన్ను పద్దన్నా సార్ అని సంబోధిస్తున్నారు' అని మాదాపూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

30లోగా అస్థికలు తీసుకెళ్లండి

షేక్‌పేట, న్యూస్‌టుడే: రాయదుర్గం వైకుంఠ మహాప్రస్థానం (జూబ్లీహిల్స్ రోడ్డు)తో పాటు పంజాగుట్ట విద్యుత్ దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించి ఎంతో కాలంగా అక్కడే వదిలివేసిన అస్థికలను సంబంధీకులు ఈనెల 30లోగా తీసుకెళ్లాలని మహాప్రస్థానం ట్రస్ట్ గురువారం ఓ ప్రకటనలో కోరింది. లేని పక్షంలో తామే గత ఏడాది మాదిరిగానే అక్టోబరు 2న మహాలయ అమావాస్య రోజు పూజలు నిర్వహించి కృష్ణా నదిలో అస్థికలను కలుపుతామని తెలిపింది. అస్థికల కోసం 98525 55555, 91211 81555 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొంది.

నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి మెరుగు



చెత్త ఊడుస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో నిమ్స్‌మే డీజీ డా.గ్లోరీస్వరూప

బోరబండ, న్యూస్‌టుడే: యువత విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చునని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యూసుఫ్‌గూడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నిమ్స్‌మేలో గురువారం నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డా. గ్లోరీస్వరూప, సంస్థ ఉద్యోగులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమ్స్‌మే ఫ్యాకల్టీ సభ్యురాలు, కార్యక్రమ సమన్వయకర్త వి.స్వప్న పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక



ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో హర్షిత్‌షా, డా.ఎస్వీ వీరమణి, భూపేందర్‌సింగ్, శక్తి నాగప్పన్

మాదాపూర్, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మెస్సె మూంచెన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన 'అనలిటికా అనకెమ్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో, ఫార్మా ప్రో ప్యాక్ ఎక్స్‌పో-2024' ప్రదర్శనను మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని సంస్థలు, ప్రపంచ దేశాలతో పోటీపడేలా, స్వతహాగా అభివృద్ధి చెందేలా వాతావరణాన్ని సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఫార్మా రంగం మరింత వృద్ధి సాధించేందుకు ఎంఎస్ఎంఈల వృద్ధి ఎంతో అవసరమన్నారు. ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఫార్మ్‌ఎక్సిల్) ఛైర్మన్ డా. ఎస్వీ వీరమణి మాట్లాడుతూ.. ఫార్మా ఎగుమతుల్లో మూడోవంతు తెలంగాణ నుంచే జరుగుతున్నాయని చెప్పారు. జీనోమ్ వ్యాలీ, మెడ్‌టెక్ లాంటి పారిశ్రామిక జోన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆయా రంగ పరిశ్రమలకు సహకారం అందిస్తుండటం హర్షణీయమన్నారు. మెస్సె మూంచెన్ ఇండియా(ఎంఎంఐ) సీఈవో భూపిందర్‌సింగ్ మాట్లాడుతూ.. హైటెక్స్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద ప్రదర్శన ఇదే అన్నారు. దాదాపు 500పైగా ఎగ్జిబిటర్లు, 7వేలకుపైగా ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారని తెలిపారు. ఇండియన్ ఫార్మా మెషినరీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఎంఎంఏ) అధ్యక్షులు హర్షిత్ షా, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్మాన్, న్యూస్‌టుడే: విదేశాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాంకాం (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) జనరల్ మేనేజర్ కె.నాగభారతి గురువారం తెలిపారు. కనీసం రెండేళ్ల అనుభవం కలిగిన మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీర్, బీఎంఎస్ ఆపరేటర్, ఎంఈపీ టెక్నీషియన్, ఎంఈపీ సూపర్‌వైజర్ అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నామన్నారు. వివరాలకు మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని టాంకాం కార్యాలయంలో లేదా వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

M/s IndusInd Bank Ltd., Vehicles for Sale as is where Condition. 4 Wheeler Goods same as condition. TS 08 UH 6888, Bolero City ikup 1.4T 2020 Model, TS 08 UB 6859, Al Dost 2016 Model. ✆ 9959457841.

BUSINESS SERVICES

Interested parties who are willing to be Working Partner in the Manufacture of Solar Water Heaters and Electrical Water Heaters having sound financial background Contact 9381351256

BUSINESS OFFER

Seeking a Business Partner for Training Institute & An Edtech Accelerator Minimum Investment 10 Lacks. Monthly Returns Available. Ph: 9160477555.

BUILDING CONSTRUCTION

అనుభవజ్ఞుల పర్యవేక్షణలో అతితక్కువ రేట్లతో (Sft 1499 to 1699) క్వాలిటీ మెటీరియల్‌తో GHMC పర్మిషన్‌తో మీరు కోరిన విధంగా తక్కువ సమయంలో మీ ఇంటి నిర్మాణం. ✆ 9441588846.

PEOPLE CARE

OLD AGE HOME

వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘ కాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & ECIL- కీసర రోడ్, చీర్యాల్ X రోడ్. భోజన వసతితో. Ph: 7981467036, 9391039990, 8074327715.

REAL ESTATE

సెంటు కేవలం. 4 లక్షల 59 వేలు మాత్రమే. ఆంధ్ర రాజధాని అమరావతికి అతి దగ్గరలో ఇళ్ల ప్రక్కనే ప్లాట్స్ (లిమిటెడ్ ప్లాట్స్ కలవు.) Ph: 9160947999, 8498973586.

FLAT FOR SALE

ECIL

Luxury 3BHK Flats near Habsiguda/ Mallapur. Ready for occupy in a Highrise Gated Community with Modern Amenities. Last few Units. Call Ph: 9700554544.

HAYATHNAGAR

Hayathnagar near Mother Dairy New 2BHK Deluxe Flats 43 Lakhs only. 100% Payment ✆ 7013520667, 9666155725.

MALKAJGIRI

Near Sainikpuri, Close to the new Elevated Corridor from JBS to Shamirpet. Ready to occupy 1715 & 1945 Sft Flats. Gated Community. Club House, Swimming Pool. 7207460921.

HOUSE FOR SALE

ECIL

Ready to Occupy Luxury Duplex 2040 Sft Villas. Club House & Swimming Pool in Cherlapally, near the Railway Station. Just a 10 Minutes drive from ECIL. Ph: 8555816048.

KUKATPALLY

Kukatpally, Near Traffic Police Station. G+4 Building 130 Yards, Getting Rental 1 Lakh 8,000/-PM. Can use as Hostel. ✆ 90528 25333.

PLOT FOR SALE

ADIBATLA

JB Serene County HMDA Plots @ Adibatla, Kongara Kalan beside kaynes, FOX-CONN, RR Dist collectrate. Phone: 9063061177

CHARMINAR

Prime Land for Sale. 460 Sq.Yd. Plot with Complete Tin Shed at Shamsheer gunj, Hyd. Ph: 9848912749, 11.00 AM to 7.00 PM only.

GHATKESAR

వరంగల్ హైవే బీబీనగర్ AIIMS స్వర్ణగిరి టెంపుల్ దగ్గరలో 8 రకాల పండ్ల మొక్కలతో ఫామ్ ల్యాండ్ కలదు. T.S. పాస్‌బుక్ ఇవ్వబడును. 9000242796.

HAYATHNAGAR

Commercial Plots (300x8) or (350x78) Yds on VJA H/W use Restaurant, Petrol Bunk or any Commercial. 9618918917, 9110575797.

L.B.NAGAR

Amazing Offers for Dasara. Taramatipet Exit No.10, DTCP Approved Budget Friendly, Bank Loan Prime Plots. ✆ 8897713428.

MOINABAD

APPA Junction @ Moinabad 20 minutes drive from Gachibowli, Farm Lands 418, 565, 1000, 1210 SqYds with 6 years old Mango Trees. Ph: 9000053259

RAJENDRANAGAR

Mailardevpally to Mamidipally Airport Road 581+ 266x2= 1113 Yds. Plot Opp: HP Petrol Pump. Use for Apts. 9618918917, 9110575797.

SANGAREDDY

ముంబాయి హైవేకి ఆనుకొని DTCP 200 ఎకర్స్ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్. ఆఫర్ ప్రైస్ 12,999/- & 5,999/- only. స్పాట్ రిజిస్ట్రేషన్. Phone: 9888944471.

SHADNAGAR

Kothur, HMDA Approved Villa Plots on JP Darga Road with all Development at very Reasonable Cost for dtls. ✆ 9951080002.

TLR Ventures DTCP Approved with LP No.09/2024 Villa Plots @ Shadnagar. Beside Bangalore Highway, Bank Loan. 9000053259.

SHAMSHABAD

HMDA&RERA
100 Acres with 5Acres Club House
Bangalore Highway Facing
SHAMSHABAD @KOTHUR
@16999/- per sq yard
5 GRAMS GOLD FREE
First 10 Members
Bank Loans available
70952 72552

SHANKARPALLI

JB's Infra వారి అతితక్కువ ధరలో @ మోమిన్‌పేట. DTCP Appvd. ప్రీమియం లేఅవుట్ VKB Dt. Spl ఆఫర్- 7500/- P. Sq.Yd. 9010277299, 9032645065.

GENERAL

తెల్లాపూర్, మైహోమ్ సామక్, వజ్రం హైరేంజ్ అపార్ట్‌మెంట్స్‌కి, మంతన ఇంటర్నేషనల్ హైస్కూల్‌కి ఆనుకొని 75 గజాల కమర్షియల్ స్థలం అమ్మబడును. ✆ 9885286593.

సువర్ణభూమి హైదరాబాద్, వైజాగ్‌లో. డీటీసీపీ హెచ్ఎండీఏ హుడా అప్రూవల్ కలిగిన ప్లాట్లు గలవు. ఎటువంటి ఏజెంట్ బ్రోకర్ లేకుండా డైరెక్ట్ కంపెనీ ద్వారా కొనుక్కోవచ్చు. చాలా తక్కువ ధరకే 70% లోన్ ఫెసిలిటీ కలదు. ✆ 9966777773.

గజం 2500/- మాత్రమే, విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, కాటేజీ మరియు 30 పండ్ల మొక్కలు 30 ఎర్రచందనం మొక్కలతో '1210' గజాలు (10 గుంటలు) ప్లాట్ అమ్మబడును. సం॥ప్ర 93463 63436.

TO LET

COMMERCIAL

Office Space Available for Rent at Hitech City, Ready to occupy with all Amenities. Suitable for Software Companies/ Corporate Offices/ MNC Companies ✆ 8639217185.

JOBS

Wanted Exp. Sales Managers & Sales Executives for Reputed Construction Company @ Kompally. 9000216443, 9000216446.

Wanted for Showroom in Koti Office Boys & Helpers. Contact: 9440091832

VERITAS SAINIK SCHOOL- Hyderabad. Teachers (Primary and Middle School Teachers) (English, Telugu, Maths, Science, Social). PET (Physical Education); Cricket, Swimming, Skating, Karate. Eligibility: D.Ed/ B.Ed/ TPT/ B.P.Ed./ M.P.Ed./ TET/ CTET Qua: CBSE Experience (Sainik School) ✆ 92814 51379. Send CV: hrvsshyd@gmail.com.

Wanted Female Workers only Job Description: Computer Operators. Salary: 13-15k Free Food & Transportation. Interview in Ibrahimpatnam, Hyderabad. Contact: 92814 51379. 8979897933, 70132 43006

Need retired Bankers and Home Makers please Contact: 9248303929, 6304994315. Good Salary+ incentives.

Req. RMC concrete mrktg Executives/ Pre-lanchers, 20k salary at Miyapur, Madapur, Patancheru, Tellapur. Ph: 9866858044

Bajaj Finserv Health is Req- Employees: Financial Counsellor, Sal: 18K+ Inc. Role- Assisting Patients with Fincial Planning. ✆ 9177154541.

Famous Infra Company Req. Financial Advisors & Mrkt Officer's Preferably Rtd, Govt. Pvt Emp (Bank & LIC). 7207713145, 9704923618.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్+ భో॥ Hyd. ✆ 7995365999.

Purchase Assistants కావలెను. బంజారాహిల్స్‌లోని మా మల్లెమాల సంస్థకు Purchase విభాగంలో 1 లేదా 2 సంవత్సరాల అనుభవం ఉన్న Male Graduates కావలెను. Ph: 9848899318, Mail: hr@mallemaala.com

క్యాషియర్ కావలెను. అనుభవం ఉన్నా/ లేకున్నా Comp. నాలెడ్జ్. వ: 35 లోపు. జీతం: 10-15,000/- వరకు. రూప్‌లక్ష్మి PVT మార్కెట్, కొత్తపేట్. 9948074388, 9246287462.

4/5 స్టార్ హోటల్ అనుభవం కల్గిన చెఫ్ & 5-10 సం॥ అనుభవం కల్గిన ఆటోగేర్ కార్ డ్రైవర్ కావలెను. సంప్ర॥ 040-23418080, 23348080.

ఫర్నిచర్ ఆఫీస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అర్హతను బట్టి 8-15 వేలు. హ్యాపీ బార్ పక్కన, రామంతపూర్, ఉప్పల్. సంప్ర: 6302606396

కొంపల్లి బాయ్స్ హాస్టల్‌లో ఉండి పని చేయుటకు వార్డెన్ మరియు వంట మాస్టర్స్ కావలెను. మంచి జీతం+ ఉచిత భోజనం కలదు. ✆ 8125149083.

మాదాపూర్, మేడ్చల్, పోరంమాల్, పంజాగుట్ట, టోలిచౌకి & నార్సింగిలో చేయుటకు హౌస్ కీపింగ్ లేడీస్/బాయ్స్ కావలెను. ESI, PF కలదు. @ SBN సెక్యూరిటీ. Ph: 8790888171, 9121949397.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్. Ph: 9652142345

MARKETING/ SALES

Graduates Great Opportunity! Become Sales Agent for AI & SaaS Software Products & Earn upto Rs. 30,000/- P.M from Home. Ph: 9281151382.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/ యువకులు కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers only). Phone: 9550446057

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో నేషనల్ హైవేకు కేవలం 6Km దూరంలో గల 100 ఎకరాల ఫామ్ ల్యాండ్ అమ్ముటకు కమిట్మెంట్ కూడిన సేల్స్ మేనేజర్స్, టీం కావలెను నెలకు జీ: 50K+ ఇన్సెంటివ్స్ కలదు. సంప్ర: 8985136270

ACCOUNTING

Wanted Experienced 'Accounts Manager' for a Reputed Construction Company at Kompally. ✆ 9000216443, 9000216446.

Required Jeedimetla Sr Accountant good in correspondence trading Co Sal: 16-35K. Tel: 8328193883

DHURYA FOREX Pvt. Ltd. Req: Sales & Admin Executives Fresh/Exp. (0-2 Yrs) Salary: 20K+, Qly: Any Degree & Bike mandatory, Ph: 7416493174, Mail id: dhuryafx@gmail.com

BANKING/ INSURANCE

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఏజెంట్స్ కావలెను. No exam for LIC ఏజెంట్స్, ఇన్సెంటివ్స్, విదేశీయానం, life long income. Ph: 9247799830 Sr.మేనేజర్

MEDICAL

MedPlus Jubileehills, బంజారాహిల్స్, Hyderabad సంగారెడ్డి, మరియు మెదక్ మెడికల్ షాపులలో Pharmacist గా పనిచేయుటకు D/B/M ఫార్మసీ చదివి PCI సర్టిఫికెట్ కలిగినవారు, మరియు 2 -3 సం॥ మెడికల్ షాపులలో అనుభవం కలిగినవారు ఫార్మసీ అసిస్టెంట్స్‌గా పని చేయుటకు SSC/ Inter/ Degree చదివినవారు కావలెను మంచి జీతము, ఇన్సెంటివ్స్, PF, ESIC, బోనస్ మొదలగు సదుపాయాలు కలవు. Ph: 9392147797, 9346991009, 9666662481.

SECRETARIAT- OFFICE STAFF

Wanted Delivery Boys Freshers With Vehicle, Salary 16000+ T.A. Call: Omega Computers, Begumpet. Ph: 7396133302

TOURS AND TRAVELS

కార్తీకమాసం యాత్రలు ★ పంచారామాలు 17/11. ★ తమిళనాడు 19/11 ★ గుజరాత్ & M.P. 25/11. ★ వైష్ణోదేవి యాత్ర 2/12, ★ UP- కాశీ, అయోధ్యయాత్ర 7/12 ★ ఒరిస్సా, కలకత్తా, కామాఖ్య, భూటాన్ యాత్ర 17/12. శ్రీటూర్స్- 8985246542.

సాయి టూర్స్: Oct-3, మహారాష్ట్ర అష్ట గణపతులు, శిరిడీ, Oct-16, గుజరాత్ టూర్: ద్వారక, ఉజ్జయిని, Nov-10 కాశీ 9 నిద్రలు అయోధ్య, Nov-16 కర్ణాటక టూర్, Oct-15, రామేశ్వరం, మధురై. 9848664831.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

త్రీడీ ఏఎం సాంకేతికతతో రక్షణ ఉత్పత్తులు



జ్యోతి వెలిగిస్తున్న సమీర్ వి.కామత్, అనిల్ కకోద్కర్, ఇంద్రనీల్ మన్నా, జైతీర్థ్ ఆర్ జోషి, జి.ఏ.మూర్తి, యు.రాజబాబు

ఈనాడు, హైదరాబాద్: రక్షణ ఉత్పత్తుల తయారీలో త్రీడీ వంటి అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్(ఏఎం) సాంకేతికత కీలకం కాబోతుందని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ అన్నారు. కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఎల్‌లో గురువారం మొదలైన రెండురోజుల 11వ ఇంజినీర్స్ సదస్సు-24లో ఆయన గౌరవ అతిథిగా మాట్లాడారు. ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్(ఐఎన్‌ఏఈ) సహకారంతో ఏర్పాటు చేసిన సదస్సును అంతకు ముందు అణు ఇంధన కమిషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ ప్రారంభించారు. డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ యు. రాజబాబు, ఐఎన్‌ఏఈ అధ్యక్షుడు ఆచార్య ఇంద్రనీల్ మన్నా ప్రసంగించారు. కన్వీనర్ డాక్టర్ జైతీర్థ్ ఆర్ జోషి, శాస్త్రవేత్తలు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, జె.జె. యాదవ్, డైరెక్టర్ జి.ఏ. మూర్తి పాల్గొన్నారు.


ఆస్పత్రులకు చేయూత అందించాలి



రమణ దన్నపనేని, అమరేశ్వరరావు, వైద్య బృందంతో గారెత్ విన్ ఓవెన్

నిమ్స్, న్యూస్‌టుడే: ఆసుపత్రులకు చేయూతనందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ కోరారు. పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో బ్రిటన్ వైద్యుడు రమణ దన్నపనేని సారథ్యంలో కొనసాగుతున్న చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సల క్యాంపును గురువారం ఆయన సందర్శించారు. చిన్నారుల ప్రాణాలు కాపాడే మహా యజ్ఞంలో బ్రిటన్‌కి చెందిన వైద్యులు పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు.

నిలోఫర్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ రవికుమార్



డాక్టర్ రవికుమార్‌ను సత్కరించిన ఐఎన్‌టీయూసీ నేతలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: నిలోఫర్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ రవికుమార్‌కు పూర్తి స్థాయి బాధ్యతల్ని అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఎన్‌టీయూసీ (నిలోఫర్ ఆసుపత్రి శాఖ) అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి.సాయిగణేష్, సంయుక్త కార్యదర్శి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.డి. ఖాజా, కార్యవర్గ సభ్యులు హరీష్, రాజు, శ్రీకాంత్ తదితరులు ఆయనను సన్మానించారు.

డీసీసీ బ్యాంకు డైరెక్టర్ల నియామకం



నూతన డైరెక్టర్లను సత్కరిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య తదితరులు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: రంగారెడ్డి డీసీసీబీ నూతన డైరెక్టర్లుగా కుల్కచర్ల పీఏసీఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, మాజీ డైరెక్టర్ కిషన్‌నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం అబిడ్స్‌లోని బ్యాంక్ కార్యాలయంలో రంగారెడ్డి డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సమావేశంలో వైస్ ఛైర్మన్ సంగం రవీందర్‌గౌడ్, డైరెక్టర్లు అంజిరెడ్డి, చంద్రశేఖర్, బాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పోలీస్ రాంరెడ్డి, బూరుకుంట సతీష్, పీజీవీ రాణి, గుగులోతు సైదా హాజరయ్యారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం కేటాయించాలి



సదస్సులో మాట్లాడుతున్న రవికుమార్

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 250 చ.గ. ల చొప్పున ఇంటి స్థలం కేటాయించాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఛైర్మన్ జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలంలో గృహ నిర్మాణానికి రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గురువారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిలుకర రవికుమార్ మాట్లాడారు. రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్, విశ్రాంత పోలీస్ అధికారి కూచిపూడి బాబురావు, నేతలు వి. సోమయ్య, ములకల భాస్కర్, చిలుక మల్లేశం, చిలుక భాస్కర్, మేకల సారయ్య పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రితో రెడ్ హెల్త్ ఒప్పందం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ)తో రెడ్ హెల్త్ సంస్థ ఒప్పందం కుదుర్చుకొంది. అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు రవాణా సదుపాయం కల్పించేందుకు అంబులెన్సులను నిత్యం ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉంచనుంది. గురువారం బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ కూతురు, ట్రస్టు బోర్డు సభ్యుడు, ఎంపీ భరత్ సతీమణి తేజస్విని అంబులెన్సులను ప్రారంభించారు. ఆస్పత్రి సీఈవో డా. కూరపాటి కృష్ణయ్య మాట్లాడారు. రెడ్ హెల్త్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో ప్రభదీప్ సింగ్ ఆస్పత్రి సీవోవో సునీల్ టాండన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఫణికోటేశ్వరరావు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతోనే ఇంటర్వ్యూలు



విద్యుత్ యూనిట్ అలర్టింగ్ మెషీన్

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ బిల్లు ఏ నెల ఎంత వస్తుందో తెలియడం లేదా..? ఇక ఆ చింత అవసరం లేదు. ఈసీఐఎల్‌కు చెందిన సస్టెక్ ఇన్నోవేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ఇందుకు పరిష్కారం తీసుకొచ్చింది. వినియోగదారుడు కోరిన యూనిట్ల వరకే విద్యుత్‌ను వినియోగిస్తూ పొదుపు మంత్రం పాటించేలా పరికరాన్ని రూపొందించింది. సగటు మధ్యతరగతి వినియోగదారులకు అందుబాటు ధరల్లోనే ఈ పరికరాన్ని మార్కెట్‌లోకి తీసుకురాబోతున్నామని ఆ సంస్థ డైరెక్టర్ కె. శివాజీ తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) సాంకేతికతతో ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం టీజీఎస్పీడీసీఎల్ టారిఫ్ ధరలు 0 నుంచి 50 యూనిట్లు, 50 - 100, 0- 100, 101 - 200, 201 నుంచి 301 యూనిట్ల ఆధారంగా బిల్లులు పంపుతోంది. ఈ లెక్కల గందరగోళంలో వినియోగం ఎంత..? బిల్లు ఎందుకు పెరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది... ఈ పరికరాన్ని అమర్చుకున్న తర్వాత 200 యూనిట్ల వరకే ఆ నెల వాడాలని నిర్ణయిస్తే 170, 180, 190 యూనిట్ల వరకు మూడుసార్లు హెచ్చరికలు జారీ చేసేలా అలారమ్ వ్యవస్థను వినియోగించుకోవచ్చు. గురువారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)లో జరిగిన ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫెస్టివల్ - 2024లో 'ఫ్రింట్' సంస్థ అందిస్తున్న సేవలను ప్రదర్శించింది.

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


భావన

హయత్‌నగర్, న్యూస్‌టుడే: పెద్ద అంబర్‌పేటలోని రాజశ్రీ విద్యామందిర్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న భావన జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. ఈనెల 13 నుంచి 15 వరకు హౌసింగ్ బోర్డు ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన 34వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ నెల 28 నుంచి అక్టోబరు 3 వరకు జార్ఖండ్‌లో నిర్వహించనున్న జాతీయ పోటీలో పాల్గొంటుందని రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భావనను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

రైతుబజార్ ఎదుట చిరు వ్యాపారుల ఆందోళన



వనస్థలిపురం, న్యూస్‌టుడే: రైతు బజార్ ఎదురుగా ఉన్న స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని, కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నామని పలువురు చిరు వ్యాపారులు తెలిపారు. అలాంటి తమ దుకాణాలను తొలగించడంతో ఉపాధి కోల్పోయామని వాపోయారు. రైతుబజార్ ఎదురుగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను బుధవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. బాధిత చిరువ్యాపారులు గురువారం రైతు బజార్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండా, ఒక్కసారిగా కూల్చివేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ప్రత్యేకంగా రైతుబజార్ సమీపంలోనే స్థలాన్ని కేటాయించాలని కోరారు.

హైదరాబాద్ జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక నేడు

సైదాబాద్: అండర్-19 విభాగంలో హైదరాబాద్ జిల్లా టేబుల్ టెన్నిస్ జట్లను నేడు ఎంపిక చేయనున్నారు. ఇందుకోసం శుక్రవారం నారాయణగూడ వైఎంసీఏ టేబుల్ టెన్నిస్ అకాడమీలో పోటీలు నిర్వహించనున్నారు. ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారు. వివరాలకు 70320 57633 నంబరులో సంప్రదించాలని జిల్లా జూనియర్ కాలేజ్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.జక్కయ్య ప్రకటనలో పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు 30న

సరూర్‌నగర్: రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి అండర్-14, 16, 18, 20 విభాగంలో బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలు, రాష్ట్రస్థాయి ఎంపికలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. త్రోయింగ్, పరుగు, జంపింగ్ పోటీల్లో కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారన్నారు. వివరాలకు 97038 38987 నంబర్‌లో సంప్రదించాలి.

బైరామల్‌గూడకు రాకపోకలు బంద్

కల్వర్టు, రోడ్డు పనులతో ఇబ్బందులు

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: ప్రణాళిక లేకుండా చేపడుతున్న పనులతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఒకేసారి రెండు, మూడు పనులు ప్రారంభించడంతో చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ గ్రామంతో పాటు రెండు రాష్ట్ర రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి.

నత్తనడకన నిర్మాణాలు..

బైరామల్‌గూడ చెరువు తూము ముందు భాగంలో గ్రామానికి రాకపోకలు సాగించడానికి సబ్ రోడ్డు ఉంది.


కల్వర్టు వద్ద నిరుపేదల నివాసాల ఎదుట మట్టి కుప్పలు

చెరువు నుంచి తరచు వరద బయటకొచ్చి రోడ్డుపై పారుతోంది. ఈ క్రమంలో రోడ్డు మీదుగా కల్వర్టుతో పాటు బాక్స్‌డ్రైన్ పనులకు జీహెచ్ఎంసీ రూ.59 లక్షలు మంజూరుచేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు.. చెరువు తూము నుంచి 60 మీటర్ల దూరంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రి భవనం వరకు తవ్వకాలు చేపట్టారు. అప్పటి నుంచి పనులు 'మూడు అడుగులు ముందుకు సాగితే ఏడు అడుగులు వెనక్కు' అన్నట్లుగా సాగుతున్నాయి. ఇరవై రోజులుగా చెరువు ముందున్న రోడ్డు మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. తవ్వకాల మట్టిని నిరుపేదల నివాసాల ఎదుట పోవడంతో వారు ఇళ్ల నుంచి బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు.

● చెరువు తూము కల్వర్టు పనులు నత్తనడకన సాగుతుండగానే, బైరామల్‌గూడ చౌరస్తాలో ట్రంక్‌లైన్ నిర్మాణం చేపట్టారు. వీటితో పాటు నాలుగు రోజుల కిందట సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కాలనీ ముఖద్వారమైన ప్రధాన మార్గంలోనూ పనులు చేపట్టడంతో.. కాలనీ వాసులు తమ ఇళ్లకు వెళ్లలేని పరిస్థితి. అధికారులు స్పందించి ఆయా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.


చెరువు వద్ద నిలిచిన కల్వర్టు పనులు

రోడ్డు పనులు నిలిపేసి..

– సురేశ్, ఏఈ, చంపాపేట

రెండు రాష్ట్ర రహదారులతో పాటు బైరామల్‌గూడ గ్రామానికి రాకపోకలు సాగించే ప్రధాన మార్గంతో పాటు సబ్ రోడ్డులోనూ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఏదో ఒక పని పూర్తయిన తర్వాతే, మరో పని చేపడతాం. అప్పటి వరకూ ప్రధాన మార్గంలో చేపట్టిన రోడ్డు పనులను నిలిపి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కల్వర్టు పనులు పూర్తయ్యాకే, రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030

మలక్‌పేట: 80085 73284

హయత్‌నగర్: 98336 64897

కర్మన్‌ఘాట్: 94400 32872

బండ్లగూడ: 96034 78579

మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, బండ్లగూడ, సైదాబాద్

? నాగోల్ డివిజన్ జైపూర్ కాలనీ శ్రీనివాస్ నగర్‌లో రోడ్డు నంబర్-1 నుంచి 8 వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారింది. చాలా రోజులుగా సమస్య నెలకొనడంతో ఇబ్బందులు పడుతున్నాం. – ఆనంద్

✔ క్షేత్రస్థాయిలో పరిశీలించి, నూతన రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తాం. –శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్, జీహెచ్ఎంసీ

? సైదాబాద్ రెడ్డి బస్తీలోని హనుమాన్ మఠం రహదారిపై కొన్ని రోజులుగా వీధి దీపాలు సక్రమంగా వెలగటం లేదు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. – శ్రీపతిరెడ్డి, సైదాబాద్

✔ క్షేత్రస్థాయి సిబ్బందిని పంపించి, తక్షణమే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. –జయంత్, డీసీ, మలక్‌పేట

? ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలో రహదారులు అధ్వానంగా మారాయి. ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు అవసరం. – అనంతకృష్ణ, ఓల్డ్ మలక్‌పేట

✔ ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతు చేయిస్తాం. – వీర్ సింగ్, ఈఈ, మలక్‌పేట

స్వచ్ఛ రిక్షాలోనే చెత్త వేద్దాం

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: కాలనీకి వచ్చే స్వచ్ఛ రిక్షాలోనే చెత్తను వేయాలని భారాస ఎల్బీనగర్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు రవి ముదిరాజ్ సూచించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో చంపాపేట అంజిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు గురువారం స్వచ్ఛ రిక్షా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేరు చేసి కాలనీకి వచ్చే రిక్షాలకు అందజేయాలన్నారు. అనంతరం రవి ముదిరాజ్‌ను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్కరించారు. కాలనీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సందీప్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపకరణాలకు అర్హుల గుర్తింపు

వనస్థలిపురం: ఉచిత ఉపకరణాల పంపిణీకి అర్హులైన దివ్యాంగుల గుర్తింపునకు బీఎన్‌రెడ్డినగర్ శ్రీనివాస కాలనీలోని శాంతినికేతన్ పాఠశాలలో రెండు రోజుల శిబిరం నిర్వహించారు. అర్హత ధ్రువీకరణ పత్రాలతో 120 మంది హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ దివ్యాంగన్ పథకంలో భాగంగా త్వరలో ఉపకరణాలు అందజేస్తామని నిర్వాహకుడు రమేశ్ తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హయత్‌నగర్: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతాలోపాలను సహించేది లేదని హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి తెలిపారు. పాత గ్రామం కాస్‌బాగ్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. భూగర్భ డ్రైనేజీలు ఉన్న చోట ఎగుడుదిగుడు సమస్య తలెత్తకుండా పనులు చేయాలని సూచించారు. డీఈ దామోదర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సురేశ్, జలమండలి అధికారి రాజు, రమేశ్, బాలునాయక్ పాల్గొన్నారు.



ప్రమాదం తెరుచుకుంది!

సైదాబాద్ పరిధి సరస్వతీనగర్ కమాన్ నుంచి జయనగర్ కాలనీకి వైపునకు వెళ్లే మార్గంలో డ్రైనేజీ ప్రమాదకరంగా మారింది. డ్రైనేజీ మూత ధ్వంసం కావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, సైదాబాద్

రసవత్తరంగా ఎస్జీఎఫ్ జోనల్ క్రీడలు

సైదాబాద్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) సైదాబాద్ జోనల్ క్రీడలు రెండో రోజు రసవత్తరంగా కొనసాగాయి. తొలి రోజు బుధవారం 14, 17 ఏళ్ల బాలికల విభాగం కబడ్డీ అంశంలో ఫలితాలు వెల్లడైన విషయం తెలిసిందే. గురువారం ఆయా విభాగాల్లో బాలికల ఖో-ఖో పోటీలు పూర్తయ్యాయి. 14 ఏళ్ల బాలుర విభాగం ఖో-ఖో, కబడ్డీ ఫలితాలను ఎస్జీఎఫ్ సైదాబాద్ జోన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఓం హరికృష్ణ ప్రకటించారు.


కబడ్డీలో తలపడుతున్న బాలురు

విజేతలు వీరే..

● **అండర్-14 బాలురు ఖోఖో:** ప్రథమ-ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ బాలురు మలక్‌పేట, ద్వితీయ- టీజీఎంఆర్ఎస్ సైదాబాద్ బాలురు, తృతీయ- ఎస్వీసీ మూసారాంబాగ్

● **అండర్-14 కబడ్డీ:** ప్రథమ-ప్రభుత్వ మలక్‌పేట పాఠశాల, ద్వితీయ-ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ బాలురు, తృతీయ-ప్రభుత్వ కాచిగూడ (శ్రీసాయినగర్) పాఠశాల

● **అండర్-14 బాలికల ఖో-ఖో:** ప్రథమ- ఎస్వీసీ మూసారాంబాగ్, ద్వితీయ- గీతాంజలి విద్యాలయ, తృతీయ- టీజీఎంఆర్ఎస్ సైదాబాద్ బాలికలు

● **అండర్-17 బాలికల ఖో-ఖో:** ప్రథమ- ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ బాలికలు, ద్వితీయ-టీజీఎంఆర్ఎస్ సైదాబాద్ బాలికలు, తృతీయ- ప్రభుత్వ న్యూమూసారాంబాగ్

అరుదైన ఆయుష్ గ్రంథాల డిజిటలైజేషన్

సైదాబాద్, న్యూస్‌టుడే: వైద్యానికి సంబంధించిన పలు అరుదైన ఆయుష్ గ్రంథాలను డిజిటలైజేషన్ చేస్తున్నామని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, సీసీఆర్ఏఎస్ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌ఛార్జి డాక్టర్ జీపీ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయుష్‌కు సంబంధించిన అరుదైన పలు పుస్తకాలు, మ్యూజియం కళాఖండాల సేకరణలో భాగంగా ఇటీవల తూర్పు గోదావరి జిల్లా చింతలూరు వేంకటేశ్వర ఆయుర్వేద నిలయాన్ని సంస్థ గ్రంథపాలకుడు కె.శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. అరుదైన ఆయుర్వేదం, ఇతర ఆయుష్ సంబంధిత పుస్తకాల గురించి యాజమాన్యం డాక్టర్ డీవీ శ్రీరామ్‌మూర్తి, ఆయన కుమారుడు సుజన్ ద్వారా తెలుసుకున్నారు. 250 ఆయుష్, 200 కంటే ఎక్కువ సంచికలు గుర్తించామని, వాటిని డిజిటలైజ్ చేస్తామని తెలిపారు.

'పది' విద్యార్థులకు అవగాహన

వనస్థలిపురం, న్యూస్‌టుడే: వనస్థలిపురం నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం 'ఉన్నత చదువులు- విద్యార్థుల అభిరుచి' అనే అంశంపై పదో తరగతి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సీవో విజయ్ టెక్కి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో అభిరుచితో విద్యనభ్యసిస్తే, ఉన్నత స్థానాల0కు చేరుకోవచ్చన్నారు. కష్టంగా భావించకుండా, ఇష్టంగా చదవాలన్నారు. బట్టీ విధానాన్ని స్వస్తిపలికి, విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఏజీఎం హేమంబర్, జీఎం గోపాల్‌రెడ్డి, ఆర్వో రవిప్రసాద్, ప్రిన్సిపల్ భవాని, డీన్ రాధాకృష్ణ, పద్మరాణి పాల్గొన్నారు.

భవిష్యత్తు భారత ప్రమాణాలదే: కలెక్టర్ అనుదీప్

సోమాజిగూడ, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ప్రపంచ దేశాలన్నీ భారతీయ ప్రమాణాలపై ఆధారపడే రోజు వస్తుందని, నాణ్యతకు చిరునామాగా మన దేశం మారుతుందని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. ఆ దిశగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. సోమాజిగూడలో గురువారం జరిగిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. నిత్య జీవితంలో వాడే ప్రతి వస్తువుకూ ఐఎస్ఐ మార్కు ఉంటుందని, అది నాణ్యతకు భరోసానిస్తుందన్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం నాసిరకం సరకు తయారు చేస్తే, అది మానవాళి భవిష్యత్తు మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రమాణాలు, నాణ్యతపై అవగాహన కల్పించేందుకు బీఐఎస్ దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో స్టాండర్డ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అక్టోబరు 14 వరకు జరిగే వేడుకల్లో భాగంగా.. నాసిరకం వస్తువుల కట్టడికి భాగస్వాములవుతామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. అధికారులు డా.శ్రీకాంత్, సుజాత, తన్నీరు రాకేశ్, అభిసాయి, వనజామూర్తి, పారిశ్రామికవేత్తలు, వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు జ్ఞాపిక ఇస్తున్న బీఐఎస్ శాఖాధిపతి శ్రీకాంత్

ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఎన్నికలు అక్టోబరు 27న

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర కమిటీకి అక్టోబరు 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఐఎంఏ ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసింది. కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఎన్నికల కమిషన్ ఛైర్మన్‌గా డా.పి.విజయ్‌చందర్‌రెడ్డి, కన్వీనర్‌గా డా.విజయేంద్రరెడ్డి, సభ్యులుగా డా.ఆర్.సాయికుమార్‌లను నియమించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.విజయ్‌చందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి అక్టోబరు 10 వరకు కొనసాగుతుందని, అక్టోబరు 11న నామినేషన్ల పరిశీలన, అక్టోబరు 15 వరకు ఉపసంహరణ, 16న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడిస్తామని తెలిపారు. 27న రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ అనంతరం అదే రోజు రాత్రి 7:30 గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 76 శాఖలకు సంబంధించి సుమారు 20,000 మంది సభ్యులు పోలింగ్‌లో పాల్గొంటారని వెల్లడించారు. ఐఎంఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మకు నివాళులు


భాజపా జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి


సీపీఐ నాయకులు


భారాస అధ్యక్షుడు రాజిరెడ్డి, నేతలు


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేత రామ్మోహన్ గౌడ్

కర్మన్‌ఘాట్, నాగోలు, న్యూస్‌టుడే: భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన ధీర వనిత ఐలమ్మ అని పలువురు కొనియాడారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం నివాళులర్పించారు. చింతలకుంటలో కాంగ్రెస్ నేత రామ్మోహన్‌గౌడ్, భాజపా జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యుడు నరసింహ తదితరులు వేర్వేరుగా నివాళులర్పించారు. చంపాపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, భారాస డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

బాలికకు వేధింపులు.. నిందితుడికి మూడేళ్ల జైలు

నాగోలు, న్యూస్‌టుడే: బాలికను ప్రేమ పేరిట వేధించిన యువకుడికి రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు మూడేళ్ల కారాగార శిక్ష, రూ.7వేల జరిమానా విధించారు. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేట సమీపంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన అర్రా రమేశ్ (20) 2017లో ఎల్బీనగర్ ఠాణా పరిధిలో ఓ బాలికను వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదైంది. పోలీసు నిందితుడిని రిమాండ్‌కు తరలించి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి గురువారం తుది తీర్పు వెల్లడించారు. బాధితురాలికి రూ.లక్ష పరిహారం అందించారు.

మత్తు బిస్కెట్లు ఇచ్చి.. నగలు కొట్టేసిన నలుగురి అరెస్టు

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడ-మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికుడికి మత్తు మందు కలిపిన బిస్కెట్లను ఇచ్చి నగలు, నగదు కాజేసిన ఘటనలో నలుగురిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 23న కాచిగూడ నుంచి బెంగళూర్‌కు వెళుతున్న కర్ణాటక హసన్ జిల్లా, సురపురకు చెందిన రైతు సిద్దయ్య (49)కు మత్తు బిస్కెట్లను ఇచ్చి, 5 తులాల రెండు బంగారు గొలుసులు, 2 తులాల మూడు ఉంగరాలను కాజేసిన విషయం తెలిసిందే. కాచిగూడ స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. నాగోల్ జైపూర్ కాలనీకి చెందిన సురేంద్ర అలియాస్ సోను (38), క్రిశ్‌కుమార్ (22), దిలీప్ వర్మ (19), అంబర్‌పేట రాహత్‌నగర్‌కు చెందిన జాన్ మహమ్మద్ చౌదరి (37)ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 6 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

మహిళ మెడలో మూడు తులాల బంగారు గొలుసు చోరీ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: ఒంటరిగా వెళుతున్న ఓ మహిళ మెడలో మూడు తులాల బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దఅంబర్‌పేట హైమావతి నగర్ రోడ్డు నంబర్-1లో సంగ లక్ష్మి(42) నివాసం ఉంటోంది. గురువారం రాత్రి సుమారు 7.40 గంటలకు చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ఆసుపత్రికి వెళ్లింది. తిరిగి ఇంటికెళ్తుండగా మార్గ మధ్యంలో గాంధీ విగ్రహం సమీపంలోని ఆధార్ సెంటర్ వద్దకు చేరుకోగానే.. అదే సమయంలో నడుచుకుంటూ వచ్చిన ఓ యువకుడు, ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసు తెంపుకొని పారిపోయాడు. సమాచారం అందుకున్న సీఐ నాగరాజు గౌడ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని బాధితురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాయ్ అధికారుల పేరిట రూ.1.5 లక్షల మోసం

నాగోలు, న్యూస్‌టుడే: మీ ఫోన్ నంబరును బ్లాక్ చేస్తున్నామంటూ సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తి నుంచి రూ.1.5 లక్షలు దోచుకున్న ఘటన ఎల్బీనగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎల్బీనగర్ ఎస్బీహెచ్ కాలనీకి చెందిన ఓ వ్యక్తికి గురువారం గుర్తుతెలియని నంబరు నుంచి ఫోను వచ్చింది. ట్రాయ్ సంస్థ నుంచి మాట్లాడుతున్నామని, మీ నంబరును 17 కేసుల్లో ఉపయోగించారని.. నిబంధనల ప్రకారం నంబరును బ్లాక్ చేస్తున్నామని తెలిపారు. ఆ నంబరుకు చెందిన బ్యాంక్ ఖాతాలో ఉన్న సొమ్మును తాను చెప్పిన ఖాతాకు బదిలీ చేయాలని సూచించారు. బాధితుడు తన బ్యాంక్ ఖాతాలోని రూ.1.5 లక్షలను అలాగే చేశారు. మోసపోయినట్లు గ్రహించి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బయో-సీఎన్‌జీ కేంద్రం నిర్వహణ బాగు

ఈనాడు, హైదరాబాద్: విజ్ఞానయాత్రలో భాగంగా ఇండోర్ నగరాన్ని సందర్శించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల బృందం గురువారం అక్కడి బయో-సీఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించింది. ఆసియాలోనే అతిపెద్ద కేంద్రమని, నిర్వహణ పక్కాగా జరుగుతోందని ఓ ప్రకటనలో తెలిపారు. "గతంలో అక్కడ 15 ఎకరాల విస్తీర్ణంలో చెత్తకుప్పలుండేవి. మున్సిపల్ అధికారులు ఆ భూమిని సీఎన్‌జీ ప్లాంటు ఏర్పాటుకు ఇవ్వడంతో రోడ్లు, ఇతరత్రా మౌలిక సౌకర్యాలను కల్పించారు. పీపీపీ పద్ధతిలో సీఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం రోజూ 17,500కేజీల సీఎన్‌జీ ఉత్పత్తి అవుతోంది. 96 శాతం స్వచ్ఛమైన మీథేన్ వాయువును కలిగిన సీఎన్‌జీలో, సగాన్ని ప్రజారవాణాకు ఉపయోగిస్తున్నారు. రోజూ 400 బస్సులు నడుస్తున్నాయి. ప్లాంటు నుంచి నగరపాలక సంస్థకు ఏటా రూ.2.5 కోట్ల ఆదాయం లభిస్తోంది, వ్యర్థాల నుంచి రోజూ 100 టన్నుల సేంద్రీయ ఎరువు కూడా ఉత్పత్తవుతోంది" అని పేర్కొన్నారు.

అసోం మున్సిపల్ వ్యవస్థ పరిశీలన

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి కార్పొరేటర్లతో కలిసి అసోం సీఎం హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిసినట్లు గురువారం జీహెచ్ఎంసీ ఓ ప్రకటనలో పేర్కొంది. మున్సిపల్ పరిపాలనలో సంస్కరణలు, నగరాభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ పరిణామాలు, పర్యావరణ అనుకూలతలు, నగర పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగం.. అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. నగరాల్లో సమగ్ర శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, నీటిపారుదల వంటి అంశాల్లో అసోం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించినట్లు డిప్యూటీ మేయర్ శ్రీలత తెలిపారు.

దారుల్లో నీరు.. వాహనదారుల బేజారు!

సైదాబాద్, న్యూస్‌టుడే: మలక్‌పేట పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదారులపై తరచూ వరద, మురుగు నిలుస్తోంది. కొద్దిరోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో పాటు మ్యాన్‌హోళ్లు దెబ్బతినడంతో రోడ్లపై నీరు నిలుస్తుండటతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.


సైదాబాద్- సరూర్‌నగర్ రహదారిపై నిలిచిన వరద

అధికారుల్లో సమన్వయలేమి..

వర్షాకాలానికి ముందుగానే వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించాలి. బల్దియా, జలమండలి, ట్రాఫిక్ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలి. గతంలో 12 ప్రాంతాలను వాటర్ లాగింగ్ పాయింట్లుగా ప్రకటించినా.. పరిష్కార చర్యలు చేపట్టలేదు. జలమండలి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పలు ప్రాంతాల్లో తెరచి ఉంచుతుండటంతో చెత్తాచెదారం, వ్యర్థాలు అందులోకి చేరుతున్నాయని సంబంధిత అధికారులే అంగీకరిస్తున్నారు. రహదారులపై వరద నిలుస్తున్నా.. వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టడం లేదు. కాలనీ, బస్తీల అంతర్గత రహదారుల్లో పెద్ద ఎత్తున బీటీ తొలగించి, సీసీ రోడ్లు వేశారు. వరద సాఫీగా వెళ్లకుండా, పక్షం రోజుల వరకు నిలిచి ఉంటుండటంతో ఆయా ప్రాంతాల్లో నాచు పేరుకుపోతోంది. నాచు తీవ్రత వల్ల పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులతో పాటు పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుర్తించిన వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


ముర్గుజా బస్తీ దవాఖానాలో అధికారులతో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్

బస్తీ దవాఖానాల్లో మందుల కొరత

మాదన్నపేట, న్యూస్‌టుడే: యాకుత్‌పుర నియోజక వర్గంలోని బస్తీ దవాఖానాల్లో సిబ్బంది, మందుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్‌తో రోగులు మొరపెట్టుకున్నారు. జీహెచ్‌ఎంసీ, వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. ఎమ్మెల్యేతో కలిసి ఆరోగ్య విభాగం అదనపు కమిషనర్ పంకజ, జిల్లా వైద్యాధికారి డా.వెంకటి, ఉప వైద్యాధికారి డా.ట్రిజా ఉన్నిసా బేగం, సంతోష్‌నగర్ ఉప కమిషనర్ శైలజ యాకుత్‌పురలోని ఎనిమిది బస్తీ దవాఖానాలను పరిశీలించారు. మందులున్నాయా.. వైద్య సిబ్బంది సరైన సమయానికి వస్తున్నారా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. వారం, 10 రోజుల్లో మందులు రానున్నట్లు అధికారులు తెలిపారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

మూసీ తీరంలో అధికారుల సర్వే

మెహిదీపట్నం, చార్మినార్: మూసీ తీరం వెంట లంగర్‌హౌస్ లోని డిఫెన్స్‌కాలనీ, ఆశంనగర్ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు గురువారం సర్వే చేపట్టారు. ఆశంనగర్‌లో ఇళ్లకు అధికారులు మార్కింగ్ చేస్తున్న సమయంలో స్థానికులు అడ్డు తగిలారు. సర్వే చేయడానికి వీల్లేదని.. తమ ఇళ్లను కూల్చొద్దని నిరసన వ్యక్తం చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య డిప్యూటీ కలెక్టర్ శివకుమార్, గోల్కొండ తహసీల్దార్ అహల్య, సిబ్బంది సాయంతో కూల్చివేయాల్సిన ఇళ్లకు మార్కింగ్ చేశారు. 45 ఇళ్లు రివర్ బెడ్లలో ఉన్నట్లు గుర్తించామని డిప్యూటీ కలెక్టర్ చెప్పారు. కిషన్‌బాగ్ అసద్‌బాబానగర్‌లోనూ మార్కింగ్ చేశారు.


గోడపై మార్కింగ్ చేస్తున్న అధికారులు

ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఎన్నికలు అక్టోబర్ 27న


డా. విజయరావు నుంచి ఎన్నికల కమిషన్ ఛైర్మన్‌గా నియామక పత్రం అందుకుంటున్న డా.విజయచందర్‌రెడ్డి

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర కమిటీ అక్టోబర్ 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఐఎంఏ ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసింది. గురువారం కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల కమిషన్ ఛైర్మన్‌గా డా.పి.విజయచందర్‌రెడ్డి, కన్వీనర్‌గా డా.విజయేంద్ర రెడ్డి, సభ్యులుగా డా.ఆర్.సాయికుమార్‌లను నియమించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.విజయచందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి అక్టోబర్ 10 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 11న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15 వరకు ఉపసంహరణ, 16న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడిస్తామన్నారు. 27న రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అనంతరం అదే రోజు రాత్రి 7:30 గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 76 శాఖలకు సంబంధించి సుమారు 20,000 మంది సభ్యులు పోలింగ్‌లో పాల్గొంటారన్నారు. ఐఎంఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, చాంద్రాయణగుట్ట, చార్మినార్

పాతనగరంలో అనేక పర్యాటక ప్రాంతాలున్నాయి. శతాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పర్యాటక కేంద్రాలు నేటికీ దేశ, విదేశ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం.

పాతనగరం.. పర్యాటక వైభవం

నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

చార్మినార్: నగరానికి తలమానికంగా గుర్తింపు పొందింది. దాన్ని 1991లో మహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించారు. నిర్మాణానికి అప్పట్లో సుమారు 2 లక్షల హూన్‌లు(బంగారు నాణేలు) వెచ్చించినట్లు తెలుస్తోంది. ఇరానియన్ ఆర్కిటెక్ట్ మీర్ మోమిన్ చార్మినార్‌కు రూపకల్పన చేశారు. ఇండో ఇస్లామిక్ శైలిలో నిర్మించిన ఈ కట్టడం 20 మీటర్ల ఎత్తు, 11 మీటర్ల వెడల్పు, నాలుగువైపులా 48.7 మీటర్ల ఎత్తయిన మినార్లతో నిర్మితమైంది. గ్రానైట్, లైమ్ మోర్టార్‌తో నిర్మించిన కట్టడంలో 149 వైండింగ్ మెట్లు, మధ్యలో ఫౌంటెయిన్ ఏర్పాటు చేశారు. ప్లేగు వ్యాధి నుంచి ప్రజలు సురక్షితంగా బయటపడినందుకు కులీ కుతుబ్ షా చార్మినార్ నిర్మించినట్లు చెబుతారు. నిత్యం ఐదు వేల మంది దాన్ని ఎక్కుతుంటారు. సందర్శించే వారి సంఖ్య 50 వేలకు పైగా ఉంటుంది.



నెహ్రూ జంతు ప్రదర్శన శాల

నిజాం మ్యూజియం: పురానీహవేలీలో ఉంటుంది. ఏడో నిజాం 25 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఆయనకు బహూకరించిన కళాఖండాలతో ఏర్పాటు చేశారు. రోజూ 2వేల మంది సందర్శిస్తుంటారు.

సాలార్‌జంగ్ మ్యూజియం: నయాపూల్ సమీపంలో ఉంటుంది. ఇందులో దేశ, విదేశాలకు చెందిన 48వేల కళాఖండాలు ఉంటాయి. కొయ్యతో చెక్కిన ఆడ, మగ బొమ్మ, పాలరాతి విగ్రహాలు ఉంటాయి. రెబెట్టా (ముసుగు సుందరి), గంటకొట్టే గడియారం ప్రత్యేకం. మ్యూజియానికి రోజూ 5వేల మంది వస్తుంటారు.

సుధాకార్ మ్యూజియం: బహదూర్‌పురలో ఉంటుంది. రోజూ 2వేల మంది సందర్శిస్తుంటారు. ఇందులో వివిధ ఆకృతుల్లో బుల్లి కార్లు ఉంటాయి.


సాలార్‌జంగ్ మ్యూజియం

చౌమహల్లా ప్యాలెస్: చార్మినార్ సమీపంలో ఉంటుంది. నిజాం పాలన పరమైన నిర్ణయాలు అందులో తీసుకునేవారు. విదేశీ అతిథులకు ఆతిథ్యం ఇచ్చేవారు. నిజాం కుటుంబానికి సంబంధించిన కళాఖండాలు, ఫొటోలు, నాణేలు, కార్లు ఉంటాయి. శుక్రవారం సెలవు.


చార్మినార్

జంతు ప్రదర్శన శాల: బహదూర్‌పురలో 1963 అక్టోబర్ 6న తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట జంతు ప్రదర్శన శాల ప్రారంభించారు. చారిత్రక మీరాలం చెరువు పక్కన సుమారు 380 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అందులో 200 రకాల జంతు, పక్షి జాతులకు చెందిన సుమారు రెండు వేల పక్షులు, జంతువులు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. రాయల్ బెంగాల్ పులులు, ఏసియాటిక్ లయన్, స్పాటెడ్ డీర్స్, రైనో సార్స్, హిప్పోపోటమస్, ఆఫ్రికన్ లయన్, ఇండియన్ నక్షత్ర తాబేలు, వివిధ రకాల సరీసృపాలు, అరుదైన పక్షులు, జంతువులు ఉన్నాయి. క్లోజ్డ్ ఎన్‌క్లోజర్స్, ఓపెన్ ఎన్‌క్లోజర్స్, సఫారీ, టాయ్ ట్రైయిన్ సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కలిగిస్తున్నాయి. నిత్యం సుమారు ఆరు వేల మంది, ఆదివారం, సెలవు రోజుల్లో సుమారు 30 వేల మంది సందర్శిస్తుంటారు. సోమవారం సెలవు.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-8008581018

- న్యూస్‌టుడే, బేగంబజార్, చాంద్రాయణగుట్ట, కంచన్‌బాగ్, కార్వాన్

? పాత ఉస్మాన్‌గంజ్, గౌలిగూడ, మహారాజ్‌గంజ్ తదితర ప్రాంతాల్లో వరద కాల్వల మ్యాన్‌హోళ్లలో పూడిక తొలగించడం లేదు. నీరు సాఫీగా వెళ్లడం లేదు. - శివకుమార్, పాత ఉస్మాన్‌గంజ్

✓ క్షేత్రస్థాయి సిబ్బందిని పంపించి తొలగించేందుకు కృషి చేస్తాం. - అంజిబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్

? శాంతినగర్, విజయనగర్‌కాలనీ, పీఎస్‌నగర్ ప్రాంతాల్లో రోడ్లు కొట్టుకుపోయి గుంతలమయంగా మారాయి. - వి.అశ్విన్‌కుమార్, శాంతినగర్, మల్లేష్ విజయనగర్‌కాలనీ



✓ పైపులైన్ల వల్ల గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయిస్తాం. - కె.రాంబాబు, మేనేజర్, జలమండలి, విజయనగర్‌కాలనీ

? ఉప్పుగూడ తానాజీనగర్, మారుతీనగర్ బస్తీల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. - రమేశ్, ఉప్పుగూడ

✓ సాంకేతిక కారణాల వల్ల నీటి సరఫరాలో ఆలస్యం జరిగింది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - సాయి పాండు, మేనేజర్ జలమండలి

? పిసల్‌బండ నుంచి సంతోష్‌నగర్ వైపుగా వెళ్లే మార్గంలో వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. - కమాలుద్దీన్, రియాజ్‌నగర్

✓ క్షేత్రస్థాయి సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం. - వెంకన్న, జడ్జీ, ఎలక్ట్రికల్

వీధి దీపాలకు మరమ్మతులు

ఆసిఫ్‌నగర్: కొన్ని నెలలుగా చిమ్మ చీకట్లు నెలకొన్న ఆసిఫ్‌నగర్-జిర్రా ప్రధాన రహదారిలో గ్రేటర్ వీధి దీపాల విభాగం అధికారులు గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈ రహదారిలో దాదాపు నాలుగు నెలల తర్వాత చీకటి తొలగిపోయింది. 'వెలగని వీధి దీపాలు.. రహదారుల్లో చిమ్మ చీకట్లు' శీర్షికతో గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రోజూ క్షేత్ర స్థాయిలో ఉదయం, రాత్రి వేళల్లో పర్యవేక్షించి వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ కవిత తెలిపారు.


జిర్రా రోడ్డులో వెలుగుతున్న వీధి దీపాలు

సంక్షిప్త సమాచారం

పాదబాటపై పండ్ల వ్యాపారానికి అనుమతించండి

కేశవగిరి, న్యూస్‌టుడే: సీఆర్‌పీఎఫ్ రోడ్డులో పాదబాటపై పండ్ల వ్యాపారానికి అనుమతించాలని మజ్లిస్ సీనియర్ నేత తల్హాకరీం డిమాండ్ చేశారు. పండ్ల వ్యాపారులతో కలిసి జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ జాయింట్ కమిషనర్ శైలజను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

శ్మశానవాటిక అభివృద్ధికి రూ.1.37 కోట్లు మంజూరు

కేశవగిరి: లలితాబాగ్ హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.1.37 కోట్లు మంజూరయ్యాయని భాగ్యనగర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేదిశ సాయినాథ్(బద్దు) తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, లలితాబాగ్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ఆజం షరీఫ్, వార్డు కమిటీ సభ్యులు అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నిధులతో కార్యాలయ గది, అంత్యక్రియలకు వచ్చే వారికి నిరీక్షణ హాలు, రోడ్డు, దహనవాటిక, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్



కార్వాన్, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల కమిటీలో కార్వాన్ వాసికి చోటు దక్కింది. బంజలి శ్రీనివాస్‌ను ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బేగంబజార్: జాంబాగ్‌లో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హెల్త్‌వేవ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి, దంత, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగులకు మందులను పంపిణీ చేశారు. హెల్త్‌వేవ్ సొసైటీ అధ్యక్షుడు డా.ముస్తఫా, సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ టెక్నాలజీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోన్ స్థాయి క్రీడా పోటీలు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (హెచ్‌డీఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బండ్లగూడ జోన్ స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలు షరీఫ్‌నగర్ శారద విద్యాలయ ఉన్నత పాఠశాలలో కొనసాగుతోంది. బాలబాలికలకు వివిధ విభాగాల్లో ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. వివిధ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

డా.కృష్ణ మాలకొండారెడ్డికి పురస్కారం



కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, ఉస్మానియా కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్య నిపుణులు డా.కృష్ణ మాలకొండారెడ్డి 'బెస్ట్ కార్డియాలజిస్ట్-2024' అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజేంద్రకుమార్ యాదవ్ తెలిపారు. గురువారం కుత్బిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 29న సైఫాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆయన రాసిన 50 కి పైగా పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పోరుసాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించిన గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జి.ఆశన్న, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పెరిక యాదయ్య, ఆర్.కోటాజీ, రాజేందర్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

కేశవగిరి, న్యూస్‌టుడే: పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం చాంద్రాయణగుట్ట సర్కిల్ నర్కిపూల్‌బాగ్‌లోని చార్మినార్ జోనల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఏఎంసీ రాజారావు, గంగు గిరిబాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బేగంబజార్: మోజంజాహి మార్కెట్‌లో తెలంగాణ జన సమితి(తెజస) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు జస్వంత్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి


కలెక్టరేట్‌లో.. చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కదిరవన్

బట్టల రాంచందర్, మహిళా నేతలు పుష్పలీల, ఇస్మాయిల్, జైపాల్‌రెడ్డి, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్వాన్, విజయనగర్‌కాలనీ: ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జాతీయ కుస్తీ క్రీడాకారుడు, కార్వాన్ రజక సంఘం అధ్యక్షుడు సీమల అశోక్ అన్నారు. గిర్నిపల్లిలోని ఈదమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ బాబూరావు, ప్రధాన కార్యదర్శి సి.ప్రేమ్‌కుమార్, జానేశ్వర్ పహిల్వాన్, గోపాల్, నర్సింగ్‌రావు, శంకర్‌రావు పాల్గొన్నారు.


చార్మినార్ జోనల్ కార్యాలయంలో.. జడ్సీ టి.వెంకన్న, అధికారులు


మోజంజాహి మార్కెట్‌లో తెజస నేతలు జస్వంత్‌కుమార్, రాంచందర్


గిర్నిపల్లిలో.. జాతీయ కుస్తీ క్రీడాకారుడు అశోక్

ఎమ్మెల్యే శంకర్ తీరుపై రజక సంఘం నేతల ఆందోళన

నారాయణగూడ, న్యూస్‌టుడే: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీరుపై తెలంగాణ రజక సంఘం మండిపడింది. చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో నిజమైన రజక ఉద్యమకారులకు అవమానపరిచారని ఆరోపించారు. గురువారం గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో నిజమైన రజక ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏకపక్షంగా వ్యవహరించారని నిప్పులు చెరిగారు. కమిటీలో తమకు అవకాశం కల్పించకుండా అవమానపరిచారన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు.


గన్‌పార్కులో ప్లకార్డులతో రజక సంఘం నేతలు

నాంపల్లి సమస్యలు పరిష్కరించండి

ఆసిఫ్‌నగర్: నాంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. గురువారం సీఎంను కలిశారు. రోడ్డు, డ్రైనేజీ, నాలా పైపులైన్ల నిర్మాణం, విద్యాభివృద్ధి, నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి కల్పన గురించి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తానని చెప్పారని ఎమ్మెల్యే చెప్పారు.


ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న మాజిద్‌హుస్సేన్

దళితుల హక్కుల పరిరక్షణకు కృషి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: దళితుల హక్కుల పరిరక్షణకు ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.విద్యాసాగర్ చేసిన సేవలు చిరస్మరణీయమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రా సమన్వయకర్త టి.పద్మారావు కొనియాడారు. విద్యాసాగర్ ద్వితీయ వర్ధంతి సభను బషీర్‌బాగ్‌లో నిర్వహించారు. అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారాం వినయ్‌కుమార్, నేతలు దాసరి ప్రభు, అప్పలరాజు, ప్రమోద్‌కుమార్, అజయ్ కృష్ణ, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.


విద్యాసాగర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మారావు తదితరులు

అదిరె.. అదిరె



నారాయణగూడ, న్యూస్‌టుడే: అవిక్స్ లోని స్లేట్ ది స్కూల్‌లో గురువారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు సందడి చేశారు. ఎవరికైనా ఏదైనా ఆపదొస్తే నప్పుడు 100కు ఫోన్ చేయాలని, అనారోగ్యంతో బాధపడుతుంటే 108కు ఫోన్ చేయాలని.. చిన్నారుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించిన తీరు ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ పూజ, ఉపాధ్యాయులు కల్యాణ్, చిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే పని అంటూ.. రూ.1.24 లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నంలో ఓ మహిళ నగదు పోగొట్టుకున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ప్రైవేటు ఉద్యోగిని వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటన చూశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలనే ఆలోచనతో బాధితురాలు అందులోని నంబరులో అవతలి వ్యక్తిని సంప్రదించారు. నేరస్థుడు మొదట్లో ఆమెకు వాట్సప్ ద్వారా కొన్ని టాస్కులు ఇచ్చారు. ఆమె విజయవంతంగా పూర్తి చేశారు. ఇంకా పెట్టుబడులు పెడితే లాభాలు కోసం టెలిగ్రామ్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేయించారు. కొన్ని పరతులు కూడా విధించారు. బాధితురాలు విడతలవారీగా రూ.1.24 లక్షలు పెట్టుబడి కింద పెట్టేశారు. ఆ తర్వాత నేరస్థులు టెలిగ్రామ్‌లో స్పందించడం మానేశారు. బాధితురాలు పలుమార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది.

కంటోన్మెంట్ స్థలం సమీపంలో నిర్మాణాలు.. ఇద్దరిపై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా మెహిదీపట్నం ఆర్మీ కంటోన్మెంట్ స్థలానికి సమీపంలో నిర్మాణాలు చేపడుతున్న ఇద్దరిపై లెఫ్ట్‌నెంట్ కల్నల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహిదీపట్నంలోని డిఫెన్స్ స్థలానికి 55 మీటర్ల దూరంలో నిర్మాణాలకు అనుమతి లేదు. అలా నిర్మాణాలు చేపట్టాలంటే జీహెచ్‌ఎంసీ, స్థానిక మిలటరీ విభాగం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 సయ్యద్ నగర్ ఫస్ట్‌లాన్సర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ హమీద్, ఆయేషా సుల్తానా నిర్మాణాలు చేపట్టారు. ఆర్మీ కంటోన్మెంట్ హవల్దార్ ఆజాద్ అహ్మద్ బంజారాహిల్స్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, జీహెచ్‌ఎంసీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాంధీ జయంతికి ఏర్పాట్లు


ధ్యాన మందిరం ద్వారానికి మరమ్మతులు


పిచ్చిమొక్కల తొలగింపు

మెహిదీపట్నం: లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ ముస్తాబు అవుతోంది. అక్టోబరు 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, రాజకీయ పార్టీల నేతలు నివాళులర్పించనున్నారు. బాపూ సమాధిని అధికారులు శుభ్రం చేస్తున్నారు. పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. సమీపంలోని ధ్యాన మందిరాన్ని శుభ్రం చేసిన అధికారులు పాలిపోయిన టైల్స్‌ను గురువారం మరమ్మతులు చేపట్టారు. ఆవరణలోని కొలను శుభ్రం చేశారు.

అతి పెద్ద బయో-సీఎన్‌జీ కేంద్రం నిర్వహణ బాగు

ఇండోర్ సందర్శనలో నగర మేయర్, కార్పొరేటర్లు

ఈనాడు, హైదరాబాద్: విజ్ఞాన యాత్రలో భాగంగా ఇండోర్ నగరాన్ని సందర్శించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల బృందం గురువారం అక్కడి బయో-సీఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించింది. ఆసియాలోనే ఆ కేంద్రం అతిపెద్దదని, నిర్వహణ పక్కాగా జరుగుతోందని ప్రజాప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. "గతంలో అక్కడ 15 ఎకరాల విస్తీర్ణంలో చెత్తకుప్పలుండేవి. మున్సిపల్ అధికారులు ఆ భూమిని సీఎన్‌జీ ప్లాంటు ఏర్పాటుకు ఇవ్వడంతో కేంద్రం రాష్ట్ర మౌలిక సౌకర్యాలు కల్పించారు. పీపీపీ పద్ధతిలో ప్రైవేటు సంస్థ రోజుకు 550టన్నుల తడి చెత్తను సీఎన్‌జీగా ఉత్పత్తి చేసే కేంద్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం రోజూ 17,500కేజీల సీఎన్‌జీ ఉత్పత్తి అవుతోంది. 96శాతం స్వచ్ఛమైన మీథేన్ వాయువును సిలిండర్లలో నింపి సీఎన్‌జీలో.. సగభాగాన్ని ప్రజా రవాణాకు ఉపయోగిస్తున్నారు. దాంతో రోజూ 400బస్సులు నడుస్తున్నాయి. ప్లాంటు నుంచి నగరపాలక సంస్థకు ఏటా రూ.2.5కోట్ల ఆదాయం లభిస్తోంది, వ్యర్థాల నుంచి రోజూ 100టన్నుల ఎరువు కూడా తయారవుతుంది" అని మేయర్, కార్పొరేటర్ల బృందం వివరించింది.


సీఎన్‌జీ ప్లాంటులో కార్పొరేటర్లు

కూరగాయల ధరలు

మెహిదీపట్నం: రైతుబజారులో(గురువారం నాటివి, కిలో రూ.లో) టమాటా 31, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారట్ 40, దొండ 35, చిక్కుడుకాయ 50, గోకరకాయ 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 65, ఆలుగడ్డ 38.

అసోం మున్సిపల్ వ్యవస్థపై అధ్యయనం: డిప్యూటీ మేయర్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి అసోం సీఎం హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిశారని గురువారం జీహెచ్‌ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది. నగర అభివృద్ధి, మున్సిపల్ పరిపాలనలో సంస్కరణలు, నగరాభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చ జరిగిందని తెలిపింది. స్మార్ట్ సిటీ పరిణామాలు, పర్యావరణ అనుకూలతలు, నగర పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. నగరాల్లో సమగ్ర శుభ్రత, డ్రైనేజీ, స్మార్ట్ ఫ్రాన్సిటీ పరిపాలన వంటి అంశాల్లో అసోం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించామని డిప్యూటీ మేయర్ శ్రీలత తెలిపారు.


అసోం సీఎం హిమంత బిశ్వశర్మను సత్కరించిన కార్పొరేటర్ లాల్‌సింగ్

జియాగూడ: వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన కార్పొరేటర్ల స్టడీటూర్ నగరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ అభిప్రాయపడ్డారు. ఈ నెల 21 నుంచి 26 వరకు మేఘాలయ, అసోం, యూపీ, లఖ్‌నవూలో కార్పొరేటర్ల బృందం పర్యటించింది. వారణాసి స్టడీ టూర్లో నిర్వహించిన విషయం తెలిసిందే. జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ దంపతులు మేఘాలయ, అసోం ప్రభుత్వాల పనితీరును అధ్యయనం చేశారు. అందులో భాగంగా బంగ్లాదేశ్ సరిహద్దులో దేశంలోనే పరిశుభ్రత గ్రామంగా ప్రఖ్యాతిగాంచిన పల్లెను అక్కడి పచ్చదనం, పరిశుభ్రత నిర్వహణ తీరుతెన్నులపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

గోషామహల్: గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ కుటుంబసమేతంగా అసోం సీఎం హిమంత బిశ్వశర్మను సత్కరించారు. జీహెచ్‌ఎంసీ తరఫున ఐదు రోజుల పాటు జరిగిన అధ్యయన పర్యటనలో భాగంగా అసోం సీఎంను కలిసి సన్మానించినట్లు లాల్‌సింగ్ తెలిపారు.

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ •షాద్‌నగర్ •చేవెళ్ల

రెండోరోజు కొనసాగిన జానీ మాస్టర్ విచారణ



వైద్య పరీక్షల కోసం నృత్యదర్శకుడు జానీ మాస్టర్‌ను ఉస్మానియాకు తీసుకెళ్తున్న పోలీసులు

నార్సింగి, న్యూస్‌టుడే: నృత్య దర్శకుడు జానీ మాస్టర్ నాలుగు రోజుల పోలీసు కస్టడీ విచారణలో భాగంగా గురువారం రెండోరోజు కొనసాగింది. ఉదయం నార్సింగి పోలీసులు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం న్యాయవాది సమక్షంలో ఆయన్ను విచారించారు. బాధితురాలు మోపిన వివిధ అభియోగాలకు సంబంధించిన ప్రశ్నలను సంధించి సమాధానాలు రాబట్టేందుకు పోలీసు అధికారులు ప్రయత్నించారు. మధ్యాహ్నం జానీ మాస్టర్ భార్య ఆయేషా పోలీసుస్టేషన్‌కు చేరుకున్న సమయంలో మీడియా ఆమె వాహనాన్ని చుట్టుముట్టడంతో కారు ఆపకుండా వెనుదిరిగి వెళ్లారు. మీడియా కొంత ఏమరుపాటుగా ఉన్న సమయంలో ఆమె పోలీసు స్టేషన్‌లోకి వెళ్లారు. సుమారు గంట తర్వాత ఆమె ఇంటికి వెళ్లిపోయారు. సాయంత్రం 6 గంటల వరకు జానీని పోలీసులు విచారించారు.

మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసిన కస్తూరి నరేందర్



మణికొండ, న్యూస్‌టుడే: పీసీసీ చీఫ్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మణికొండ మున్సిపల్ ఛైర్మన్ కస్తూరి నరేందర్ గురువారం కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్, కిరణ్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోలుగా బాధ్యతల స్వీకరణ

చేవెళ్ల, షాబాద్, కొత్తూరు, కేశంపేట, న్యూస్‌టుడే: చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో పలు మండలాలకు సంబంధించి మండల విద్యాశాఖాధికారులుగా నియమితులైన వారు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చేవెళ్ల ఎంఈవోగా పురన్‌దాస్, షాబాద్ ఎంఈవోగా లక్ష్మణ్, కొత్తూరు ఎంఈవోగా అంగూర్‌నాయక్, కేశంపేట ఎంఈవోగా ఎం.చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కొత్త ఎంఈవోలను ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి సత్కరించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు 16వ డివిజన్ కార్పొరేటర్ షాపూరం పుష్పాశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం రమణానగర్‌కాలనీలో రూ.40లక్షల నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ భవనం పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతగా చేపట్టే బాధ్యత అధికారులు, గుత్తేదారుదేనని స్పష్టం చేశారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టింకురెడ్డి, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

జ్యూస్‌సెంటర్ యజమానిపై దాడి.. ఇద్దరి అరెస్ట్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: జ్యూస్‌సెంటర్ యజమానిపై దాడి కేసులో రాజేంద్రనగర్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి రాజేంద్రనగర్ ఠాణా పరిధిలోని డెయిరీఫాం సమీపంలో రాయల్ జ్యూస్‌సెంటర్‌లో ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరిగింది. యజమాని బాబా అడ్డుకోగా కొంతమంది అతనిపై దాడి చేశారు. ఓ వ్యక్తి స్క్రూడ్రైవర్‌తో అతనిపై దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన బాబా ఫిర్యాదు చేయగా దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు గుర్తించారు. అందులో అఫ్రర్, ముష్రాద్ సర్వర్‌లను అరెస్టు చేయగా మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు.

క్రైమ్ కార్నర్

హత్య కేసులో నిందితుడు..

మొయినాబాద్: అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి హత్యకు గురైనట్లు పోలీసులు తేల్చారు. మొయినాబాద్ ఠాణా ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి వివరాల ప్రకారం.. నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన దాసర్ల యాదయ్య(45) రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు యాదయ్య హత్యకు గురైనట్లు తేల్చారు. హత్యకు పాల్పడింది మృతుడి తమ్ముడు సంజీవ అని నిర్ధారించి అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

మంత్రాలు చేస్తున్నాడని దాడి.. ఇరువర్గాలపై కేసు

రాజేంద్రనగర్: మంత్రాలు చేస్తూ బస్తీలో స్థానికంగా ఇబ్బందులు సృష్టిస్తున్నాడని ప్రశ్నించిన వ్యక్తిని దాడిచేసిన ఘటనలో రాజేంద్రనగర్ పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. దర్గాఖలీజ్‌ఖాన్‌లో నివాసం ఉండే షాదాబ్ మంత్రాలు వేస్తున్నాడు. ఇందుకోసం అతడి వద్దకు వివిధ ప్రాంతాల నుంచి జనం వస్తుంటారు. దీంతో అతడి ఇంటి వద్ద సందడి నెలకొంటుంది. అక్కడికి సమీపంలో నివసించే నజాబుద్దీన్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గురువారం అతడితో వాదనకు దిగాడు. మాటామాటా పెరిగి ఇరువురు దాడి చేసుకున్నారు. అనంతరం ఇరువురు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కస్టమ్స్ అధికారి పేరుతో రూ.50 వేలు స్వాహా

శంషాబాద్: కస్టమ్స్ అధికారి పేరుతో ఓ యువకుడిని బెదిరించి రూ.50 వేలు స్వాహా చేసిన సంఘటన శంషాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఊటుపల్లికి చెందిన సునీల్ సెల్‌ఫోన్‌కు ఈ నెల 23న ఓ వ్యక్తి ఫోన్ చేసి కస్టమ్స్ అధికారిని అంటూ పరిచయం చేసుకున్నాడు. మీ పేరుతో పార్శిల్ వచ్చిందని బ్యాంకు వివరాలు అడిగాడు. ఆ తర్వాత పోలీసు యూనిఫాం ధరించిన మరొకరు సునీల్‌కు వీడియో కాల్ చేసి నిషేధిత మాదకద్రవ్యాల పార్శిల్ వచ్చిందని, వెంటనే రూ.50 వేలను ఆన్‌లైన్‌లో బదిలీ చేయాలని కోరారు. లేని పక్షంలో క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆందోళనకు గురైన సునీల్ అతడు సూచించిన ఖాతాకు డబ్బులు బదిలీ చేశాడు. అనంతరం అనుమానం వచ్చిన సునీల్ సెల్‌ఫోన్‌లో సంప్రదించగా స్పందన లేదు. మోసపోయానని గమనించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అడ్డదిడ్డంగా పార్కింగ్.. ప్రజల అవస్థలు



బస్టాండు నుంచి గ్రామంలోకి వెళ్లే దారిలో

చేవెళ్ల బస్టాండు నుంచి గ్రామంలోకి వెళ్లే దారిలో వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ బస్టాండు ముందు నుంచి నిర్మించిన రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలతో పాటు దుకాణదారులు తమ ముందున్న స్థలాన్ని చిరువ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారు. దీంతో రోడ్డంతా ఇరుకుగా మారింది. రహదారిపైనే వాహనాలు నిలుపుతుండటంతో రోడ్డుపై ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించడంతో పాటు వాహనాల పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, చేవెళ్ల

పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



సెల్ఫీ పాయింట్ వద్ద గాంధీజీ, భరత మాత వేషధారణలో సెల్ఫీ తీసుకుంటున్న విద్యార్థులు

నార్సింగి: స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా నార్సింగి పురపాలిక ఆధ్వర్యంలో గురువారం కోకాపేట సామాజిక భవనంలో పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. ఛైర్‌పర్సన్ నాగపూర్ణ శివానిర్ ప్రారంభించి మాట్లాడారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. శిబిరంలో 132 మందికి పరీక్షలు నిర్వహించి ఔషధాలు అందజేశారు. మరోవైపు మున్సిపల్ రెవెన్యూ, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ సిబ్బందికి క్రికెట్ పోటీలు నిర్వహించగా రెవెన్యూ జట్టు విజేతగా నిలిచింది. నార్సింగిలో చెత్తపాయింట్ వద్ద శుభ్రంచేసి సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి:	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: ? మైలార్‌దేవ్‌పల్లి ప్రధాన బస్తీలో సర్దార్‌పటేల్ విగ్రహం వద్ద రెండు వీధి దీపాలు వెలగడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. -రమేశ్, మైలార్‌దేవ్‌పల్లి

✓ వీధి దీపాలకు సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నారు. సర్దార్‌పటేల్ విగ్రహం వద్ద వెంటనే మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం. -రవికుమార్, ఉపకమిషనర్, రాజేంద్రనగర్

ఇంజక్షన్ల కొరత.. డయాలసిస్ రోగులకు నలత

రెండు నెలలుగా నిలిచిన ఎరిత్రోపాయిటిన్ సరఫరా

హిమోగ్లోబిన్ లోపించి క్షీణిస్తున్న రోగుల ఆరోగ్యం



చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ వార్డులో రోగులు

చేవెళ్ల, న్యూస్‌టుడే: మూత్రపిండ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు రెండు నెలలుగా ఎరిత్రోపాయిటిన్ ఇంజక్షన్ల సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. డయాలసిస్ చేసే క్రమంలో హిమోగ్లోబిన్ శాతం పడిపోకుండా ఈ ఇంజక్షన్ ఇస్తారు. ప్రభుత్వం నుంచి వీటి సరఫరా నిలిచిపోవడంతో డయాలసిస్ కేంద్రాల్లో ఇవ్వడం లేదు. ఫలితంగా రోగులు నీరసించి తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని రోగుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


నిత్యం 15 మందికి..

చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో కొన్ని నెలల క్రితమే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఐదు యంత్రాలు అందుబాటులో ఉండటంతో మూడు షిఫ్టుల్లో నిత్యం 15 మందికి డయాలసిస్ చేస్తున్నారు. ఇక్కడ కేంద్రం అందుబాటులో లేని సమయంలో రోగులు రోజు విడిచి రోజు నగరంలోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి వచ్చేది. స్థానికంగా కేంద్రం ఏర్పాటు చేయడంతో చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, పూడూరు మండలాల నుంచి వచ్చి రోగులు రిజిస్ట్రేషన్ చేయించుకుని డయాలసిస్ సేవలు వినియోగించుకుంటున్నారు.

బయటి మార్కెట్‌లో అధిక ధర

డయాలసిస్ చేసే క్రమంలో రోగి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తగ్గిపోతుంది. దీనివల్ల నీరసించిపోవడంతో పాటు ఆయాసంతో ఇబ్బంది పడతారు. ఈ ఇబ్బందులు లేకుండా రోగులకు డయాలసిస్ చేస్తున్నప్పుడే ఎరిత్రోపాయిటిన్ అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇది బయటి మార్కెట్‌లో రూ.2 వేల వరకుంటుంది. దీన్ని ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాలకు రూ.120లకే సరఫరా చేస్తుంది. ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు పొందుతున్న రోగులకు ఆ డబ్బులు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. రెండు నెలలుగా ఈ ఇంజక్షన్ల సరఫరా నిలిచిపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.

అలసటతో నడవలేకపోతున్నా..



-బల్వంత్‌రెడ్డి, కందవాడ

మూత్రపిండ వ్యాధితో ఆరేళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నా. రెండు నెలలుగా ఇంజక్షన్లు ఇవ్వకుండానే డయాలసిస్ చేస్తున్నారు. దీంతో ఆరోగ్యం క్షీణించింది. అలసటతో నడవలేకపోతున్నా.

బయట కొనే ఆర్థిక స్థోమత లేదు



-శ్రీను, మల్కాపూర్

ఏడాదిగా డయాలసిస్ చేయించుకుంటున్నా. ఇంజక్షన్ బయట కొనుగోలు చేసే స్థోమత లేదు. ప్రభుత్వమే సరఫరా చేయడం లేదని చెబుతున్నారు. మా ఆరోగ్య పరిస్థితి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.

పథకాలందేలా చూసే బాధ్యత కార్యకర్తలదే: భాజపా



మాట్లాడుతున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని భాజపా జాతీయ సంస్థాగత సహసంఘటన కార్యదర్శి శివప్రకాశ్ అన్నారు. గురువారం మొయినాబాద్ మండలం పెద్దమంగళారంలో పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ.. తెలంగాణలో గతంలో భారాస దుర్మార్గంగా పాలన చేయగా కాంగ్రెస్ పాలన సైతం అదే తోవలో సాగుతోందని దుయ్యబట్టారు. తెలంగాణలో భాజపా చాలా పటిష్ఠమైన స్థితిలో ఉన్నట్లు, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే.. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేఎస్ రత్నం, బొక్క నర్సింహారెడ్డి, మదన్‌మోహన్‌గుప్త, పల్లె శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, శివప్రసాద్, విక్రమ్‌రెడ్డి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపులో భాగస్వాములు కావాలి



కన్యకాపరమేశ్వరి ఆలయంలో చేస్తున్న సీడ్‌బాల్స్‌ను పరిశీలిస్తున్న క్లబ్ అధికారులు

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: పచ్చదనాన్ని పెంచే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూరిశెట్టి నర్సింహ అన్నారు. వాసవిక్లబ్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో చటాన్‌పల్లి బీసీ గురుకుల విద్యాలయంలో విద్యార్థులు చేపట్టిన సీడ్‌బాల్స్ తయారీని, పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో చేస్తున్న సీడ్‌బాల్స్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 28న ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో సీడ్‌బాల్స్ తయారీ చేపట్టినట్లు వివరించారు. వీటిని రోడ్లపక్కన, మైదానాలు, పార్కులు, అటవీప్రాంతంలో వేయనున్నట్లు తెలిపారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ లక్ష సాధనలో విద్యార్థులు, మహిళలు, క్లబ్ సభ్యులు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వెంకటరమణ, రమ, పుష్పాంజలి, మాణిక్యం, స్వప్న, విజయ్‌కుమార్, రాజేష్, శ్రీనివాస్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: యాదయ్య

షాబాద్, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం ఆయన షాబాద్‌లో లబ్ధిదారులకు మహాలక్ష్మి పథక ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, వసంతం, చంద్రశేఖర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై ఆగ్రహం.. మహాలక్ష్మి ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరుకాని తహసీల్దార్ అన్వర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన్ను పిలిపించి మందలించారు. గత నెలలో ఇచ్చిన పలు వినతులు ఇప్పటి వరకు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. పని తీరు మార్చుకోవాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ★ తమ గ్రామానికి బీటీ రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఛిద్రమైన రహదారులకు మరమ్మతులు

ఈనాడు స్పందన

చేవెళ్ల, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్లన్నీ ఛిద్రమవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న తీరుపై ఈ నెల 23న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ఆ రహదారుల్లో ప్రయాణమా..?' కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఆలూరు-తల్లారం గ్రామాల మధ్య రోడ్డుపై గుంతలను కంకర పోసి పూడ్చి మరమ్మతులు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టారు. వర్షాలు నిలిచిన తర్వాత పూర్తి స్థాయిలో రోడ్ల పనులు చేపడతామని అధికారులు చెప్పారు. ఎట్టకేలకు అధికారులు గుంతలను పూడ్చి ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు మరమ్మతులు చేపట్టడంపై ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

బస్సుల కొరత తీర్చాలని విద్యార్థుల రాస్తారోకో



చేవెళ్లలో రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

చేవెళ్ల న్యూస్‌టుడే: బస్సుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్ అన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు చేవెళ్లలో ర్యాలీ తీసి బీజాపూర్ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టినప్పటి నుంచి ప్రభుత్వం బస్సుల సంఖ్యను తగ్గించిందన్నారు. గ్రామాలకు బస్సు సర్వీసులు రద్దు చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆందోళనలో మహిపాల్, హరికృష్ణ, శివ, కిషోర్, విజయ్, ప్రశాంత్, అనిల్, నితీష్, విష్ణు, అశ్విని, అఖిల, ప్రవళిక, నవ్య, లక్ష్మి పాల్గొన్నారు.

రుణమాఫీ సమస్యపై నిరసన దీక్ష



కేశంపేటలో దీక్షలో నాయకులు, రైతులు

కేశంపేట: రుణమాఫీ సమస్యపై రైతు ఐక్యవేదిక నాయకుడు శివాజీ ఆధ్వర్యంలో గురువారం కేశంపేటలో ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్నా ఎంతో మంది రైతులకు మాఫీ డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని మండిపడ్డారు. ఏలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి తహసీల్దార్ అజాంఅలీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, యాదయ్య, పారుఖ్, ప్రవీణ్, రాములు, మల్లేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గండిపేటలో మూసీ ఎఫ్‌టీఎల్‌లోనే 32 నిర్మాణాలు



స్థానికులతో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక

బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: గండిపేట మండలంలో మూసీనది ఎఫ్‌టీఎల్ పరిధిలో 32 నిర్మాణాలు గుర్తించినట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం గండిపేట మండలంలోని నార్సింగి, బైరాగిగూడ, గంధంగూడ, కిస్మత్‌పూర్ ప్రాంతాల్లోని మూసీనది పొడవునా సర్వే నిర్వహించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే నిర్మాణాలను గుర్తించిన అధికారులు వాటికి రంగులతో కూడిన గుర్తు పెట్టారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన స్థానికులు తామే నిర్మాణాలను తొలగిస్తామని, కొంత సమయం ఇవ్వాలని కోరినట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నార్సింగి, రాజేంద్రనగర్ ఠాణాల పోలీసులు బందోబస్తు మధ్య సర్వేతంతు చేపట్టి గుర్తులు పెట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఆర్ఐలు యాసవిక్రంరెడ్డి, సురేష్, సర్వేయర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో కొనసాగుతున్న సర్వే

రాజేంద్రనగర్: మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య రెండు రోజులుగా అత్తాపూర్‌లో సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం భరత్‌నగర్‌లోని మూసీ పరీవాహక ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటికి మార్కు వేశారు. అధికారులు సర్వే చేస్తున్నంత సేపు స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేలో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఫోకస్ లైట్లు అందజేత

చేవెళ్ల: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండటానికి స్థానికుడైన వ్యాపారి హరిలాల్ 10 ఫోకస్‌లైట్లు విరాళంగా ఇచ్చారు. వాటిని గురువారం ఆయన ఆలయ పూజారి వామనాచారికి అందజేశారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

చేవెళ్ల గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్లపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం చేవెళ్ల కోర్టు ఆవరణలో విశ్రాంత న్యాయవాది సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదైన 50 మంది నుంచి రూ.1,30,000 జరిమానా వసూలు చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ తెగువ అందరికీ ఆదర్శం



శంషాబాద్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద రాజేంద్రనగర్, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, శంకర్ తదితరులు



షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరుల నివాళులు



చేవెళ్లలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

రాజేంద్రనగర్, నార్సింగి, శంషాబాద్, కొత్తూరు, షాద్‌నగర్, చేవెళ్ల, షాబాద్, కేశంపేట, కొందుర్గు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన తెగువ అందరికీ ఆదర్శమని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అన్నారు. ఐలమ్మ పోరాట పటిమను నేటి మహిళా లోకం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆమె జయంతి సందర్భంగా గురువారం రాజేంద్రనగర్, షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లో పలు చోట్ల ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శంషాబాద్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ సేవలు నిరుపమానమన్నారు. కార్యక్రమంలో.. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ ఛైర్మన్ బి.గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. బడుగు వర్గాలను పెత్తందారీ వ్యవస్థ నుంచి కాపాడేందుకు ఐలమ్మ ఎంతో పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో రాంచందర్, అంతయ్య, రాజు, అనిల్, మల్లేష్, నర్సింహులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, పురపాలిక ఛైర్మన్ కొందూటి నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్ తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. చేవెళ్లలో రజకసంఘం ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్, అనంతరెడ్డి, కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పోలీసు అకాడమీలో నివాళులర్పిస్తున్న అకాడమీ జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నర్మద, సునీతామోహన్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు

ఎమ్మెల్యే శంకర్ తీరుపై రజక సంఘం నేతల ఆందోళన

నారాయణగూడ: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీరుపై తెలంగాణ రజక సంఘం మండిపడింది. చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో నిజమైన రజక ఉద్యమకారులకు అవమానపరిచారని ఆరోపించారు. గురువారం గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో నిజమైన రజక ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి ఏకపక్షంగా వ్యవహరించారని నిప్పులు చెరిగారు. కమిటీలో తమకు అవకాశం కల్పించకుండా అవమానపరిచారన్నారు.

భాజపా సభ్యత్వ నమోదుకు మంచి స్పందన: ఎంపీ



షాద్‌నగర్ సభ్యత్వ నమోదులో డీకే అరుణ

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు దేశవ్యాప్తంగా విశేషంగా స్పందన వస్తోందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. పరూక్‌నగర్ మండలం రాయికల్‌తో పాటు షాద్‌నగర్‌లోని పలు కాలనీల్లో గురువారం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా, విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ భాజపా అని అన్నారు. ఓటు హక్కు వచ్చిన యువత ధర్మం కోసం, దేశం కోసం భాజపా సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. షాద్‌నగర్‌లో మంగళగిరి, యశ్వంత్‌పూర్, వందే భారత్, సంపర్క్ క్రాంతి, మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేలా చూడాలని ఆమెకు స్థానిక భాజపా నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, సంపత్, నరసింహాగౌడ్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నెయ్యి గోదాంలో ఆహార భద్రత అధికారుల తనిఖీలు



శీతలగిడ్డంగిలో తనిఖీలు చేస్తున్న అధికారులు, పోలీసులు

కాటేదాన్, న్యూస్‌టుడే: స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో కాటేదాన్ పారిశ్రామికవాడలోని తెలంగాణ ఫుడ్స్ శీతల గిడ్డంగిలో చార్మినార్ జోన్ ఆహార భద్రత అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి ఠాణా పోలీసుల సమక్షంలో అధికారులు దైవనిధి, వెంకటనారాయణ విల్సన్‌తో కలిసి నెయ్యి, వెన్న తయారీ మెటీరియల్‌ను పరిశీలించారు. దాదాపు 7 టన్నుల గేదె పాల ప్యాకెట్లు, 15 వందల లీటర్ల పాలు, 100 కిలోల నెయ్యి ప్యాకెట్లు, 7,280 కిలోల వెన్న డబ్బాలను గుర్తించి వాటిని సీజ్ చేశారు. అలాగే 80 కిలోల మైదా, 25 కిలోల పాలపొడి నిండిన 21 సంచులు స్వాధీనం చేసుకున్నారు. సరుకు నమూనాలు సేకరించి ఆహార భద్రత విభాగానికి అప్పగించామని, గోదాం నిర్వాహణ క్రమంగా ఉందని అధికారి దైవనిధి తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

శంషాబాద్: శంషాబాద్‌లో ఓ ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైంది. ఆర్జీఐఏ పోలీసుల వివరాల ప్రకారం.. బాలిక(16) స్థానికంగా ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. ఈ నెల 25న కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి ఇంటికి రాలేదు. తెలిసిన వారిని, బంధువులను విచారించినా ఆచూకీ దొరకలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

అన్నదాత అభివృద్ధికి సహకారం

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: అన్నదాతల అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అన్ని విధాలా సహకారం అందిస్తుందని షాద్‌నగర్ పీఏసీఎస్ ఛైర్మన్ బక్కన్నయాదవ్ అన్నారు. పీఏసీఎస్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాసభకు ఆయనతో పాటు వ్యవసాయశాఖ ఏడీఏ రాజరత్నం, ఏవో నిశాంత్, డీసీసీబీ షాద్‌నగర్ మేనేజర్ రవికుమార్ విచ్చేసి మాట్లాడారు. రుణమాఫీ పొందిన రైతులతో పాటు కొత్త రైతులకు పంటరుణాలను ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులకు గతంలో కంటే ఎక్కువ రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పీఎంజేజేబీవై, పీఎం ఎస్‌బీవై, బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కుటుంబ నిర్ధారణ కారణంగా రుణమాఫీ జరగని రైతులు శుక్రవారం ఆదార్‌కార్డులతో వ్యవసాయాధికారుల కార్యాలయానికి రావాలని సూచించారు. పీఏసీఎస్, డీసీసీబీతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో చల్లా పాండురంగారెడ్డి, రఘునందన్, సిబ్బంది పాల్గొన్నారు.

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి

మంత్రులకు మార్కెట్ కొత్త కమిటీ సత్కారం



మంత్రి పొన్నంను సత్కరిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని నూతన ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం బంజారాహిల్స్‌లో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ సీహెచ్ భాస్కర్‌చారి, డైరెక్టర్లు అంజయ్య, లక్ష్మి, మచ్చేందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, గణేశ్‌నాయక్, నరసింహ, మధుసూదన్‌రావు, నవరాజ్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌గుప్తా, జైపాల్‌రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

గురువు స్థానం ఎప్పటికీ పదిలం



ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, న్యూస్‌టుడే: కాలం మారినా గురువు స్థానం ఎప్పటికీ పదిలమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. మంచాలలో పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ బాల శంకర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిస్తేనే ఆరోగ్యం



తట్టిఅన్నారంలో రోడ్లను శుభ్రం చేస్తున్న పెద్దఅంబర్‌పేట్ వైస్ ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణరెడ్డి, కౌన్సిలర్లు

పెద్దఅంబర్‌పేట్, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ వైస్ ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణరెడ్డి అన్నారు. తట్టిఅన్నారం, ఆర్కేనగర్ కాలనీలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మథ్యూ జోసెఫ్, కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు, న్యూస్‌టుడే: పండ్లు, కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని ఎంపీడీఓ సరిత అన్నారు. లేమూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముకునూరు పంచాయతీ కార్యదర్శి సుమన్ అన్నారు. గురువారం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం



క్రీడాకారులతో ఆదిభట్ల ఛైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు తదితరులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆదిభట్ల ఛైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్‌లో ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ ఛైర్‌పర్సన్‌గా హేమలత



బాధ్యతలు స్వీకరిస్తున్న హేమలత. చిత్రంలో కమిషనర్ వెంకట్రామ్

మహేశ్వరం, న్యూస్‌టుడే: తుక్కుగూడ పురపాలక ఛైర్‌పర్సన్‌గా బరిగెల హేమలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో అనంత రెడ్డి.. హేమలతతో ప్రమాణ స్వీకారం చేయించారు. 9వార్డు సభ్యుల మద్దతు ఉన్న తానే విజయం సాధించానని ఆమె హైకోర్టును ఆశ్రయించారు. దీంతో అధికారులు హడావుడిగా గురువారం హేమలతతో ఛైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. ఆమె జనవరి 31- 2025 వరకు పదవిలో కొనసాగనున్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రామ్, వైస్‌ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, భాజపా నేత అందెల శ్రీరాములు యాదవ్‌లు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉరుము లేదు.. వర్షం రాలే..

వరద ముంచేసింది!

నీట మునిగిన కాలనీలు.. అవస్థల్లో ప్రజలు



మీర్‌పేట ట్రంక్‌లైను పగిలిన ప్రాంతంలో ప్రవాహం

మీర్‌పేట, న్యూస్‌టుడే: రోజంతా ప్రశాంత వాతావరణం ఉంది.. ఆకాశంలో మేఘాలు లేవు.. ఉరుములు రాలేదు.. వర్షం కురవలేదు.. అయినా, అర్ధరాత్రి వరదనీరు ఒకేసారి పోటెత్తి కాలనీలను ముంచేసిన సంఘటన మీర్‌పేట కార్పొరేషన్‌లో చోటుచేసుకుంది. మంత్రాలచెరువు నుంచి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలోని చందనచెరువు వరకు ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైను బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పొంగింది. ట్రంక్ లైను నుంచి ఉవ్వెత్తున వస్తున్న వరద.. తెల్లవారే సరికి మిథిలానగర్, సత్యసాయినగర్ కాలనీలను ముంచేసింది. నాలుగు అడుగుల ఎత్తు మేర నీరు ఇళ్లల్లో చేరింది. ఇళ్లల్లోని ఫర్నిచర్, ఇతర వస్తువులు తడిసిపోయాయి. ఒకే అంతస్తు ఉన్నవారు ఇళ్లకు తాళాలు వేసి వేరే ప్రాంతాలకు తరలివెళ్లారు. బహుళ అంతస్తుల్లో ఉన్న వారు అందులోనే తెలిసిన వారి ఇళ్లల్లో తలదాచుకున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది.. తెల్లవార్లు ప్రయత్నించినా వరద సమస్యను పరిష్కరించలేకపోయారు. ట్రంక్‌లైనులో పెద్దఎత్తున ఇసుక, ఇతర వ్యర్థాలు అడ్డుపడటం కారణంగా స్థానికులు భావిస్తున్నారు. దీంతోపాటు కొత్తగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం పక్కన పైపు లైను మ్యాన్‌హోల్ పగిలిపోయినట్లు అనుమానిస్తున్నారు. ట్రంక్‌లైనులో అడ్డుగా ఉన్న వ్యర్థాలు, ఇసుక తొలగించడంతో గురువారం మధ్యాహ్నానికి వరద తగ్గుముఖం పట్టింది.

ముందు జాగ్రత్త చర్యలేవి?

మంత్రాలచెరువు కిందిభాగంలో ఉన్న మిథిలానగర్, సత్యసాయినగర్ కాలనీలు 2020 అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు నెలల తరబడి నీటిలో మునిగిపోయిన విషయం తెలిసిందే. రెండు నెలల నుంచి నగరంలో నిత్యం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోనైనా ఇలాంటి ముంపు సమస్య రాకుండా కనీస చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాల్లో అడ్డంకులు ఏర్పడకుండా నిరంతరం తనిఖీ చేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ముంపు సమస్య వచ్చిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారం చూపాల్సిందే..: విజయసింహారెడ్డి, అధ్యక్షుడు, మిథిలానగర్ కాలనీ

మంత్రాలచెరువుకు ఆనుకొని ఉన్న మిథిలానగర్ కాలనీకి వరద ప్రమాదం నివారించేందుకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలి. వర్షాకాలంలో ఎప్పుడు వరద పోటెత్తుతుందోనని కంటి మీద కునుకు లేకుండా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆక్రమణల వివరాలు కోరిన హైడ్రా అధికారులు..

మీర్‌పేట మంత్రాలచెరువుతో పాటు మిథిలానగర్, సత్యసాయినగర్ కాలనీలను గురువారం సాయంత్రం హైడ్రా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రాలచెరువు నుంచి చందనచెరువు వరకు వరదనీరు వెళ్లే మార్గంలో ఆక్రమణల వివరాలు సోమవారం లోపు తమకు ఇవ్వాలని మీర్‌పేట మున్సిపల్ డీఈఈ వెంకన్నను హైడ్రా అధికారులు కోరారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు స్పందించి వచ్చినట్లు డీఈఈ తెలిపారు.



వరదనీటిలో మిథిలానగర్‌కాలనీ



రహదారిపై పారుతున్న వరద



కోతకు గురైన రహదారి

ఇన్‌ఛార్జి ఎంఈవోల నియామకం

మహేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లాలో మండల విద్యాధికారుల కొరతను తీర్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ ముందుకొచ్చింది. పలువురు ప్రధానోపాధ్యాయులను పూర్తి అదనపు బాధ్యతలతో ఆయా ప్రాంతాల్లో ఇన్‌ఛార్జి ఎంఈవోలుగా భర్తీ చేసింది. హయత్‌నగర్‌కు కె.శ్రీనివాసులు, ఇబ్రాహీంపట్నం-హీరియనాయక్, సరూర్‌నగర్- ఆర్.బాసు, అబ్దుల్లాపూర్‌మెట్- జగదీశ్వర్(కుత్బుల్లాపూర్), ఆమన్‌గల్- పి.పాండు, బాలాపూర్-ఎ.కృష్ణయ్య(జిల్లెలగూడ), కడ్తాల్-సత్యనారాయణ(రావిచేడ్), కందుకూరు- హచ్.నర్సింహా(లేమూర్), మాడ్గుల-సర్దార్(అవుర్‌పల్లి), మహేశ్వరం-కస్నానాయక్(కొళ్లపడకల్), మంచాల- ఎం.రాందాస్(పెరికిరాల తండా), తలకొండపల్లి-చంప్లానాయక్(కొనాపూర్), యాచారం- ఎ.పాండురంగారెడ్డి(గున్‌గల్)లను ఇన్‌ఛార్జి ఎంఈవోలుగా నియమితులయ్యారు.

30న రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న ఉదయం 7 గంటల నుంచి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మైదానంలో జిల్లాస్థాయిలో అండర్ 14, 16, 18, 20 విభాగంలో బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలు, రాష్ట్రస్థాయి ఎంపికలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పరుగు పందెం, జంపింగ్, త్రోయింగ్ పోటీలు ఉంటాయన్నారు. ఉత్తమ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారన్నారు. వివరాలకు 9703838987 నంబర్‌ను సంప్రదించవచ్చు.

మందుల పంపిణీ

తలకొండపల్లి, న్యూస్‌టుడే: పాతకోట తండాలో ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో 174 మందికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

● ఖానాపూర్, పడమటితండా, పాతకోటతండా, గర్విపల్లి గ్రామాల్లో గురువారం వైద్యులు కార్మికులకు వైద్యపరీక్షలు చేశారు. వైద్యురాలు స్నేహ, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంపీవో రఘు పాల్గొన్నారు.

స్థలాన్ని ఆర్టీసీకి అప్పగించండి

యాచారం: మండలం మాల్‌లో పాత బస్టాండును ఇబ్రహీంపట్నం డీఎం వెంకటనర్సప్ప గురువారం పరిశీలించారు. ఈ స్థలాన్ని ఆర్టీసీకి అప్పగిస్తే అభివృద్ధి చేస్తామని స్థానికులకు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: ? అబ్దుల్లాపూర్‌మెట్‌లో రహదారిపై మురుగు నిలిచిపోయింది. వాహనదారులు అవస్థలు పడాల్సి వస్తోంది.
– రాజేశ్, విద్యార్థి

✓ సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– శ్రీనివాస్, కార్యదర్శి, అబ్దుల్లాపూర్‌మెట్

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: ? సాగర్ రహదారి నుంచి కమ్మగూడ గ్రామం వెళ్లే దారిలో పైపులైను పనులు నిలిపివేశారు.
–సంతోష్, వాహనదారుడు

✓ పనులు పూర్తి చేస్తాం. –వినయ్‌కుమార్, మేనేజర్, జలమండలి

కాలనీలు ఇలా.. కాలు పెట్టేదెలా?



పెద్దఅంబర్‌పేట్ పురపాలిక న్యూస్‌టుడే: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలో అనేక కాలనీల్లో రోడ్లు చిన్న వర్షం వచ్చినా మునుగుతున్నాయి. గుంతలు పడి అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. కుంట్లూర్ జయప్రకాశ్‌నగర్ కాలనీలో రహదారి మురుగు నీటితో నిండింది. దీంతో ప్రయాణికులు ఇతర మార్గాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నీటి గుంతలో పడి యువకుడి మృతి



సుప్రిత్‌రెడ్డి

వెల్దండ గ్రామీణం, న్యూస్‌టుడే: నీటి నిల్వ గుంతలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామానికి చెందిన యువకుడు బెక్కరి సుప్రిత్‌రెడ్డి (22) కుటుంబానికి వెల్దండ మండలం కుప్పగండ్లలో పొలం ఉంది. గురువారం సాయంత్రం పొలం పనులకు వచ్చిన ఆయన పశువుల దాహార్తి తీర్చే క్రమంలో నీటి నిల్వ గుంతలో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. సాయంత్రం వరకు సుప్రిత్‌రెడ్డి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెదకగా నీటి నిల్వ గుంతలో విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి బయటకు తీశారు. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

ఐలమ్మ మార్గం.. అనుసరణీయం



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న డీఆర్వో సంగీత



బడంగ్‌పేటలో మేయర్ పారిజాత



ఇబ్రహీంపట్నంలో ఛైర్మన్ స్రవంతి, నాయకులు



యాచారంలో కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి

మహేశ్వరం, బాలాపూర్, ఆర్కేపురం, యాచారం, మంచాల, తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల్, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్, ఆదిభట్ల, తుర్కయంజాల్, న్యూస్‌టుడే: మహిళల ఆత్మాభిమానానికి, గౌరవానికి, తెగువకు ప్రతిరూపం చాకలి ఐలమ్మ అని పలువురు కొనియాడారు. ఆమె చూపిన చొరవను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, ఆయా ప్రాంతాల రజక సంఘం నాయకులు.. ఐలమ్మ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు. ● ఐలమ్మ జయంతిని గురువారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారిణి సంగీత పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.



కమ్మగూడ వివేకానంద కూడలిలో..



ఆర్కేపురంలో టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి



కడ్తాల్‌లో...



కందుకూరులో..

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను ఇబ్రహీంపట్నం పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ రామకృష్ణ కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నంకు చెందిన బోళ్ల వంశీధర్, ఖానాపూర్‌కు చెందిన చెరుకుపల్లి కృపాకర్‌రెడ్డి, తొర్రూర్ గ్రామానికి చెందిన పగడాల నితిన్ స్నేహితులు. దూల్‌పేట్ నుంచి వీరు గంజాయి తీసుకొచ్చి.. కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నారు. వీరి నుంచి వందగ్రాముల గంజాయి, మూడు చరవాణులు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

అక్రమ కట్టడాలపై ఫిర్యాదు

బాలాపూర్, న్యూస్‌టుడే: గుర్రంగూడ చౌరస్తా నుంచి నాదర్‌గుల్ వచ్చే రహదారిలో ఆక్రమణలు ఉన్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ జి.లక్ష్మారెడ్డి.. టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం వినతిపత్రం అందజేశారు.

దిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్‌కు పురస్కారం



తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలోని దిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్‌కు 'ద డైనమిక్ స్కూల్స్-2024' అవార్డు దక్కినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతీ రాంప్రసాద్ తెలిపారు.

కోతకు గురైనా నిర్లక్ష్యమేనా?



అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారుల్లో గుంతలు ఏర్పడ్డాయి. అంచులు కోతకు గురయ్యాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం గ్రామ పరిధి శివాజీ చౌక్ వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్‌లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని బొడ్రాయి కూడలిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. తుప్పు పట్టి కూలడానికి సిద్ధంగా ఉంది. ప్రమాదం జరగక ముందే స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఎన్నికలు అక్టోబరు 27న

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర కమిటీకి అక్టోబరు 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఐఎంఏ ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసింది. గురువారం కోఠిలోని ఐఎంఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల కమిషన్ ఛైర్మన్ గా డా.పి.విజయ్‌చందర్‌రెడ్డి, కన్వీనర్ గా డా.విజయేంద్ర రెడ్డి, సభ్యులుగా డా.ఆర్.సాయికుమార్‌లను నియమించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.విజయ్‌చందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి అక్టోబరు 10 వరకు కొనసాగుతుందని, అక్టోబరు 11న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15 వరకు ఉపసంహరణ, 16న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడిస్తామన్నారు. 27న రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అనంతరం అదే రోజు రాత్రి 7:30 గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 76 శాఖలకు సంబంధించి సుమారు 20,000 మంది సభ్యులు పోలింగ్‌లో పాల్గొంటారన్నారు. ఐఎంఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ కౌశల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

తలకొండపల్లి, న్యూస్‌టుడే: విశ్వకర్మ కౌశల్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భాజపా సీనియర్ నాయకుడు బక్కి కుమార్ తెలిపారు. పుల్‌సింగ్‌తండాలో గురువారం ఈ పథకం నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

తాగునీటి సరఫరాపై శిక్షణ

యాచారం: ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో వాటర్‌మెన్‌ల పాత్ర కీలకమని మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ చంద్రమౌళి అన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో వాటర్‌మెన్‌లకు ప్రత్యేక శిక్షణ గురువారం నిర్వహించారు. ఎస్‌ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వర్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

తెలుగుతల్లి కంఠాభరణం ఘంటసాల



పురస్కార గ్రహీతలతో అతిథులు

రవీంద్రభారతి: తెలుగుతల్లి కంఠాభరణం ఘంటసాల వెంకటేశ్వరరావు అని వక్తలు కొనియాడారు. గురువారం రాత్రి రవీంద్ర భారతిలో ఘంటసాల ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో డా.అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. అకాడమి అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వరప్రసాద్ గురూజీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాకతీయ వర్సిటీ విశ్రాంత ప్రొ.తిరుపతయ్య, గాయకుడు ప్రభాకర్ (భద్రాద్రి), శంకర్ ప్రసాద్ (ముంబయి), న్యాయవాది రంగనాథ్, గాయకుడు వై.వి.రమణ (భీమవరం), లీగల్ అడ్వయిజర్ నాగరఘులకు పురస్కారాలు ప్రదానం చేశారు. సభలో భద్రాచలానికి చెందిన జగదీష్, రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, ఘంటసాల సంగీత కళాశాల (మహబూబ్‌నగర్) జగదీశ్వర్ మాట్లాడారు.

భవిష్యత్తు భారత్ ప్రమాణాలదే: కలెక్టర్



కలెక్టర్‌కు జ్ఞాపిక ఇస్తున్న బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్

సోమాజిగూడ, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ప్రపంచ దేశాలన్నీ భారతీయ ప్రమాణాలపై ఆధారపడే రోజు వస్తుందని, నాణ్యతకు చిరునామాగా మన దేశం మారుతుందని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. ఆ దిశగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. గురువారం సోమాజిగూడలోని క్షత్రియ హోటల్‌లో జరిగిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. తాత్కాలిక ప్రయోజనాల కోసం నాసిరకం సరకు తయారు చేస్తే అది మానవాళి భవిష్యత్తు మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతుంది. బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్, అధికారులు డా.శ్రీకాంత్, సుజాత, తన్నీరు రాకేశ్, అభిసాయి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య)

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

షేక్‌పేట, న్యూస్‌టుడే:

? షేక్‌పేట ఓయూ కాలనీ శ్రీలక్ష్మి ఫుడ్స్-వెస్టన్ ప్లాజా రోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.
– రాయప్రోలు శర్మ, ఓయూ కాలనీ

✔ త్వరలోనే తారుతో మరమ్మతులు చేయిస్తాం. రోడ్డు పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.
–మోహన్‌రావు, ఏఈ, జీహెచ్ఎంసీ

ఇందిర నగర్.. గవర్నర్ నజర్

• 'స్వచ్ఛతా హీ సేవ'కు ఎంపిక
• నేడు సందర్శించనున్న జిష్ణుదేవ్ వర్మ

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఖైరతాబాద్‌లోని ఇందిర నగర్ బస్తీ రూపు మారనుందా? అంటే అవుననే వినిపిస్తోంది. బస్తీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్న భావన కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖలు మమేకమవుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రథమ పౌరుడు, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఖైరతాబాద్‌లోని ఇందిర నగర్ బస్తీని ఎంపికచేసుకున్నారు. దీంతో రాజ్‌భవన్ అధికారుల బృందం బుధవారం బస్తీని సందర్శించి అక్కడి సమస్యలు, ఎన్ని ఇళ్లు ఉన్నాయి. బస్తీ ఎప్పుడు ఏర్పడింది, ఎన్ని కుటుంబాలు ఉంటాయని ఆరా తీశారు. శుక్రవారం (నేడు) బస్తీని గవర్నర్ సందర్శించి 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో పాల్గొననున్నారు.

బస్తీ స్వరూపం

ఏర్పాటు	1965
మొత్తం బ్లాకులు	18
ప్రతి బ్లాక్‌కు అంతస్తులు	3
ప్రతి అంతస్తుల్లో నివాసాలు	6
ఒక్కోబ్లాక్‌లో నివాసాలు	18
మొత్తం ఇళ్లు	324
జనాభా సుమారుగా	1600
విశాలమైన రోడ్లు	4



ఖైరతాబాద్‌లోని ఇందిరనగర్ బస్తీ

ఆక్రమణలతో..

ఇందిర నగర్ బస్తీ ఏర్పడేటప్పటికి ఖైరతాబాద్‌లో ఇతర బస్తీలు లేవు. కొంత దూరంగా ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్, ఖైరతాబాద్ గ్రంథాలయం, దాని పరిసరాల్లో చిన్న ఇళ్లు ఉండేవి. విశాలమైన నాలుగు వీధులతో ఉన్న బస్తీలోని నివాసితుల కుటుంబ సభ్యుల సంఖ్య క్రమంగా పెరగడంతో అదనపు నిర్మాణాలు చేపట్టారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లోని వారు రోడ్డును ఆక్రమిస్తే, రెండో అంతస్తులోని కొందరు పైన మరో అంతస్తు నిర్మించుకున్నారు. దీంతో దాదాపు దాదాపు 100 నివాసాలు ఎక్కువయ్యాయి. వీధులు కుంచించుకుపోయాయి. ప్రస్తుతం జనాభా రెట్టింపు అయ్యింది. సుమారు 3వేల మంది నివాసం ఉంటున్నారు.

సమస్యలు అనేకం..

● ప్రధాన సమస్య డ్రైనేజీ. పాత పైపులు పెరిగిన జనాభాకు సరిపోక నిత్యం లీకవుతూ తాగునీటిరు కలుషితం అవుతోంది. ● వీధి దీపాలకు స్తంభాలు ఉన్నా సగం దీపాలు వెలగడం లేదు. ● బస్తీ నిర్మాణం తర్వాత వీధుల్లో లారీలు తిరిగేవి. నేడు అంబులెన్స్ రావాలన్నా ఇబ్బందికరమైన పరిస్థితి ● ఇళ్ల నిర్మాణం జరిగి 60 ఏళ్లు కావడంతో భవనాలన్నీ శిథిలావస్థకు చేరాయి. ● భారీ వర్షాలు కురిస్తే పలు చోట్ల గోడల్లో నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇళ్లలో నీరు చేరుతోంది.

మార్పుపై ఆశలు..

నగరంలో అనేక బస్తీలు ఉన్నా గవర్నర్ ఇందిరనగర్ బస్తీని ఎంపిక చేసుకోవడంతో స్థానికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎంతో కాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. భవనాలన్నీ శిథిలావస్థకు చేరడంతో కొత్తగా నిర్మించేలా ప్రభుత్వానికి గవర్నర్ సూచనలు చేస్తారని ఆశిస్తున్నారు.

జనసేన నేతల మౌనదీక్ష

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయమై సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా తెలంగాణ నాయకుల ఆధ్వర్యంలో గురువారం లిబర్టీలోని తితిదే వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం మౌనదీక్ష చేపట్టారు. అంతకుముందు జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి వేమూరి శంకర్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం ఆధ్వర్యంలో ఆలయాన్ని శుద్ధి చేశారు.





యూపీలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ సమావేశాలు 28 నుంచి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జాతీయ సమావేశాల్లో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్‌డబ్ల్యూ వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి మూడు రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లోని మథురలో జరుగనున్నాయని తెలిపారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్‌గా మార్చాలని, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ పింఛను విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్లపై ఈ సమావేశాల్లో చర్చిస్తామన్నారు.

జైనూర్ ఘటనలో పోలీసుల వైఫల్యం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన ప్రజల మధ్య విద్వేషాలు కలిగించేదిగా ఉందని పలువురు సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు. అక్కడ పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని ప్రొ.పద్మజాషా పేర్కొన్నారు. పలువురు సామాజిక కార్యకర్తలతో ఈనెల 14, 19వ అక్కడ పర్యటించామని తెలిపారు. గురువారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ.. గిరిజన మహిళ కుటుంబంలో జరిగిన గొడవను హిందూ, ముస్లిం వివాదంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పీఓడబ్ల్యూ సంధ్య మాట్లాడుతూ.. జైనూర్‌లో భాజపా, ఆర్‌ఎస్ కారణంగా అభద్రతా భావం నెలకొందన్నారు. ఘటనకు ప్రభుత్వం, భాజపా బాధ్యత వహించాలన్నారు. సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు శారా మాథ్యూ, కనీజ్ ఫాతీమా, ఎస్క్యూ మసూద్, అన్సార్ తదితరులు ఉన్నారు.

నాటక దర్శకుడు జమ్మలమడక రమణ కన్నుమూత



నారాయణగూడ, న్యూస్‌టుడే: ప్రముఖ నాటక దర్శకుడు జమ్మలమడక రమణ ప్రభు (75) వృద్ధాప్య సమస్యలతో తతవిద్యానగర్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. పలు నాటకాలకు దర్శకత్వం వహించిన ఆయన బాల్యం నుంచే రంగస్థలం మీద బాల నటుడిగా అడుగులు వేశారు. తొలుత యువభారతి సంస్థ ద్వారా నాటకాల్లో నటించారు. నాట్యాంజలి నాటక సంస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది కళాకారులను తీర్చిదిద్దారు. రాజమండ్రిలో నిర్వహించిన పోటీలలో హైదరాబాద్ ఆర్టీసీ రంగస్థల విభాగం ఆర్ట్స్‌కో తరపున ప్రదర్శించిన 'మృత సంజీవని' నాటకానికి నంది బహుమతి అందుకున్నారు. జీవితం చివరి వరకు నాటకాలకు దర్శకత్వం వహిస్తూనే వచ్చారు. కోట శ్రీనివాసరావు, సుబ్బరాయశర్మ, ఎల్బీ శ్రీరామ్, నిట్టల శ్రీరామమూర్తి, అమరేంద్ర, విద్యాసాగర్ వంటి నటులతో కలిసి నటించారు. కుమారుడు అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరువాత 27న శుక్రవారం ఆల్వాల్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

హెచ్‌సీఎల్ సైక్లథాన్ డిసెంబరు 30న



జెర్సీని ఆవిష్కరిస్తున్న జయేష్ రంజన్, చిత్రంలో అభిషేక్ మిశ్రా, రజత్ చందోలియా తదితరులు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: హెచ్‌సీఎల్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ సైక్లింగ్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిసెంబరు 15న 'హెచ్‌సీఎల్ సైక్లథాన్- 2024' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో రాష్ట్ర ఐటీశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి జయేష్ రంజన్ ఈ పోటీల జెర్సీని ఆవిష్కరించారు. హెచ్‌సీఎల్ గ్రూప్ ఉన్నతాధికారి రజత్ చందోలియా, ఈవెంట్ డైరెక్టర్ అభిషేక్ మిశ్రా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) ఉపాధ్యక్షుడు పి.మల్లారెడ్డి పోటీల వివరాలు వెల్లడించారు. నవంబరు 30 కల్లా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ డా. ఏవీకే మోహన్, సైక్లిస్టులు పాల్గొన్నారు.

ఆయుష్‌ను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి



మాట్లాడుతున్న కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి భావనా సక్సేనా

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: ఆయుష్ పరిధిలోని అన్ని వైద్య విధానాలను ప్రజలకు చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయుష్ శాఖ సంయుక్త కార్యదర్శి భావనా సక్సేనా అన్నారు. ఎర్రగడ్డలోని యునానీ పరిశోధన కేంద్రం ఆడిటోరియంలో సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యూనాని మెడిషన్ ఆధ్వర్యంలో సైంటిస్టు లెవల్-1 రీసెర్చ్ మెథడాలజీ, మానవ వనరుల అభివృద్ధి కోర్ రిసెర్చ్ కార్యక్రమాలపై రెండు రోజులు జాతీయ సదస్సును గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గౌరవ అతిథిగా సెంటిఫిక్ అడ్వజరీ కమిటీ ఛైర్మన్ ఆచార్య అసిమ్ అలీఖాన్, సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిషన్ మాజీ డైరెక్టర్ డా.ఎం.ఎ.వహీద్, సెంట్రల్ కౌన్సిల్ రిసెర్చ్ యునానీ మెడిషిన్ డైరెక్టర్ జనరల్ డా.ఎన్.జహీర్ అహ్మద్, నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ హైదరాబాద్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డా.యూనిస్ ఇఫ్తాకర్ మున్షి యునాని అభివృద్ధికి చేపట్టాల్సిన పరిశోధనలపై చర్చించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది ప్రతినిధులు, పరిశోధకులు పాల్గొన్నారు

ఆసుపత్రి ఏజీఎం ఇంట్లో ఆభరణాలు చోరీ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఓ కార్పొరేట్ ఆసుపత్రి ఏజీఎం ఇంట్లో చోరీ జరిగింది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందినగర్‌లో యశోద ఆసుపత్రిలో అడ్మిన్ ఏజీఎంగా పని చేసే మాజిద్ హబీబ్ ఖాన్ నివసిస్తున్నారు. ఓ ప్రైవేటు సంస్థ పనిచేసే ఆయన భార్య విధులకు వెళ్లగా మాజిద్ ఇంటికి తాళం వేసి తాళం చెవి తలుపు పక్కన కిటికీ వద్ద షూలో పెట్టి విధులకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం ఇంటికి తిరిగివచ్చిన భార్య లోపలికి వెళ్లి చూడగా అల్మారాలో దాచిన మూడు జతల చెవిదిద్దులు, బంగారు ఉంగరం పలు వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. బుధవారం రాత్రి మాజిద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాలసీ బజార్ పేరిట టోకరా

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: పాలసీ బజార్ పేరిట మోసానికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో నివసించే మహమ్మద్ అబ్దుల్ రహమాన్‌కు సెప్టెంబరు 12న కారు బీమా పునరుద్ధరణకు పాలసీ బజార్ నుంచి అని ఒక అగంతకుడు సందేశం పంపాడు. దీంతో రూ.12,510 అతడు సూచించిన గూగుల్ పే నంబరుకు పంపాడు. ప్రతిగా పునరుద్ధరించిన పాలసీ కాపీ వాట్సాప్‌కు వచ్చింది. అయితే అందులో వివరాలు సరిగా నమోదు కాకపోవడంతో అతడిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. పాలసీబజార్‌ను సంప్రదించగా తమ వద్ద ఎలాంటి పాలసీ పునరుద్ధరణ జరగలేదని తేల్చిచెప్పారు. దీంతో మోసానికి గురైనట్లు గుర్తించి సైబర్ క్రైమ్, బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కంటోన్మెంట్ స్థలం సమీపంలో నిర్మాణాలు.. ఇద్దరిపై కేసు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా మెహదీపట్నం ఆర్మీ కంటోన్మెంట్ స్థలానికి సమీపంలో నిర్మాణాలు చేపడుతున్న ఇద్దరిపై లెఫ్టినెంట్ కల్నల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహదీపట్నంలోని డిఫెన్స్ స్థలానికి 55 మీటర్ల దూరంలో నిర్మాణాలకు అనుమతి లేదు. అలా నిర్మాణాలు చేపట్టాలంటే జీహెచ్ఎంసీ, స్థానిక మిలటరీ విభాగం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 సయ్యద్ నగర్ ఫస్ట్ ల్యాన్సర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ హమీద్, ఆయేషా సుల్తానా నిర్మాణాలు చేపట్టారు. ఆర్మీ కంటోన్మెంట్ హవాల్దార్ అజాజ్ అహ్మద్ బంజారాహిల్స్ ఇద్దరిపై వేర్వేరుగా ఫిర్యాదు చేయగా, జీహెచ్ఎంసీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.24,420 విలువైన విదేశీ సిగరెట్ల స్వాధీనం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్న సూపర్ మార్కెట్ యజమానిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్‌కాలనీలోని 'యశ్‌దీప్ సూపర్‌బజార్'లో విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్టోర్‌పై పోలీసులు దాడి చేసి దాదాపు రూ. 24,420 విలువైన సరకు స్వాధీనం చేసుకున్నారు. యజమాని యశ్వంత్ ఉపాధ్యాయపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెడ్‌కానిస్టేబుల్ అదృశ్యం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: యూసుఫ్‌గూడలోని మొదటి పటాలంలో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ అదృశ్యమైన ఘటన ఇది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. పోతనపల్లి వెంకటేశం 23 ఏళ్ల మొదటి పటాలంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఆరు నెలలుగా ఆరోగ్యం బాగోలేకపోవడంతో విధులకు హాజరుకావడం లేదు. ఈనెల 13న సొంతూరికి వెళ్లి 18న తిరిగి వచ్చాడు. 20న ఇంట్లోంచి వెళ్లి తిరిగిరాలేదు. చరవాణిలో అందుబాటులో లేకపోవడంతో అతడి భార్య పవిత్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణలో వృద్ధి రేటు అధికం



విద్యార్థులు రూపొందించిన వాహనాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: దేశంలో తెలంగాణలోనే అత్యధికంగా వృద్ధిరేటు ఉందని, విశ్వనగరంగా మారిన హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రపంచస్థాయి పరిశ్రమలు తరలివస్తున్నాయని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల (ఎంజేసీఈటీ)లో గురువారం 'కమ్మెన్స్‌మెంట్ డే' ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయస్థాయి రేసింగ్ పోటీలైన 'సుప్రా- 2024'లో పాల్గొనేందుకు కళాశాల విద్యార్థులు రూపొందించిన ఆల్ టెర్రెయిన్ వెహికల్‌ను మంత్రి ఆవిష్కరించి విద్యార్థులను అభినందించారు. ఎస్‌యూఈఎస్ గౌరవ కార్యదర్శి జాఫర్ జావేద్, ఎంజేసీఈటీ ప్రిన్సిపల్ డా. మహీపాల్ సింగ్ రావత్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

వెంగళ్‌రావునగర్: హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్స్ కరాటే పోటీల్లో మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాల పదోతరగతి చదవుతున్న ఎస్.ప్రియ పాల్గొని అండర్-17 విభాగంలో కాంస్య పతకం సాధించింది. పాఠశాల డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపల్ గీత, ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.





14 రోజుల శిశువు గుండెకు రక్షణ

నిమ్స్, న్యూస్‌టుడే: పద్నాలుగు రోజుల చిట్టి గుండెకు రక్షణ కల్పించారు వైద్యులు. పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో బ్రిటన్ వైద్యుడు రమణ దన్నపనేని సారథ్యంలో చిన్నారుల గుండె శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయి. బాబు 12 రోజులు ఉన్న సమయంలోనే గుండె నుంచి శరీరానికి సరఫరా అయ్యే రక్తనాళాలు మూసుకుపోవడంతో రక్తం సక్రమంగా సరఫరా కావడం లేదని కుటుంబీకులు ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరీక్షించి అడ్మిషన్ చేసుకున్న వైద్యులు గురువారం నిర్వహించిన శస్త్ర చికిత్సల్లో(14 రోజులు) చిన్నారికి విజయవంతంగా శస్త్ర చికిత్సను పూర్తిచేసి రక్తనాళాలను మెరుగుపరిచారు. అంతే కాకుండా ఎనిమిది నెలల చిన్నారి, ఏడాది పాప(నీలం రంగు, గుండె రంధ్రం), మరో చిన్నారితో మొత్తం నలుగురికి చికిత్సలు పూర్తయినట్లు కార్డియోథొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు చెప్పారు. అందరి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.

తాజ్‌కృష్ణలో లేబుల్ లవ్ ప్రదర్శన



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణ హోటల్ ఆవరణలో లేబుల్ లవ్ 6 ప్రదర్శన గురువారం ప్రారంభమైంది. పండుగల నేపథ్యంలో లైఫ్‌స్టైల్ ఉత్పత్తులకు ప్రాధన్యమిస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. బంగారు ఆభరణాలు, ఇతర ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. దీపావళి పండుగకు సంబంధించిన అలంకార ఉత్పత్తులు ఉన్నాయి. ఈనెల 28 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకురాలు శశినెహతా తెలిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 8 వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి



తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి మహమూద్ అలీ, భారాస నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ ధీరవనిత దివంగత చాకలి ఐలమ్మ అని వక్తలు కొనియాడారు. ఆమె జయంతి సందర్భంగా ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం, బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్, పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో, ఫిల్మ్‌నగర్, వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్ మార్కెట్ సమీపంలో నిర్వహించి కార్యక్రమాల్లో ఐలమ్మకు నివాళులు అర్పించారు.

– న్యూస్‌టుడే, ఖైరతాబాద్, బంజారాహిల్స్, ఫిలింనగర్, నిమ్స్, వెంగళ్‌రావునగర్



ముగిసిన సంగీత నృత్య పోటీలు



తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో, సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో 49వ జాతీయ స్థాయి సంగీత నృత్య పోటీలు రవీంద్రభారతిలో ఘనంగా ముగిశాయి. ప్రభుత్వ పూర్వ సలహాదారు, డా. కె.వి.రమణాచారి, సంగీత నాటక అకాడమి ఛైర్‌పర్సన్ ప్రొ. అలేఖ్య పుంజాల మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ యు.వి.ఎల్.ఆనంద సభకు అధ్యక్షత వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

– న్యూస్‌టుడే, రవీంద్రభారతి

'క్రమబద్ధీకరణ చేసే వరకు కొత్తగా భర్తీలొద్దు'



హాజరైన ఆర్టిజన్లు, మాట్లాడుతున్న కె.ఈశ్వర్‌రావు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్లుగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఏ ఇతర పోస్టుల భర్తీ చేయొద్దని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ భారీ ధర్నా నిర్వహించింది. జేఏసీ ఛైర్మన్ ఈశ్వర్‌రావు మాట్లాడారు.. విద్యుత్ సంస్థల్లో 2017లో 23,667 మంది కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్ పేరుతో నియామకం చేయగా ప్రస్తుతం వీరి సంఖ్య 19,587కు చేరిందన్నారు. ఆర్టిజన్‌గా దాదాపు 20 నుంచి 25ఏళ్ల పాటు పనిచేసే పదవీ విరమణ పొందితే వారికి ఇచ్చేది రూ. 80వేలు అని ప్రశ్నించారు. అందుకోసం కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, విద్యార్హతలను బట్టి వారికి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో జేఏసీ నాయకులు ఎంఏ వజీర్, సదానందం, కార్మికులు పాల్గొన్నారు.

తొలి ఏఐ సహాయక చికిత్స విభాగం ప్రారంభం



వాస్కులర్ విభాగం ప్రారంభిస్తున్న అయ్యన్నపాత్రుడు, తుమ్మల నాగేశ్వర్‌రావు, జానారెడ్డి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: వెరికోస్ వెయిన్ చికిత్స కోసం మొదటి ఏఐ(కృత్రిమ మేధ) ఆధారిత వాస్కులర్ విభాగాన్ని జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో గురువారం తెలుగు రాష్ట్రాలకు చెందిన అధికార పార్టీ నేతలు ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఈ విభాగాన్ని ఆవిష్కరించిన వారిలో ఉన్నారు. ఏఐ ఆధారిత సేవలను అపోలోశ్రీకి విస్తరించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందన్నారు. ఆసుపత్రి సీనియర్ డాక్టర్ సుపర్ణ డా.సంపత్ వరిత్య పాల్గొన్నారు.

కాలేయానికి 'ఎరాస్' విధానంలో చికిత్స

బంజారాహిల్స్: కాలేయానికి ఎరాస్ వైద్య విధానంలో చికిత్స అందించిన బంజారాహిల్స్‌లోని సౌత్ ఏషియన్ లివర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు డా. టామ్ చెరియన్ తెలిపారు. గురువారం ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీవితం కాలేయ శస్త్రచికిత్స చేయించుకున్న రోగి ఓంకార్‌తో కలిసి మాట్లాడారు.

రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోంది: భారాస

ఫిల్మ్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ రాజ్యం నడుస్తోందని భారాస నాయకులు దేవిప్రసాద్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. * రాష్ట్ర ప్రభుత్వం రామప్ప దేవాలయం దగ్గర బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు రహస్యంగా ప్రయత్నాలు చేస్తోందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ఆరోపించారు.

గోతెజంత్రంలో వార్షికోత్సవ వేడుకలు

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని జర్మన్ సాంస్కృతిక, అధ్యయన సంస్థ గోతెజంత్రం 20వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోతెజంత్రంలో వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆ సంస్థ వర్గాలు వెల్లడించాయి. ఉదయం 10.30 నుంచి రాత్రి 7 గంటల వరకు 'బి లాంగ్ అండ్ బియోండ్', 'ఈకో- మేలా' పేరిట విభిన్న అంశాల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయి.

అందరం స్వచ్ఛత పాటిస్తాం

ఖైరతాబాద్: అందరం స్వచ్ఛత పాటిస్తామని నెక్లెస్ రోడ్డులోని ఐమ్యాక్స్ థియేటర్ ఎదుట గల లేక్‌వ్యూ పార్కులో వాకర్లు ప్రతిజ్ఞ చేశారు. జీహెచ్ఎంజీ నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యాక్రమంలో భాగంగా బస్తీలు, కాలనీలు, పార్కుల్లో అవగాహన కల్పించారు.

రాజ్యాధికారం సాధించినప్పుడే బీసీల అభివృద్ధి



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న, రాజేందర్ తదితరులు

నారాయణగూడ: రాజ్యాధికారం కోసం బీసీ కులాలన్నీ సంఘటితమై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం-రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బోల్ల శివశంకర్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఎల్.రమణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కందగట్ల స్వామి పాల్గొన్నారు.

అసోం మున్సిపల్ వ్యవస్థపై పరిశీలన: డిప్యూటీ మేయర్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి కార్పొరేటర్లతో కలిసి అసోం సీఎం హిమంత బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిశారని గురువారం జీహెచ్ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది. మున్సిపల్ పరిపాలనలో సంస్కరణలు, నగరాభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చ జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ పరిణామాలు, పర్యావరణ అనుకూలతలు, నగర పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగం అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. నగరాల్లో సమగ్ర శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, నీటిపారుదల వంటి అంశాల్లో అసోం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించామని డిప్యూటీ మేయర్ శ్రీలత తెలిపారు.

నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి మెరుగు



చెత్త ఊడుస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చిత్రంలో నిమ్స్‌మే డీజీ డా.గ్లోరీస్వరూప

బోరబండ, న్యూస్‌టుడే: యువత విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చునని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యూసుఫ్‌గూడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నిమ్స్‌మేలో గురువారం నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గ్రామీణ యువత అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద వివిధ అంశాలలో శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను అందచేసిన ఆయన పీఎంకేవీవై బ్రాండ్ టీ-షర్టులను విడుదల చేశారు. అనంతరం నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డా. గ్లోరీస్వరూప, సంస్థ ఉద్యోగులతో కలిసి చెత్త తొలగించారు. కార్యక్రమ సమన్వయకర్త వి.స్వప్న పాల్గొన్నారు.

త్రీడీ ఏఎం సాంకేతికతతో రక్షణ ఉత్పత్తులు



జ్యోతి వెలిగిస్తున్న సమీర్ వి.కామత్, అనిల్ కకోద్కర్, ఇంద్రనీల్ మన్నా, జైతీర్థ్ ఆర్ జోషి, జి.ఏ.మూర్తి, యు.రాజబాబు

ఈనాడు, హైదరాబాద్: రక్షణ ఉత్పత్తుల తయారీలో త్రీడీ వంటి అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్(ఏఎం) సాంకేతికత కీలకం కాబోతుందని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి.కామత్ అన్నారు. హైదరాబాద్ కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఎల్‌లో గురువారం మొదలైన రెండురోజుల 11వ ఇంజినీర్స్ సదస్సు-24లో ఆయన గౌరవ అతిథిగా మాట్లాడారు. ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్(ఐఎన్ఏఈ) సహకారంతో ఏర్పాటు చేసిన సదస్సును అంతకు ముందు అణు ఇంధన కమిషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ ప్రారంభించారు. జాతీయ వ్యూహాత్మక ప్రాధాన్యతలు- రక్షణ అవసరాల్లో అడిటివ్ సాంకేతికత, రక్షణ ఉత్పత్తుల తయారీ సాంకేతికత అంశాలపై సదస్సులో చర్చించారు. వ్యూహాత్మక వ్యవస్థల రక్షణ తయారీలో ఎదురవుతున్న సవాళ్ల గురించి డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ యు.రాజబాబు వివరించారు. ఐఎన్ఏఈ అధ్యక్షుడు ఆచార్య ఇంద్రనీల్ మన్నా అధ్యక్ష ప్రసంగం చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌లో చురుకైన భాగస్వామ్యం, ఉత్పాదక చర్చలకు సదస్సు వేదికగా నిలుస్తుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందేశాన్ని ఆ సందర్భంగా సదస్సు కన్వీనర్ డాక్టర్ జైతీర్థ్ ఆర్ జోషి చదివి విన్పించారు. సమావేశాలకు శాస్త్రవేత్తలు డాక్టర్ జి.మధుసూదన్‌రెడ్డి, జె.జె.యాదవ్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జి.ఏ.మూర్తి స్వాగతోపన్యాసం చేశారు.

30లోగా అస్తికలు తీసుకువెళ్లండి

షేక్‌పేట, న్యూస్‌టుడే: రాయదుర్గం వైకుంఠ మహాప్రస్థానం (జూబ్లీహిల్స్ రోడ్డు)తో పాటు బంజారాహిల్స్ (పంజాగుట్ట విద్యుత్తు దహన వాటిక)లో అంత్యక్రియలు నిర్వహించి ఎంతో కాలంగా అక్కడే వదిలివేసిన అస్తికలను సంబంధీకులు ఈనెల 30లోగా తీసుకెళ్లాలని మహాప్రస్థానం ట్రస్ట్ గురువారం ఓ ప్రకటనలో కోరింది. లేని పక్షంలో తామే గత ఏడాది మాదిరిగానే అక్టోబరు 2న మహాలయ అమావాస్య రోజు పూజలు నిర్వహించి కృష్ణా నదిలో అస్తికలను కలుపుతామని తెలిపింది. అస్తికల కోసం 98525 55555, 91211 81555 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొంది.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోండి

షేక్‌పేట, న్యూస్‌టుడే: విద్యార్థులు బాధ్యతలను నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉండాలని, ఇందుకు నాయకత్వ లక్షణ్యాలను పెంపొందించుకోవాలని షేక్‌పేట జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల (జీనిట్స్) వైస్ ఛైర్‌పర్సన్ శ్రీవిద్యారెడ్డి అన్నారు. కళాశాల విద్యార్థి పాలక మండలి బాధ్యతల స్వీకరణ, ప్రమాణ స్వీకారోత్సవం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై పాలకమండలికి ఎన్నికైన విద్యార్థినులకు బ్యాడ్జీలు అందజేసి ప్రమాణం చేయించారు.

క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలి

బోరబండ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ పెనుయేలు ప్రార్థన మందిరంలో జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

కొవిడ్ తరువాత హృద్రోగ సమస్యలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: కొవిడ్ అనంతరం యువతలో హృద్రోగ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని జూబ్లీహిల్స్‌లోని జీవికె హెల్త్ క్లబ్ మెడికల్ డైరక్టర్ ఎన్.జి.శాస్త్రి, హృద్రోగ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకృష్ణ శ్రీకాకులపు అన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఆసుపత్రిలో ప్రపంచ హృద్రోగ దినాన్ని పురస్కరించుకొని గురువారం పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

క్రీడలతో మానసిక ఆరోగ్యం

వెంగళ్‌రావునగర్: మానసిక వికాసం, శారీరక ధారుడ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఎర్రగడ్డలోని డాన్‌బాస్కో పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్, షేక్‌పేట్ జోనల్ కబ్బడి, ఖోఖో టోర్నమెంట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు.

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కార్వాన్, న్యూస్‌టుడే: విదేశాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాంకాం (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) జనరల్ మేనేజర్ కె.నాగభారతి గురువారం తెలిపారు. కనీసం రెండేళ్ల అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నామన్నారు.

సీపీని కలిసిన శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ నాయకులు



ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఖైరతాబాద్‌లో గణేశ్ వేడుకలు, నిమజ్జనం విజయవంతంగా పూర్తి చేసినందుకు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు ఖైరతాబాద్ శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. కమిటీ నాయకులు చంద్రశేఖర్, మహేశ్ యాదవ్, వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆసుపత్రులకు చేయూత అవసరం



రమణ దన్నపనేని, అమరేశ్వరరావు, వైద్య బృందంతో గారెత్ విన్ ఓవెన్

నిమ్స్, న్యూస్‌టుడే: ఆసుపత్రులకు చేయూతనందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ కోరారు. ప్రభుత్వ రంగ ఆసుపత్రుల బలోపేతం, సౌకర్యాలు మెరుగుపడితే ఎంతో మంది ప్రాణాలకు రక్షణగా నిలుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో బ్రిటన్ వైద్యుడు రమణ దన్నపనేని సారథ్యంలో కొనసాగుతున్న చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సల క్యాంపును గురువారం ఆయన సందర్శించారు. ఆసుపత్రి కార్డియోథొరాసిక్, బ్రిటన్ వైద్య బృందం సమన్వయంతో చిన్నారులకు చేస్తున్న శస్త్ర చికిత్సలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రితో రెడ్ హెల్త్ ఒప్పందం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ)తో రెడ్ హెల్త్ సంస్థ ఒప్పందం కుదుర్చుకొంది. అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు రవాణా సదుపాయం కల్పించేందుకు అంబులెన్సులను నిత్యం ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉంచనుంది. గురువారం బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ కూతురు, ట్రస్టు బోర్డు సభ్యుడు, ఎంపీ భరత్ సతీమణి తేజస్విని జెండా ఊపి రెడ్ హెల్త్ అంబులెన్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఈవో డా.కూరపాటి కృష్ణయ్య మాట్లాడారు.


అతి పెద్ద బయో-సీఎన్‌జీ కేంద్రం నిర్వహణ బాగు



ప్లాంటు వద్ద మేయర్ విజయలక్ష్మి

ఈనాడు, హైదరాబాద్: విజ్ఞాన యాత్రలో భాగంగా ఇండోర్ నగరాన్ని సందర్శించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ల బృందం గురువారం అక్కడి బయో-సీఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించింది. ఆసియాలోనే ఆ కేంద్రం అతిపెద్దదని, నిర్వహణ పక్కాగా జరుగుతోందని ప్రజాప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ' ప్లాంటు నుంచి నగర పాలక సంస్థకు ఏటా రూ.2.5కోట్ల ఆదాయం లభిస్తోంది, వ్యర్థాల నుంచి రోజూ 100టన్నుల సేంద్రీయ ఎరువు కూడా ఉత్పత్తవుతోంది' ' అని మేయర్, కార్పొరేటర్ల బృందం వివరించింది.

కృత్రిమ మేధతోనే ఇంటర్వ్యూలు



విద్యుత్ యూనిట్ అలర్టింగ్ మెషీన్

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ బిల్లు ఏ నెల ఎంత వస్తుందో తెలియడం లేదా..? ఇక ఆ చింత అవసరం లేదు. ఈసీఐఎల్‌కు చెందిన సస్టెక్ ఇన్నోవేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ఇందుకు పరిష్కారం తీసుకొచ్చింది. వినియోగదారుడు కోరిన యూనిట్ల వరకే విద్యుత్‌ను వినియోగిస్తూ పొదుపు మంత్రం పాటించేలా పరికరాన్ని రూపొందించింది. సగటు మధ్యతరగతి వినియోగదారులకు అందుబాటు ధరల్లోనే ఈ పరికరాన్ని మార్కెట్‌లోకి తీసుకురాబోతున్నామని ఆ సంస్థ డైరెక్టర్ కె. శివాజీ తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) సాంకేతికతతో ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం టీజీఎస్పీడీసీఎల్ టారిఫ్ ధరలు 0 నుంచి 50 యూనిట్లు, 50 - 100, 0- 100, 101 - 200, 201 నుంచి 301 యూనిట్ల ఆధారంగా బిల్లులు పంపుతోంది. ఈ లెక్కల గందరగోళంలో వినియోగం ఎంత..? బిల్లు ఎందుకు పెరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది... ఈ పరికరాన్ని అమర్చుకున్న తర్వాత 200 యూనిట్ల వరకే ఆ నెల వాడాలని నిర్ణయిస్తే 170, 180, 190 యూనిట్ల వరకు మూడుసార్లు హెచ్చరికలు జారీ చేసేలా అలారమ్ వ్యవస్థను వినియోగించుకోవచ్చు. గురువారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)లో జరిగిన ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫెస్టివల్ - 2024లో 'ఫ్రింట్' సంస్థ అందిస్తున్న సేవలను ప్రదర్శించింది.

సర్కారు గాడి.. పొగ దండి



మియాపూర్ డిపో బస్సు ఇది. విపరీతమైన పొగ వెలువరిస్తూ వెళుతుంది. దీంతో వెనుక వాహనదారులకు ముందు ఏమీ కనిపించని విధంగా నల్లటి పొగ చుట్టు ముడుతుంది. కొత్తగూడ- మాదాపూర్ మార్గంలో కనిపించింది. – న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

రెండోరోజు కొనసాగిన జానీ మాస్టర్ విచారణ

నార్సింగి, న్యూస్‌టుడే: నృత్య దర్శకుడు జానీ మాస్టర్‌ను నాలుగు రోజుల పోలీసు కస్టడీ విచారణలో భాగంగా గురువారం రెండోరోజూ కొనసాగింది. ఉదయం నార్సింగి పోలీసులు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం న్యాయవాది సమక్షంలో ఆయన్ను విచారించారు. బాధితురాలు మోపిన వివిధ అభియోగాలకు సంబంధించిన ప్రశ్నలను సంధించి సమాధానాలు రాబట్టేందుకు పోలీసు అధికారులు ప్రయత్నించారు. మధ్యాహ్నం జానీ మాస్టర్ భార్య ఆయేషా పోలీసుస్టేషన్‌కు చేరుకున్న సమయంలో మీడియా ఆమె వాహనాన్ని చుట్టుముట్టడంతో కారు ఆపకుండా వెనుదిరిగి వెళ్లారు. మీడియా కొంత ఏమరుపాటుగా ఉన్న సమయంలో ఆమె పోలీసు స్టేషన్‌లోకి వెళ్లారు. సుమారు గంట తర్వాత ఆమె ఇంటికి వెళ్లిపోయారు. సాయంత్రం 6 గంటల వరకు జానీ మాస్టర్‌ను పోలీసులు విచారించారు.

సాంప్రదాయ నృత్యాలను కాపాడుకోవాలి

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: అమీన్‌పూర్ బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో 108 మంది కళాకారులతో వచ్చే నెల 27న బృంద నాట్య ప్రదర్శన నిర్వహించనున్నామని నిర్వాహకులు రవికుమార్, అశోక్ తెలిపారు. గురువారం పటాన్‌చెరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి గోడ పత్రిక విడుదల చేశారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు కాపాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల, లంబోదర కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

జాతీయ సదస్సు కరపత్రం ఆవిష్కరణ



వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: గచ్చిబౌలి ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో జరగనున్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రోచర్‌ను గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. వివేకానందనగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బద్రినాథ్, వి.వి.రావు, ఈశ్వరి పాల్గొన్నారు. ● ఎల్లమ్మబండకు చెందిన సంతోష్‌కుమార్‌కు రూ.లక్ష సీఎం సహాయనిధి చెక్కును గాంధీ అందజేశారు.

ఉద్యోగ మేళాకు స్పందన

చందానగర్, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో చందానగర్ లైట్ హౌస్ కమ్యూనిటీస్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళా విశేష స్పందన వచ్చింది. పదో తరగతి నుంచి బీటెక్ వరకు చదివిన యువత 385 మంది విద్యార్హత సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఐడీబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పేటీఎం, టీమ్‌లీస్, అపోలో ఫార్మసీ లాంటి పలు సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూచేసి 93 మందిని ఎంపిక చేసినట్లు సెంటర్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

ఎడమకు ఖాళేదీ.. యూటర్న్‌కు దారేదీ?

వాహనాల అడ్డంకులతో తీవ్ర ట్రాఫిక్

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: చిన్న చిన్న అడ్డంకుల కారణంగా వందలాది వాహనదారులు ఆగిపోవాల్సిన పరిస్థితి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో ఏర్పడుతోంది. ప్రధానంగా ఫ్రీ లెఫ్ట్‌లో వెళ్లాల్సిన వాహనాలకు, యూటర్న్ తీసుకునే దగ్గర అడ్డంకులు ఏర్పడడంతో సాధారణ వాహనాలతోపాటు మిగిలినవారు వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో అత్యధిక వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ-ట్రాఫిక్ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకొని కొద్దిపాటి లోపాలను సవరిస్తే వాహనదారులకు ఉపశమనం కలుగుతుంది. ఈ క్రమంలో అధికారులు దృష్టి సారించాలి.



సైబర్ టవర్ ముందు ఫ్రీ లెఫ్ట్ వైపు వాహనాలు

ఎక్కడెక్కడంటే..

● గచ్చిబౌలి-లింగంపల్లి రహదారిలో గుల్ మొహర్ పార్క్ కాలనీ చౌరస్తా దగ్గర నల్లగండ్ల వైపు వెళ్లే ఫ్రీ లెఫ్ట్ వాహనాలు వెళ్లడానికి ఇతర వాహనాలు అడ్డుగా ఉండడం, ఇక్కడ ఉన్న షెడ్డు అడ్డంకుల కారణంగా వందలాది వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.

● కేపీహెచ్‌బీ-మాదాపూర్ రోడ్డు సైబర్ టవర్ దగ్గర ఫ్రీ లెఫ్ట్ మార్గంలో ఆటోవాలాలు, ఇక్కడ ఉన్న రెస్టారెంట్ వాహనాలు రోడ్డులో నిలపడంతో వాహనదారులు వెళ్లలేని దుస్థితి.



గచ్చిబౌలి ఫ్లైఓవర్ పక్కన యూటర్న్‌కు వెళ్లడానికి ఆస్కారం లేక ఆగిన వాహనాలు

● హఫీజ్‌పేట పైప్‌లైన్ రోడ్డులో రద్దీ సమయాల్లో వైశాలినగర్ దగ్గర యూటర్న్ వల్ల భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వాహనాలు ఎదురెదురుగా రావడం, యూటర్న్‌కు అడ్డంగా దుకాణాల ముందు వాహనాలు నిలపడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

● మియాపూర్ చౌరస్తా బాచుపల్లి వైపు ఫ్రీ లెఫ్ట్ వెళ్లాలన్నా, బాచుపల్లి వైపు నుంచి కేపీహెచ్‌బీ వైపు ఫ్రీ లెఫ్ట్ వెళ్లాలంటే వాహనాల అడ్డంకుల కారణంగా ట్రాఫిక్ అవస్థ ఏర్పడుతుంది.

● కొత్తగూడ-మాదాపూర్ రోడ్డులో దుర్గం చెరువు వైపు వెళ్లే వాహనాలు, యూటర్న్ తీసుకోవడానికి వాహనాలు అడ్డుగా ఉంటున్నాయి.

● మాదాపూర్-కొత్తగూడ రహదారిలో ఇమేజ్ ఆసుపత్రి వైపు ఫ్రీ లెఫ్ట్ తీసుకోవడానికి ఇబ్బందులు, ఇక్కడ ఉన్న టిఫిన్ సెంటర్ వాహనాలు రోడ్డు మీద నిలపడంతో ట్రాఫిక్ అవస్థ ఏర్పడుతుంది.

యంత్రాంగం దృష్టి సారిస్తేనే..

ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాల్సిన ప్రక్రియలపై దృష్టి సారిస్తే కొంత మేర ట్రాఫిక్ చక్రబంధం నుంచి వేలాది వాహనదారులకు కొంత ఊరట లభించనుంది. ఇందుకు కసరత్తు చేసి.. వాహనదారుల ఇక్కట్లు తొలగించాల్సి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ? పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.- నరసింహారెడ్డి, ఇస్నాపూర్

✓ సిగ్నల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాల్సి ఉంది. ప్రస్తుతానికి ఎక్కడికక్కడ యూటర్న్‌లు పెట్టాం. అవి సరిపోతున్నాయి. – రవీందర్‌రెడ్డి, డీఎస్పీ, పటాన్‌చెరు

ఆల్విన్ కాలనీ, న్యూస్‌టుడే: ? ఆల్విన్ కాలనీ డివిజన్ విజయనగర్ కాలనీ రోడ్ నంబర్ 6 పూర్తిగా గుంతలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సమస్యను అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదు. – వినోద్. విజయనగర్ కాలనీ

✓ నిధుల కోసం వేచి చూస్తున్నాం. మంజూరవగానే పనులు పూర్తి చేస్తాం.–రవి, వర్క్ ఇన్‌స్పెక్టర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి సర్కిల్

స్లూయిజ్‌వాల్వ్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారిలో గాంధీ హైట్స్ ముందు మంజీరా స్లూయిజ్‌వాల్వ్ నుంచి తాగునీరు లీకవుతుందని స్థానికుల నుంచి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు వచ్చిన ఫిర్యాదును జలమండలి సెక్షన్ మేనేజర్ ప్రియాంక దృష్టికి తీసుకెళ్లగా ఆమె సత్వరమే స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించి లీకేజీ నివారించారు.

అక్రమ నిర్మాణ పనుల నిలిపివేత

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న మూడో అంతస్తుల నిర్మాణ పనులను అధికారులు నిలిపివేశారు. గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. మూడో అంతస్తు నిర్మాణాలు పనులు చేయరాదంటూ సూచించారు.

ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ



హుడా కాలనీ చందానగర్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సరైన సౌకర్యాలు లేకుండా జనాల నుంచి పార్కింగ్ ఫీజులు దండుకుంటున్నారు. వాహనాలు నిలిపే ప్రాంతంలో ఎలాంటి షెడ్డు లేక వాహనాలు ఎండకు ఎండుతూ.. వర్షాలకు తడుస్తున్నాయి. ఛార్జీలు వసూలు చేస్తున్నా.. కనీస వసతులు కల్పించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, చందానగర్

ట్రాఫిక్ రద్దీ పరిష్కారాలపై సైబరాబాద్ పోలీసుల దృష్టి

ఈనాడు, హైదరాబాద్: సైబరాబాద్‌లో కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టిసారించారు. కమిషనర్ అవినాశ్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, జీహెచ్‌ఎంసీ, విద్యుత్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి జేఎన్‌టీయూ-యశోద ఆర్వోబీ రోడ్డు, సిద్ధివినాయక్‌నగర్, మాదాపూర్, ఎన్ఐఏ సర్వీస్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు. సైబర్ టవర్స్ జంక్షన్ నుంచి యశోద ఆసుపత్రి మార్గంలో రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. 'సైబరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వీలైనన్ని పరిష్కారాలు ఆలోచిస్తున్నాం. జేఎన్‌టీయూ నుంచి ఆర్వోబీ సర్వీస్‌రోడ్డు వరకూ విద్యుత్‌స్తంభాల తరలింపును పరిశీలించారు. వాహనదారులకు దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నాం'' అని వివరించారు.

ప్రైవేట్ ట్రావెల్స్ నిబంధనలు పాటించాలి

ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు డ్రైవర్లు కచ్చితంగా నిబంధనలు పాటించేలా చూడాలని.. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే.. లైసెన్సులు రద్దు చేస్తామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి హెచ్చరించారు. ప్రైవేటు బస్సుల ట్రావెల్స్ ఏజెన్సీలతో గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి పాల్గొని సూచనలు చేశారు. అక్టోబరు 1 నుంచి ఫిట్‌నెస్ తనిఖీలు ప్రారంభమవుతాయని వివరించారు.



జేఎన్‌టీయూ మార్గంలో పరిశీలిస్తున్న సైబరాబాద్ కమిషనర్ మహంతి, అధికారులు

బస్సుల్లో అగ్నిమాపక యంత్రాలు వాడాలని, సీసీకెమెరాలు లేదా డ్యాష్ కెమెరాలు ఉపయోగించాలని చెప్పారు. సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, టీజీన్యాబ్ డీసీపీ సాయి చైతన్య పాల్గొన్నారు.

నేడు నిధి ఆప్కే నిఖత్

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: భవిష్యనిధి సంస్థ సమస్యల పరిష్కారానికి శుక్రవారం నిధి అప్కే నిఖత్ 2.0 నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ విశ్వాల్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో క్రోమోలేబరేటరీస్ ఇండియా పరిశ్రమలో, టైచె డైకాస్ట్ ప్రైవేటులిమిటెడ్ పరిశ్రమలో, సదాశివపేట మండలం మొరంగపల్లి గ్రామంలో వోల్టాగ్రీన్ స్ట్రక్చర్స్ పరిశ్రమలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.45 వరకూ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

హెచ్ఆర్ పాత్ర, ముఖచిత్రంలో అనూహ్య మార్పులు



మాట్లాడుతున్న మురళీధరన్

మాదాపూర్, న్యూస్‌టుడే: హెచ్ఆర్ పాత్ర, ముఖచిత్రం ఎవరూ ఊహించనంతగా మారిపోయాయని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తెలంగాణ వైస్ ఛైర్మన్ శ్రీనిరాజు చింతలపాటి అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ఐసీసీఐ) ఆధ్వర్యంలో గురువారం 'హెచ్ఆర్ ఎవల్యూషన్ సమ్మిట్-2024' పేరిట సదస్సు నిర్వహించారు. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనిరాజు మాట్లాడుతూ. . హెచ్ఆర్ ప్రాథమిక సిబ్బంది నిర్వహణ నుంచి సంస్థాగత లక్ష్యాలు సాధించడంలో వ్యూహాత్మక భాగస్వామిగా మారిందని చెప్పారు. ప్రారంభ స్థాయి కార్మికుల జీతాలు ఎక్కువగా పెరగలేదని.. ఇతర స్థాయి ఉద్యోగాలకు జీతాలు అనేక రెట్లు పెరిగాయని చెప్పారు. హెచ్ఆర్‌లో సామర్థ్యం ఎంత ముఖ్యమో.. ఫ్లెక్సీబిలిటీ కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ఎఫ్ఐసీసీఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు టి.మురళీధరన్ మాట్లాడుతూ..కాలానికి అనుగుణంగా ఉద్యోగం చేసే పద్ధతులు మారనున్నాయని పేర్కొన్నారు. పరిస్థితులకు అనుగుణంగా సులభంగా మార్చే ఉద్యోగాలు, పార్ట్‌టైమ్, కాంట్రాక్ట్, గిగ్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో రాబోతున్నాని అభిప్రాయపడ్డారు. ఆప్టిమస్ గ్రూప్ వ్యవస్థాపకులు డా.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనిధి స్కూల్ హెడ్ మాల్కం నికల్సన్, ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కో-ఛైర్మన్ ఎంవీవీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు హర్షణీయం



చిట్కుల్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు నీలం మధు



రామచంద్రాపురంలో.. భారాస నాయకులు

పటాన్‌చెరు అర్బన్, రామచంద్రాపురం రూరల్, రాయదుర్గం, న్యూస్‌టుడే: తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. పటాన్‌చెరు సాకిచెరువు కట్టపై ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నివాళులు అర్పించారు. మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెడుతూ సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో కమిషనర్ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నివాళులర్పించారు. డీసీపీ కె.ప్రసాద్, అదనపు డీసీపీలు రవిచందన్ రెడ్డి, షమీర్, సీపీఓలు వెంకట్ రెడ్డి, గీత పాల్గొన్నారు.



సాకిచెరువు కట్టపై.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తదితరులు



సైబరాబాద్ కమిషనరేట్‌లో.. సీపీ అవినాశ్ మహంతి

వై-సన్ ఛాలెంజ్ విజేతలకు అవార్డుల ప్రదానం



ఫైనల్స్‌కు ఎంపికైన పది బృందాల ప్రతినిధులు

గచ్చిబౌలి: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్, సిలికాన్ ల్యాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో వై-సన్ ఛాలెంజ్ పేరిట నిర్వహించిన పోటీల్లో విజేతలకు గురువారం అవార్డులు అందజేశారు. సిలికాన్ ల్యాబ్స్ తయారుచేసిన వై-సన్ ఆర్ఎఫ్ మెష్ సాంకేతికత సహకారంతో స్మార్ట్‌సిటీల నిర్మాణానికి అవసరమైన ఆధునిక పరికరాలతోపాటు వైద్యరంగంలో సవాళ్లకు పరిష్కారాలను చూపే ఉత్తమ ప్రాజెక్టులకు నగదు పురస్కారాలు అందించారు. ఈ పోటీలకు 266 దరఖాస్తులు రాగా పది జట్లను ఫైనల్స్‌కు ఎంపిక చేశారు. స్మార్ట్ డస్ట్‌బిన్లు, ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ పరికరాలు, రియల్ టైమ్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్, వేర్‌హౌజ్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్లు, స్మార్ట్ వ్యవసాయం పేరిట ప్రాజెక్టులను విద్యార్థులు, అంకుర సంస్థల ప్రతినిధులు తయారు చేశారు. ఈ పోటీల్లో డీబీఆర్ ఇన్నోవేటివ్ టెక్ జట్టు మొదటి స్థానం కైవసం చేసుకుంది. టీమ్ హోరస్ రెండో స్థానంలో నిలవగా యంత్రం ఎలక్ట్రానిక్స్ బృందం మూడో స్థానం దక్కించుకుంది. సిలికాన్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస్ దుక్కిపాటి, స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ చీఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ అనురాధ వట్టెం పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

మాదాపూర్: ఇటీవల మరణించిన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి.సురేష్‌నాయక్ కుటుంబసభ్యులను గురువారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ పరామర్శించారు. మాదాపూర్ చంద్రనాయక్‌తండాలోని సురేష్‌నాయక్ నివాసానికి వచ్చి వారిని ఓదార్చారు.

భాజపా సభ్యత్వ నమోదు

మియాపూర్: భాజపా సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. మియాపూర్‌లో కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

విద్యార్థులకు విమాన సిమ్యులేటర్‌పై శిక్షణ



మాట్లాడుతున్న కెప్టెన్ విగో

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతున్న సమయంలోనే విమాన రంగంపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని స్పేస్ జెన్ అనే సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కెప్టెన్ విగో అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏరో స్పేస్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు విమాన సిమ్యులేటర్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విమానయాన సంస్థల్లో మూడు నెలలపాటు విద్యార్థులు శిక్షణ పొందాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌కృష్ణలో లేబుల్ లవ్ ప్రదర్శన



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణ హోటల్ ఆవరణలో లేబుల్ లవ్ 6 ప్రదర్శన గురువారం ప్రారంభమైంది. పండుగల నేపథ్యంలో లైఫ్‌స్టైల్ ఉత్పత్తులకు ప్రాధాన్యమిస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. బంగారు ఆభరణాలు, ఇతర ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. దీపావళి పండుగకు సంబంధించిన అలంకార ఉత్పత్తులు ఉన్నాయి. ఈనెల 28 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకురాలు శశినెహతా తెలిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 8 వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన డీసీ

చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ రైల్వేస్టేషన్ వద్ద నిరుపయోగంగా ఉన్న మార్కెట్ షెడ్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు గురువారం సందర్శించారు. రూ.లక్షల వ్యయంతో జీహెచ్‌ఎంసీ నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను చందానగర్ సర్కిల్ డీసీ మోహన్‌రెడ్డి, ప్రాజెక్ట్ అధికారిణి ఉషారాణి పరిశీలించారు. షెడ్‌లో తాత్కాలికంగా నివసిస్తున్న వారితో మాట్లాడారు. ఏదైనా చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారెవరైనా ఇక్కడ పెట్టుకోవచ్చని తెలిపారు. ఎలాంటి ఫీజు లేకుండా వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. కొద్దిరోజుల్లో వీధి వ్యాపారులతో కూడా మాట్లాడతామని, షెడ్ వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడతామని డీసీ మోహన్‌రెడ్డి తెలిపారు.

కూకట్‌పల్లి

పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



మూసాపేట, న్యూస్‌టుడే: బాలానగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూసాపేటలోని పంచశీలా స్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. పాఠశాలలోని 600 మంది విద్యార్థులకు దంత, నేత్ర పరీక్షలు నిర్వహించారు. రాత పుస్తకాలు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, త్రిభువన్, విద్యా సంస్థల అధినేత డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు బీటెక్ విద్యార్థుల సస్పెన్షన్

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ప్రమాదానికి కారకులైన నలుగురు బీటెక్ విద్యార్థులను కళాశాల నుంచి ఒక సెమిస్టర్ సస్పెండ్ చేస్తూ గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 13న సివిల్ రెండో ఏడాది చదువుతున్న నలుగురు విద్యార్థులు క్యాంపస్‌తో సంబంధంలేని ఓ డ్రైవర్‌తో కలిసి మద్యం తాగి కారులో లోపలికొచ్చారు. డ్రైవర్ బయోటెక్నాలజీలో బీటెక్ చదువుతున్న వంశీకృష్ణను ఢీ కొట్టగా గాయలయ్యాయి. విద్యార్థులు మద్యంతాగి రావడం.. ప్రమాదం చేసి పరారవ్వడాన్ని సీరియస్‌గా తీసుకున్న కళాశాల అధికారులు నలుగురిని సెమిస్టర్ సస్పెండ్ చేశారు. ఒక విద్యార్థి వసతిగృహంలో ఉంటుండగా.. అతన్ని ఖాళీ చేయించి ఇంటికి పంపినట్లు చెప్పారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం



అల్లాపూర్, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన అల్లాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహయాదవ్, మహమ్మద్ జమీల్, ఎం.సుధాకర్‌రెడ్డిని శ్రీవివేకానందనగర్ వి-టీమ్ అధ్యక్షుడు దేవరకంటి మస్తాన్‌రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వి-టీమ్ కమిటీ సభ్యులు రవిముదిరాజ్, కోశాధికారి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్టాపులో గురువారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. అంతకుముందు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భాజపా రాష్ట్ర సభ్యత్వ ఇన్‌ఛార్జి సిద్ధార్థ్ శుక్లా, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ చేసుకుందాం రండి

- కూకట్‌పల్లి కోర్టులో 'లోక్ అదాలత్' రేపు
- పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం

మూసాపేట, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని సాధారణ కేసులకు సత్వర పరిష్కారం లభించేందుకు 'లోక్ అదాలత్' కార్యక్రమం వేదిక కానుంది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ నెల 28న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు వెలువడ్డాయి. కూకట్‌పల్లి కోర్టులో ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేసి కేసులను అప్పటికప్పుడు పరిష్కరిస్తామని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి తిరుపతి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన 12 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి బెంచ్ వద్ద న్యాయమూర్తితో పాటు ఇద్దరు న్యాయవాదులు అందుబాటులో ఉంటారు. ఈ ముగ్గురి సమక్షంలో కేసులు రాజీ చేస్తారు.

ఎలాంటి కేసులు?.. సమాజంపై ప్రభావం చూపని అన్ని వ్యక్తిగత కేసులకు పరిష్కారం పొందే వీలుంది. ఇందులో ఆర్థిక లావాదేవీలు, భూ, ఆస్తి తగాదాలు, కుటుంబ గొడవలు, వైవాహిక వివాదాలు, ఘర్షణలు, గొడవలు, చెక్ బౌన్స్, క్రిమినల్(రాజీ పడదగినవి మాత్రమే) వంటి కేసులను పరిష్కరించుకోవచ్చు. వాద, ప్రతివాదులిద్దరూ రాజీపడాల్సి ఉంటుంది. ఇరువురి పరస్పర ఒప్పందం మేరకు ఆయా కేసులకు పరిష్కారం దొరుకుతుంది.



కూకట్‌పల్లి కోర్టు

కేసులు పరిష్కరించే ఠాణాల పరిధులు..

మేడ్చల్ జిల్లా: జగద్గిరిగుట్ట, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, బాచుపల్లి, సనత్‌నగర్, అల్లాపూర్

రంగారెడ్డి జిల్లా: మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్, మహిళా పోలీస్ స్టేషన్, సైబర్ క్రైం

ఇలా చేయాలి

బాధితులు, నిందితులు ఇరువురు రాజీ ఒప్పందానికి వచ్చాక కోర్టు వద్ద లభించే లోక్ అదాలత్ దరఖాస్తు సమర్పించాలి. వాటిని న్యాయస్థాన సిబ్బంది పరిశీలించాక సదరు బెంచ్‌కు పంపిస్తారు. రాజీపత్రం ఆధారంగా న్యాయమూర్తి కేసుకు పరిష్కారం చూపుతూ ఆదేశాలిస్తారు. కార్యక్రమం జరిగే సమయంలోనూ ఈ దరఖాస్తులను సమర్పించి అప్పటికప్పుడు పరిష్కారం పొందవచ్చు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

పి.గోవర్ధన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కూకట్‌పల్లి



ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకుని సత్వర పరిష్కారం పొందాలి. న్యాయస్థానంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో పెట్టుకోవడంతో ఎటువంటి ప్రయోజనం ఉండదు. లోక్ అదాలత్ వేదికగా ఇరువర్గాల వారు కేసుల నుంచి విముక్తి పొందొచ్చు.

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

వీధి దీపాల పునరుద్ధరణ



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి యాదిరెడ్డికాలనీలో విక్రాంత్ రెసిడెన్సీ రోడ్డులో కొన్ని రోజులుగా వీధి దీపాలు పడకేశాయి. దీంతో రాత్రిళ్లు అంధకారంతో రాకపోకలకు కాలనీవాసులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని కూకట్‌పల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ డీఈ స్వప్న దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా ఆమె సత్వరమే స్పందించి సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలుగులు పునరుద్ధరించారు.

ప్రమాదకర గేట్‌వాల్ వ్యవస్థ తొలగింపు



మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట-కైత్లాపూర్ ప్రధాన రహదారిలోని సైబర్‌సిటీ చౌరస్తా మలుపులో తాగునీటి పైపులైన్‌కు చెందిన గేట్‌వాల్ వ్యవస్థ ప్రమాదకరంగా మారింది. నేలకంటే ఎత్తుగా ఉన్న ఆ గేట్‌వాల్‌కు ఇనుప కమ్మీలతో కూడిన అమరికను ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్య గురించి జలమండలి ప్రాంతీయ మేనేజర్ సలోమికి 'ఈనాడు' వివరించింది. ఆమె స్పందించి సిబ్బందితో సదరు గేట్‌వాల్‌ను నేలకు సమాంతరంగా భూమిలోకి అమర్చారు.

రోడ్డుకు మరమ్మతులు



అల్లాపూర్, న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ శ్రీవివేకానందనగర్ ప్రధాన రహదారిలో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ మ్యాన్‌హోల్ పక్కన రోడ్డు దెబ్బతిని కుంగిపోయి గుంతగా ఏర్పడింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు సమస్యగా మారింది. ఈ విషయాన్ని అల్లాపూర్ జలమండలి మేనేజర్ అన్విత్‌కుమార్ దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన సిబ్బందితో మ్యాన్‌హోల్ పక్కన గుంతకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు.

అభివృద్ధి పనులు సత్వరమే పూర్తిచేయండి: ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న కృష్ణారావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో జరగాల్సిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగులో ఉన్న, జరుగుతున్న తాగునీటి, భూగర్భ డ్రైనేజీ పనులపై జలమండలి అధికారులతో చర్చించారు. మురుగు సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అల్లాపూర్, మూసాపేట, కేపీహెచ్‌బీకాలనీ, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులపై సమీక్షించారు. పలుచోట్ల జరగాల్సిన వరద కాలువల నిర్మాణం గురించి ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. కేపీహెచ్‌బీకాలనీలోని మురుగు సమస్యను నివారించాలని ఆదేశించారు. ఇంకా చేయాల్సిన పనులకు సంబంధించి అంచనాలు తయారుచేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో కోనేరుల వద్ద, రంగధాముని చెరువు వద్ద ముందస్తుగానే ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈఈలు గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్, జలమండలి జీఎం ప్రభాకర్ రావు, డీజీఎంలు నాగప్రియ, శంషీర్, డీఈలు, ఏఈలు, మేనేజర్లు పాల్గొన్నారు.



వంతెన కింద బారికేడ్



మరోవైపు ప్లాస్టిక్ డబ్బా

విస్తరించారు.. అడ్డంకులు వదిలేశారు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు, మరమ్మతులు చేసినప్పుడు ఏర్పాటుచేసే బారికేడ్లు.. ఇతరత్రా డబ్బాలు పనులు పూర్తికాగానే తొలగించాలి. కానీ, పనులు పూర్తయిన తర్వాత వారాలు.. నెలల కొద్ది అలాగే ఉంచుతుండడంతో.. రాకపోకలకు అంతరాయం.. కొన్నిసార్లు ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. ఇందుకు తాజా నిదర్శనంగా నిలుస్తున్నవే ఈ చిత్రాలు. కేపీహెచ్‌బీకాలనీ నెక్సెస్ మాల్ ముందు వంతెన కింద ఒకవైపు బహుళ క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. దీని ముందు పార్కింగ్ ఏర్పాట్ల కోసం మరోవైపు ఉన్న దిమ్మెలను తొలగించి విస్తరించారు. తద్వారా ఇటుగా మలుపు తీసుకునే వాహనాలకు సౌలభ్యంగా మారింది. కానీ, పనులు చేసిన సమయంలో నెల క్రితం ఇక్కడ పెట్టిన బారికేడ్ కిందపడిపోగా.. మరోవైపు ప్లాస్టిక్ డబ్బాను వదిలేశారు. మలుపులో ఇవి ఉండడంతో వాహనదారులకు అంతరాయం కలుగుతుంది. వీటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ట్రాఫిక్ రద్దీ పరిష్కారాలపై సైబరాబాద్ పోలీసుల దృష్టి



జేఎన్‌టీయూ మార్గంలో పరిశీలిస్తున్న సైబరాబాద్ కమిషనర్ మహంతి, ఇతర అధికారులు

ఈనాడు, హైదరాబాద్: సైబరాబాద్‌లో కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టిసారించారు. కమిషనర్ అవినాశ్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, జీహెచ్ఎంసీ, విద్యుత్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి జేఎన్‌టీయూ-యశోద ఆర్వోబీ రోడ్డు, సిద్ధివినాయక్‌నగర్, మాదాపూర్, ఎన్ఐఏ సర్వీస్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు. సైబర్ టవర్స్ జంక్షన్ నుంచి యశోద ఆసుపత్రి మార్గంలో రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. 'సైబరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వీలైనన్ని పరిష్కారాలు ఆలోచిస్తున్నాం. జేఎన్‌టీయూ నుంచి ఆర్వోబీ సర్వీస్‌రోడ్డు వరకూ విద్యుత్‌స్తంభాల తరలింపును పరిశీలించారు. వాహనదారులకు దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నాం'' అని వివరించారు.

ప్రైవేట్ ట్రావెల్స్ నిబంధనలు పాటించాల్సిందే

ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు డ్రైవర్లు కచ్చితంగా నిబంధనలు పాటించేలా చూడాలని.. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే.. లైసెన్సులు రద్దు చేస్తామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి హెచ్చరించారు. ప్రైవేటు బస్సుల ట్రావెల్స్ ఏజెన్సీలతో గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి పాల్గొని సూచనలు చేశారు. అక్టోబరు 1 నుంచి ఫిట్‌నెస్ తనిఖీలు ప్రారంభమవుతాయని వివరించారు. బస్సుల్లో అగ్నిమాపక యంత్రాలు వాడాలని, సీసీకెమెరాలు లేదా డ్యాష్ కెమెరాలు ఉపయోగించాలని చెప్పారు. సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, టీస్ న్యాబ్ డీసీపీ సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట ధోబీఘాట్‌లో శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



బాలానగర్ శ్రీశ్రీనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో నేతలు

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కూకట్‌పల్లి, మూసాపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి సంగీత్‌నగర్ తూర్పు కమాన్, మూసాపేట, ఫతేనగర్ తదితర ప్రాంతాల్లో ఆమె విగ్రహాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించి భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించారు. పలు పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు

జేఎన్‌టీయూ క్యాంపస్.. కొట్లాటలకు కేరాఫ్



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ క్యాంపస్ కొట్లాటలకు కేరాఫ్‌గా మారింది. కొన్ని నెలల క్రితం తాగి కొట్టుకున్న ఉదంతం.. తర్వాత సీనియర్, జూనియర్ల మధ్య గొడవలు సద్దుమణిగాయనుకులోగా తాజాగా బుధవారం మెటలర్జీ విభాగంలో విద్యార్థుల మధ్య తరగతి గదిలోనే గొడవ జరిగింది. ఈ విభాగంలో గతంలో మృతిచెందిన వారిని గుర్తుచేస్తూ స్ఫూర్తి పేరుతో ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుంటారు. ఇందుకోసం సమన్వయ కమిటీ సభ్యులను ఎన్నుకుంటారు. ఈ ఎన్నిక విషయంలో ఇరువర్గాల మధ్య చిన్నగా మొదలైన గొడవ కొట్లాటకు దారితీసింది. దీనిపై ఇప్పటికే ప్రిన్సిపల్ విచారణ కమిటీ ఏర్పాటుచేశారు.

ఫ్లెక్సీ వివాదం

జేఎన్‌టీయూ ప్రధాన ద్వారం ఎదుట ఓ విద్యార్థి యూనియన్ పేరుతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ విషయంలో బయటివారు, కొందరు క్యాంపస్ విద్యార్థుల మధ్య బుధవారం అర్ధరాత్రి 12గంటల సమయంలో గొడవ జరిగింది. ఫ్లెక్సీలో పెట్టిన పేర్ల విషయంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన సదరు యూనియన్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీని చించడంతో ఇరువర్గాల మధ్య గొడవ చోటుచేసుకుంది.

క్లాస్ రిప్రజెంటేటివ్ విషయంలో..

మరో ఘటనలో మెకానికల్ విభాగంలో క్లాస్ రిప్రెజెంటేటివ్(సీఆర్) ఎన్నిక విషయంలో విద్యార్థుల్లో రెండు గ్రూపుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవను మనసులో పెట్టుకొని ఓ విద్యార్థిని బయటి వ్యక్తులను పిలిచిన మరో గ్రూపు విద్యార్థులు కొట్టడం తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. ఈ విషయం కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి వెళ్లడంతో దీనిపై ఆయన విచారణ కమిటీని వేశారు.

గుండెపోటుతో ఏసీపీ మృతి



యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ ఏసీపీ డీఆర్ఎల్ రాజు(57) గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం విధులు ముగించుకొని కూకట్‌పల్లిలో ఉన్న తన నివాసానికి చేరుకున్నాడు. గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. నాలుగు నెలల క్రితమే రాజు హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు బదిలీపై వచ్చారు. ఏసీపీకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

తితిదే లడ్డూలో కల్తీ నెయ్యిపై నిరసన



ఫతేనగర్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడకాన్ని నిరసిస్తూ ఫతేనగర్ హిందూ ఐకాస సభ్యులు గురువారం రాత్రి పైప్‌లైన్ రోడ్డులో నిరసన చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్ నిర్లక్ష్యంతోనే ఇదంతా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిష్టిబొమ్మను దహనం చేశారు. సభ్యులు హరిప్రసాద్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అధ్యాపకులతో బోధించాలి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కోర్ సబ్జెక్టులను అనుభవం ఉన్న సీనియర్ అధ్యాపకులతో బోధించేలా చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అనుభవం లేని అధ్యాపకులతో బోధన చేయించడంతో విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. సభ్యులు రాహుల్‌నాయక్, శివకృష్ణ, అనీష్, సిద్ధార్థ తదితరులున్నారు.



ప్రిన్సిపల్ నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

తీయరు.. తీసింది ఎత్తరు



అల్లాపూర్‌లోని సున్నం చెరువు

అసంపూర్తిగా గుర్రపుడెక్క తొలగింపు పనులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మొన్నటివరకు ఒక సమస్య. తీరా నిధులు విడుదలై పనులు అప్పగించిన తర్వాత గుత్తేదారులతో మరో సమస్య. పనులు సరిగా చేయక ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారింది. ఒకేసారి లెక్కకు మించి పనులు తీసుకోవడం.. కొన్నింటిని పెండింగులో పెట్టడం.. అదేమంటే.. రద్దు చేసుకోమనడం కొందరికి అలవాటుగా మారింది. ఇది అధికారులకు ఇబ్బంది కలిగిస్తోంది. జలాశయాల్లో గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని జలాశయాల్లో గుర్రపుడెక్క తొలగింపు పనుల తాజా సమాచారం తెలుసుకుందాం.

మూడింట్లో ప్రారంభం కాలేదు

కూకట్‌పల్లి జోన్ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లలో మొత్తం 41 చెరువులున్నాయి. ఇందులో గుర్రపుడెక్కతో సమస్యాత్మకంగా మారిన 16 చెరువులను అధికారులు గుర్తించారు. వీటిల్లో గుర్రపు డెక్క తీసేందుకు రూ.6.56 కోట్లు విడుదలయ్యాయి. టెండర్లు పిలిచి ఆగస్టు 2న గుత్తేదారులకు అప్పగించారు. 2 నెలల్లో 16చెరువుల్లో గుర్రపుడెక్క తీయాలి. తర్వాత 10మాసాలు గుర్రపుడెక్క రాకుండా శుభ్రంగా ఉంచాలి. ఇదీ నిబంధన. ఇప్పటికే రెండు నెలలు కావస్తున్నా.. మూడు చెరువుల్లో(కూకట్‌పల్లి నల్లచెరువు, హైదర్‌నగర్ అలీతలాబ్, భీమునికుంట) పనులే మొదలుకాలేదు. దీంతో ఆయా చెరువుల చెంత దోమల సమస్యతో జనం అల్లాడుతున్నారు. సున్నం చెరువులో మాత్రం దాదాపు పనులు పూర్తయ్యాయి. మిగతా చెరువుల్లో వందశాతం తీయడం పూర్తికాలేదు. కొన్నింటిలో 30 నుంచి 70శాతం మధ్య మాత్రమే గుర్రపుడెక్క తొలగించారు. అక్టోబరు 2వ తేదీ నాటికి మొత్తం వందశాతం శుభ్రం చేయాల్సి ఉంది.



కాముని చెరువు గట్టుపై కుప్పలు, చెరువులో గుర్రపుడెక్క

రాంకీ ఏమైనట్లు?

తీసిన గుర్రపుడెక్కను తరలించాల్సిన బాధ్యతను రాంకీకి అప్పగించారు. వారికి జోన్ అధికారులు డబ్బులు చెల్లిస్తారు. కానీ, నెలన్నరగా తీసి కట్టలపై వేసిన గుర్రపుడెక్కను వారు తరలించడంలో జాప్యం చేస్తూ వస్తున్నారు. చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిన దాని కంటే.. తీసి గట్టుపై వేసిన కుప్పలతో సమస్య తీవ్రరూపం దాల్చింది. దీన్ని తీసిన తర్వాత దోమలు మరింతగా చుట్టుముడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

సర్కిల్	చెరువులు
మూసాపేట	కాముని, ముళ్లకత్వ, మైసమ్మ, రంగధాముని, సున్నం
కూకట్‌పల్లి	అంబీర్, బోయిని, అలీతలాబ్, పరికి, భీమునికికుంట, నల్ల
కుత్బుల్లాపూర్	ఫాక్స్‌సాగర్
గాజులరామారం	కలమన్నకుంట
అల్వాల్	కొత్త, మోతుకుంట, చిన్నరాయుని

వెంటనే తీయిస్తాం

చిన్నా రెడ్డి, ఎస్ఈ, కూకట్‌పల్లి జోన్

పనులు మొదలుకాని మూడు చెరువుల్లో వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. రాంకీ వారితో మాట్లాడి సత్వరమే తీసిన గుర్రపుడెక్క తరలించే ఏర్పాట్లు చేస్తాం.



లింకు రోడ్డు ప్రారంభం

దుండిగల్, న్యూస్‌టుడే: లింకు రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ పురపాలిక పరిధి బహదూర్‌పల్లి-బౌరంపేట రహదారిలో రూ.60 లక్షలతో నిర్మించిన లింకు రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. పురపాలిక వైస్ ఛైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు కృష్ణ, సత్యనారాయణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్

రక్తదాన శిబిరానికి స్పందన

నిజాంపేట, న్యూస్‌టుడే: బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్‌లో బీజేవైఎం నేత సాయి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. దాదాపు వంద మంది యువకులు వచ్చి రక్తాన్నిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ హాజరై దాతలకు ధ్రువపత్రాలను అందజేశారు.



ఆక్రమణకు దారి చూపారు

● రూ.కోట్ల స్థలానికి ఎసరు

జీడిమెట్ల, న్యూస్‌టుడే

గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్లను మరమ్మతులు, కొత్త రోడ్లను వేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తే చాలా సమయం పడుతుందని వెంటనే చేయలేమని చేతులెత్తేస్తారు. కానీ ఓ అధికారి మాత్రం ఆక్రమణదారుల కోసం ఆఘమేఘాల మీద రోడ్డు వేయించారు. అక్కడ ఎవరికీ అవసరం లేకపోయినా వెంటనే మంజూరు చేయించి రోజుల వ్యవధిలోనే పూర్తి చేయించడం విమర్శలు తావిస్తోంది. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో ధోబీఘాట్ కోసం కేటాయించిన సర్కారు జాగా కబ్జాకు ఓ అధికారితో కలిసి నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఏకంగా సర్కారు జాగానే..

సర్కారు జాగాలకు రక్షణగా ఉండాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం ధోబీఘాట్ కోసం స్థలం కేటాయించినా ఎవరూ కులవృత్తులను చేయకపోవడంతో నిరుపయోగంగా మారింది. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో అధ్వానంగా ఉండేది. పక్కనే బహుళ అంతస్తుల అపార్టుమెంట్‌లు ఉండడంతో స్థలానికి రూ.కోట్లల్లో విలువ పెరిగింది. దీంతో ఎలాగైనా ఆక్రమించుకోవాలని కొంతమంది నేతలు ప్రణాళికలు రచించారు. వెంటనే ఇక్కడ రోడ్డు వేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ఉపకమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరోమారు ఆలోచించకుండా వెంటనే ప్రణాళికను రూపొందించి రూ.5 లక్షలు వెచ్చించి రోడ్డు వేసేలా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇక్కడ రోడ్డును ఎందుకు వేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తే.. ముందున్న శ్మశానవాటికకు వెళ్లేందుకని చెప్పుకొచ్చారు. కానీ అక్కడి వరకు రోడ్డు వేయలేదు. మధ్యలో ఓ నాలా ఉండడంతో వేసేందుకు అవకాశం లేకుండా పోయిందని సాకులు చెబుతున్నారు. రోడ్డు పక్కనున్న స్థలాన్ని పూర్తిగా శుభ్రం చేసి.. ఆక్రమించాలని నేతలు ఎత్తులు వేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. 26 గుంటల ప్రభుత్వ భూమిని పూర్తిగా కనుమరుగు చేసేందుకు కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.



ఆక్రమణ కోసం శుభ్రం చేసిన ప్రభుత్వ స్థలం.. పక్కనే సర్కారు స్థలంలో వేసిన సీసీ రోడ్డు

విచారించి చర్యలు తీసుకుంటాం


– అబ్దుల్ రెహ్మాన్, కుత్బుల్లాపూర్ తహసీల్దార్

ప్రభుత్వ స్థల ఆక్రమణ జరుగుతున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటాం. అక్కడికి ఆర్ఐని పంపించి సమగ్రంగా విచారించి రక్షణ కల్పించేలా చర్యలు చేపడతాం.

బదిలీ అయినా కుర్చీలు వదలరు

పైరవీలతో ఏళ్ల తరబడి తిష్టవేస్తున్న అధికారులు

వేరే చోటకు వెళ్లినా.. మళ్లీ పాత స్థానాలకే...



కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే

సాధారణంగా ఏ అధికారినైనా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడినప్పుడు వెంటనే అక్కడి నుంచి ఆయన రిలీవై బదిలీ అయిన చోటకు వెళ్లి బాధ్యతలు స్వీకరించాలి. కానీ జంట సర్కిళ్ల రెవెన్యూ విభాగాల్లో పనిచేస్తున్న ఇద్దరు సూపరింటెండెంట్ల తీరు ఇందుకు భిన్నంగా ఉంది. ఏళ్ల తరబడి ఇక్కడ పనిచేస్తున్న వీరు బదిలీ అయినా పైరవీలతో ఇక్కడే తిష్టవేయడం చర్చనీయాంశమవుతోంది.

నిబంధనలు బేఖాతరు

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ కార్యాలయాల్లోని రెవెన్యూ విభాగాల్లో సూపరింటెండెంట్లుగా పనిచేస్తున్న గిరిబాబును శేరిలింగంపల్లికి, జోహార్‌నాయక్‌ను ఫలక్‌నుమ సర్కిళ్లకు బదిలీచేస్తూ గతనెల 27న బల్దియా కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఈ అధికారులు ఇక్కడి నుంచి వెళ్లాల్సి ఉండగా ఉన్నతాధికారుల సహకారం, ప్రభుత్వ పెద్దల చలువతో మళ్లీ ఇక్కడే పోస్టింగ్ వేయించుకుని విధులు నిర్వహిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. నిబంధనల ప్రకారం ప్రభుత్వం ప్రతి ఉద్యోగిని మూడేళ్లకోసారి ఒక ప్రాంతం నుంచి మరో చోటుకు బదిలీ చేస్తుంటారు. కానీ వీరు బదిలీ అయిన చోటుకు వెళ్లకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం

ఎన్నో ఏళ్లుగా ఇదే తీరు

ఈ సూపరింటెండెంట్లు బదిలీ అయినప్పుడల్లా ఒకటి, అర సంవత్సరం వేరే సర్కిల్‌లో పనిచేసి మళ్లీ ఇక్కడికే బదిలీ చేయించుకోవడం రివాజుగా మారింది. గతంలో గిరిబాబును అల్వాల్ సర్కిల్‌కు బదిలీచేయగా కేవలం ఆరు నెలలు అక్కడ పనిచేసి మళ్లీ ఇక్కడికే వచ్చారు. సుమారు 10 ఏళ్లుగా ఇక్కడ పనిచేస్తున్న జోహార్ నాయక్‌ను సైతం గతంలో మూసాపేట సర్కిల్‌కు బదిలీ చేయగా అక్కడ కేవలం ఒకటిన్నరేళ్లు పనిచేసి మళ్లీ ఇక్కడికే బదిలీ చేయించుకున్నారు. తాజాగా జారీచేసిన బదిలీ ఉత్తర్వులకనుగుణంగా ఆయన ఫలక్‌నుమ సర్కిల్‌లో రిపోర్టుచేసి పైరవీలతో మళ్లీ ఇక్కడికే బదిలీ చేయించుకోవడం గమనార్హం.

గాజులరామారంలో జడ్జీ పర్యటన



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం డివిజన్ లెనిన్‌నగర్‌లో గురువారం ఉదయం కూకట్‌పల్లి జడ్జీ అపూర్వ చౌహాన్, గాజులరామారం ఉపకమిషనర్ మల్లారెడ్డి పర్యటించారు. స్థానిక పారిశుద్ధ్య పనులు, మెట్టుకానిగూడ నుంచి లెనిన్‌నగర్ మీదుగా ప్రవహిస్తున్న వరదనీటి కాలువను పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డు, సామాజిక భవనం కోసం కేటాయించిన స్థలాలను పరిశీలించారు. గతంలో లెనిన్‌నగర్‌లో మార్కెట్‌యార్డు ఏర్పాటుకు ప్రతిపాదించగా స్థలవివాదం, రాతిగుట్టలు ఉండటంతో నిర్మాణం మొదలు కాలేదు. మార్కెట్‌యార్డు నిర్మాణానికి గుత్తేదార్లు ముందుకు రాలేదు. ప్రస్తుతం స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి మార్కెట్‌యార్డు స్థలం ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు, సామాజిక భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. దీంతో ఆయా స్థలాలను ఆయన పరిశీలించి అవాంతరాలను తొలగించి నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్‌ను ఆదేశించారు.

సీఎం సహాయనిధి మంజూరు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే వివేకానంద్.. ముగ్గురు లబ్ధిదారులకు రూ.7 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలను గురువారం అందజేశారు. సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఆర్.లక్ష్మికి రూ.2 లక్షలు, జీడిమెట్ల డివిజన్ వెంకన్నహిల్స్‌కు చెందిన వెంకటేశ్వర్లుకు రూ.2 లక్షలు, సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన నర్సింహరాజుకు రూ.3 లక్షలు మంజూరయ్యాయి.





షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.5 లక్షల మంజూరు పత్రాలను గురువారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అందజేశారు. సుభాష్‌నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీకి చెందిన సారె సుమలత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించగా ఆమె భర్త ఆనంద్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఆయన మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి మంజూరు చేయించారు.

ప్రధాన రహదారిపైనే ఆటోల మరమ్మతులు



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం రోడ్డులో ఆటోల మరమ్మతుల షాపులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. న్యూఏ శ్రీనగర్ కూడలి నుంచి గాజులరామారం కూడలి వరకు ప్రధాన రహదారిపైన పదుల సంఖ్యలో ఆటోల మరమ్మతు దుకాణాలు ఏర్పాటు చేశారు. అయితే వీరు రోడ్డుపైనే ఆటోలను నిలుపుతూ, మరమ్మతులు చేస్తూ రాకపోకలకు ఇబ్బందులు సృష్టిస్తున్నారు. సిగ్నల్ పడిన సమయంలో వాహనాలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇక్కడ ఆటోల అక్రమ పార్కింగ్‌తో పాదచారులు కూడా నడవలేని దుస్థితి నెలకొంది. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దర్జాగా పనులు చేసుకుంటున్నారు. దీంతో పాదచారులు రోడ్డుపైనుంచే నడిచి వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వచ్చిన సమయంలో కొద్దిసేపు ఆటోలను పక్కకు తప్పిస్తారంతే. అసలే ఇరుకుగా ఉన్న రోడ్డుపై ఆటోలను నిలపడంతో రోడ్డుపై ఒకేసారి రెండు వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ వివరణ కోరగా నిర్వాహకులకు పలుమార్లు హెచ్చరించి అపరాధ రుసుం వసూలు చేస్తున్నా వారిలో మార్పు రావడం లేదని, తమ ఉపాధిని పోగొడుతున్నారని గగ్గోలు పెడుతున్నారని పేర్కొంటున్నారు. ఇకపై రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చాకలి ఐలమ్మ జయంతి



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: వీర నారి చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళలకు స్ఫూర్తి అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ అయిలయ్య అన్నారు. జగద్గిరిగుట్టలో మాజీ కౌన్సిలర్ వరమ్మ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి నిర్వహించారు. కూడలిలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా వర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు ప్రకటించడం ఉద్యమకారులకు నిజమైన నివాళి అన్నారు.

దుండిగల్, న్యూస్‌టుడే: చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బౌరంపేటలో గురువారం స్థానిక నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాలను స్మరించుకున్నారు.



రాజీ చేసుకుందాం రండి

● కూకట్‌పల్లి కోర్టులో 'లోక్ అదాలత్' రేపు

● పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం

మూసాపేట, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని సాధారణ కేసులకు సత్వర పరిష్కారం లభించేందుకు 'లోక్ అదాలత్' కార్యక్రమం వేదిక కానుంది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈనెల 28న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు వెలువడ్డాయి. కూకట్‌పల్లి కోర్టులో ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేసి కేసులను అప్పటికప్పుడు పరిష్కరిస్తామని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి తిరుపతి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన 12 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి బెంచ్ వద్ద న్యాయమూర్తితోపాటు ఇద్దరు న్యాయవాదులు అందుబాటులో ఉంటారు. ఈ ముగ్గురి సమక్షంలో కేసులు రాజీ చేస్తారు.

ఎలాంటి కేసులు?

సమాజంపై ప్రభావం చూపని అన్ని వ్యక్తిగత కేసులకు పరిష్కారం పొందే వీలుంది. ఇందులో ఆర్థిక లావాదేవీలు, భూ, ఆస్తి తగాదాలు, కుటుంబ గొడవలు, వైవాహిక వివాదాలు, ఘర్షణలు, గొడవలు, చెక్ బౌన్స్, క్రిమినల్ (రాజీ పడదగినవి మాత్రమే) వంటి కేసులను పరిష్కరించుకోవచ్చు. వాద, ప్రతివాదులిద్దరూ రాజీపడాల్సి ఉంటుంది. ఇరువురి పరస్పర ఒప్పందం మేరకు ఆయా కేసులకు పరిష్కారం దొరుకుతుంది.



కూకట్‌పల్లి కోర్టు

కేసులు పరిష్కరించే ఠాణాల పరిధులు..

మేడ్చల్ జిల్లా: జగద్గిరిగుట్ట, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, బాచుపల్లి, సనత్‌నగర్, అల్లాపూర్

రంగారెడ్డి జిల్లా: మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్, మహిళా పోలీస్ స్టేషన్, సైబర్ క్రైం

ఇలా చేయాలి

బాధితులు, నిందితులు ఇరువురు రాజీ ఒప్పందానికి వచ్చాక కోర్టు వద్ద లభించే లోక్ అదాలత్ దరఖాస్తు సమర్పించాలి. వాటిని న్యాయస్థాన సిబ్బంది పరిశీలించాక సదరు బెంచ్‌కు పంపిస్తారు. రాజీపత్రం ఆధారంగా న్యాయమూర్తి కేసుకు పరిష్కారం చూపుతూ ఆదేశాలిస్తారు. కార్యక్రమం జరిగే సమయంలోనూ ఈ దరఖాస్తులను సమర్పించి అప్పటికప్పుడు పరిష్కారం పొందవచ్చు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

పి.గోవర్ధన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కూకట్‌పల్లి



ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకుని సత్వర పరిష్కారం పొందాలి. న్యాయస్థానంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో పెట్టుకోవడంతో ఎటువంటి ప్రయోజనం ఉండదు. లోక్ అదాలత్ వేదికగా ఇరువర్గాల వారు కేసుల నుంచి విముక్తి పొందొచ్చు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

సమయం: మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు.

ప్రాంతాలు: అపర్ణ పామ్‌గ్రోస్, వేంకటేశ్వరకాలనీ, దేవేందర్‌కాలనీ, మికాస స్టెర్లింగ్, అమర్ రోడ్, సెంట్రల్ పార్క్, కమ్మరిబస్తీ, మున్సిపల్ కార్యాలయ ప్రాంతం, ఆంధ్రా బస్తీ, ఎస్ఎన్ఆర్ ఫంక్షన్‌హాలు, శ్రీకాంత్‌రెడ్డి ఎస్టేట్, పోచమ్మగడ్డ.

– షాపూర్‌నగర్, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ - 80085 73403, దుండిగల్ - 80085 73410

శాపూర్‌నగర్: 8008573404, పేట్‌బషీరాబాద్: 8008573405

నిజాంపేట: 8008573423, జీడిమెట్ల: 8008574405

కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, దుండిగల్, న్యూస్‌టుడే

? గాజులరామారం కూడలిలో ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. సిగ్నల్స్ లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.
– వై. శ్రీనివాసరావు, బాలాజీ లేఔట్.

✔ సిగ్నల్స్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది.
– కిష్టప్ప, ఈఈ గాజులరామారం సర్కిల్.

? మిథిలానగర్ ప్రధాన పార్కు రహదారి పక్కన భారీగా చెత్త పోగైంది.
– దత్తు

✔ సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం.
– మల్లారెడ్డి, ఉపకమిషనర్ గాజులరామారం.

? గాజులరామారం ప్రధాన రహదారి శ్రీనివాసనగర్ కాలనీకి వెళ్లే కూడలిలో తాగునీటి లీకేజీ అవుతోంది.
– ఎం.వి.మల్లేష్, శ్రీనివాసనగర్ కాలనీ

✔ సిబ్బందిని పంపించి లీకేజీని నియంత్రిస్తాం.
– రవి, జలమండలి డీజీఎం షాపూర్‌నగర్ సెక్షన్

? మల్లంపేటలో హనుమాన్ ఆలయం వద్ద ప్రధాన రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. – ఆంజనేయులు

✔ త్వరలో రోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరిస్తాం.
– సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్

చిట్టీల నిర్వాహకుల ఇంటి ఎదుట ధర్నా



కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: ఇరుగుపొరుగు వారితో సఖ్యతగా ఉంటూ చిట్టీల పేరుతో రూ.4.15 కోట్ల మేర టోకరా వేసిన వారి ఇంటి ఎదుట గురువారం బాధితులు ధర్నా నిర్వహించారు. వేంకటేశ్వరనగర్‌కు చెందిన మేకల నాగమునయ్య, నాగమణి దంపతులు 2006 నుంచి చిట్టీల వ్యాపారం నిర్వహించేవారు. సుమారు 35 మందితో రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు చిట్టీలు వేయించారు. కొందరి వద్ద అధిక వడ్డీలకు డబ్బులు కూడా తీసుకుని పరారయ్యారు. దీంతో బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ (ఆర్థిక నేరాల విభాగం)ను ఆశ్రయించారు. పోలీసులు వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. చిట్టీ డబ్బులతో వారు సినిమా తీసి నష్టపోయామంటూ నమ్మించి ఇళ్లు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకుని వచ్చామని బాధితులు తెలిపారు. తమ డబ్బులు ఇచ్చేవరకు ఇంటిని అమ్మనిచ్చేది లేదన్నారు.

చెత్త సేకరణ రిక్షాల పంపిణీ



జీడిమెట్ల, న్యూస్‌టుడే: సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌నాయక్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య సిబ్బందికి చెత్త సేకరణ రిక్షాలను భారాస నేత పీవీ భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. ఆయన తన సొంత ఖర్చులతో వాటిని కొనుగోలు చేసి ఇచ్చారు. గురువారం మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, భారాస నేత గుబ్బల లక్ష్మీనారాయణతో వాటిని అందించారు.

వృద్ధుడు అదృశ్యం



షాపూర్‌నగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు కనిపించకుండాపోయాడు. జగద్గిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డినగర్ ఎబ్లాక్ నివాసి శ్రీనివాసరెడ్డి (75) ఈనెల 24న ఉదయం 10.30 గంటలకు తన స్కూటీపై బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు.

చెరువును పరిశీలించిన హైడ్రా

దుండిగల్, న్యూస్‌టుడే: బహదూర్‌పల్లిలోని బొబ్బాఖాన్ చెరువును గురువారం హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. చెరువు అలుగు, పంట కాలువను సైతం పరిశీలించారు. కాగా చెరువుకు సంబంధించిన నాలా కబ్జాకు గురవ్వడంతో వరద సమస్యతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఈ సందర్భంగా హైడ్రా అధికారుల దృష్టికి తెచ్చారు. నీటిపారుదల శాఖ ఏఈ సారా పాల్గొన్నారు.

ఆటపై ధ్యాస.. జారి పడితే అంతే



బౌరంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో నీళ్లు నిలిచిన ప్రదేశంలో విద్యార్థులు వాలీబాల్ ఆడుతున్నారు. ఆటపై ధ్యాస నిలిపిన విద్యార్థులు నీళ్లలో జారిపడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో నీళ్లు నిల్వకుండా చూడాలి. – న్యూస్‌టుడే, దుండిగల్